ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

గురువారం 26 మార్చి 2026
సంపుటి: 28 సంచిక: 05
Thursday 26 march 2026
Vol.No 28 Issue No .05
హైదరాబాద్
Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

- ఇంధన ధరల్లో కూడా మార్పులు లేవు
- దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, నేచురల్ గ్యాస్ సరఫరా
- బ్లాక్ మార్కెటింగ్‌పై దాడులు కొనసాగిస్తున్నాం
- పైప్డ్ గ్యాస్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో దానికే ప్రాధాన్యం
- ఆందోళనల నేపథ్యంలో

కేంద్ర ప్రభుత్వం మరోమారు ప్రకటన






న్యూఢిల్లీ,మార్చి 25 : పైపులతో నేచురల్ గ్యాస్ కు తాము ప్రాధాన్యం ఇస్తున్నామని, పెట్రోల్, డీజిల్‌కు దేశంలో ఎలాంటి కొరత లేదని, ఇంధనం ధరల్లో కూడా మార్పు లేదని పెట్రోలియం మంత్రిత్వ శాఖ బుధవారంనాడు ప్రకటించింది. వదంతులు నమ్మవద్దని కోరింది. గృహావసరాల కోసం వందశాతం పీఎన్‌జీ సరఫరాకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ తెలిపారు. ఈ మేరకు నోటిఫికేషన్ ఇచ్చామని, నిర్దిష్ట కాలపరిమితి లోపు దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, నేచురల్ గ్యాస్ మౌలిక వసతుల అభివృద్ధి జరగనుందని చెప్పారు. పశ్చిమాసియాలో ఘర్షణల మిగతా 2లో..

## పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

- అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేస్తాం
- స్వాధీనం చేసుకోని ఇళ్లను కొత్తవారికి కేటాయిస్తాం
- ఇందిరమ్మ ఇళ్లపై అసెంబ్లీలో చర్చలో మంత్రి పొంగులేటి



హైదరాబాద్,మార్చి25 : గత ప్రభుత్వాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 21 లక్షల ఇళ్లు నిర్మించారని తెలిపారు. శాసనసభలో గృహ నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్లకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అయితే, ఆ ఇళ్లలో అనేక పనులు పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు. సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ అసంపూర్తి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. ఇక గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్లలో 12 వేల ఇళ్లను ఇప్పటికీ లబ్దిదారులు స్వాధీనం చేసుకోలేదని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో లబ్దిదారులకు మూడు నెలల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేయగా, అందులో 6 వేల మంది ఇళ్లను ఆక్యూపై చేసుకున్నారని చెప్పారు. మిగతా 2లో..

## ఘనంగా ధూళిపాళ్ల నరేంద్ర కూతురి వివాహం

హాజరై ఆశీర్వదించిన సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి



గుంటూరు,మార్చి 25 : గుంటూరు జిల్లా పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర చిన్న కుమార్తె వివాహానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. గుంటూరులోని శ్రీకన్వెన్షన్‌లో నాగసాయి వైదీప్తి- కెవిన్ రామ్ వివాహం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎంలు హాజరై వధూవరులను మిగతా 2లో..

## అమ్రాబాద్ గిరిజనులకు పూర్తి అండ

- వారికి ప్రత్యామ్నాయ కాలనీ నిర్మాణం
- ఒక్కో కుటుంబానికి 15 లక్షల పరిహారం
- నగదు అందచేసిన డిప్యూటి సిఎం భట్టి




హైదరాబాద్,మార్చి25 : అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో నివసిస్తున్న గిరిజనుల పునరావాసానికి మిగతా 2లో..

## రాష్ట్రంలో పెట్రో, గ్యాస్ కొరత లేదు

- అపోహలు, వదంతులు నమ్మవద్దు
- పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి
- సోలార్ పవర్ పై డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్,మార్చి25 : హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాసనమండలి సమావేశపు హాలులో రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావులతో కలిసి గ్యాస్, పెట్రోల్ సరఫరాలను సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్, గ్యాస్ నిల్వలు, పంపిణీలో మిగతా 2లో..

## రాష్ట్రంలో పెట్రోల్ కొరత లేదు

- డీలర్లు స్వయంగా ప్రకటన చేశారు
- కొందరు కావాలనే పుకార్లు వ్యాప్తి
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి



హైదరాబాద్,మార్చి25 : తెలంగాణ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న మిగతా 2లో..

## దమ్ముంటే సిద్దిపేటలో తనపై పోటీ చేయాలి

- రేవంత్ రెడ్డి మళ్లీ సిఎం కావడం కల్ల
- అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలి: హరీష్ రావు



హైదరాబాద్,మార్చి25 : రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం అవుతానని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. దమ్ముంటే సిద్దిపేటలో తనపై పోటీ చేయాలంటూ రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. అసెంబ్లీ లాబీలో హరీష్ రావు చిట్‌చాట్‌లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తల్లకిందులుగా తపస్సు చేసినా రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కాలేరని అన్నారు. అసెంబ్లీ నిర్వహణపై కూడా ఆయన విమర్శలు చేశారు. సభను సమయానికి ప్రారంభించడం లేదని, టీ బ్రేక్ మిగతా 2లో..

## కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

- నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల
- పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు
- ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి




జగిత్యాల,మార్చి25 : కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. మిగతా 2లో..

## ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

- ఇరాన్‌ను సైనికంగా అంతమొందించాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన



వాషింగ్టన్,మార్చి25 : ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో తాము గెలిచామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రటించుకున్నారు. ఈ పోరులో ఇరాన్‌ను సైనికపరంగా అంతమొందించామని ఆయన అన్నారు. ఆ దేశం ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనేదే తమ మొదటి షరతు అని.. దానికి ఇరాన్ అంగీకరించిందని మిగతా 2లో..

## సిరిసిల్ల నేతన్నలను కాపాడండి

- విద్యుత్ బకాయిలు మాఫీ చేయండి
- డిప్యూటి సిఎం భట్టికి కెటిఆర్ వినతి





హైదరాబాద్,మార్చి25 : సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను చుట్టుముట్టిన విద్యుత్ సంక్షోభం నుంచి నేతన్నలను కాపాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిరిసిల్ల పవర్‌లూమ్ యూనిట్లపై ఉన్న విద్యుత్ బకాయిలు, సర్‌చార్జిల భారంపై తుమ్మలకు సమగ్రమైన వినతి పత్రాన్ని అందజేసి, వాటిని మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రిని కలిసి ఒక లేఖను అందజేశారు. సిరిసిల్ల పట్టణం రాష్ట్ర వస్త్ర పరిశ్రమకు గుండెకాయ వంటిదని, గతంలో ఇక్కడ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన చేదు జ్ఞాపకాలను కేటీఆర్ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో 25 హెచ్.పి. వరకు విద్యుత్ సబ్సిడీ పెంచడం వల్ల పరిశ్రమ నిలదొక్కుకుందని, అయితే ప్రస్తుతం విద్యుత్ అధికారులు విధిస్తున్న 'బ్యాక్ బిల్లింగ్' భారం వల్ల వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆయన వివరించారు. 2016 నుంచి 2024 వరకు ఉన్న కాలానికి సంబంధించి సుమారు 127 ఎస్.ఎస్.ఐ యూనిట్లపై అధికారులు రూ. 19 కోట్ల బ్యాక్ మిగతా 2లో..

## అరటి రైతులను ఆదుకోండి

- గిట్టుబాటు ధరలు కల్పించండి
- అరటి గెలలను వేసుకుని రైతులతో ర్యాలీ
- కడప కలెక్టరేట్ వద్ద ధర్నాకు యత్నం
- వైఎస్ షర్మిల డిమాండ్




కడప,మార్చి 25 : అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల కోరారు. కోల్డ్ స్టోరేజీ సౌకర్యాల విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని తెలిపారు. ఎన్నికల ముందు ప్రచారం కోసం మాత్రమే పులివెందులలో అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను జగన్ ప్రారంభించారని విమర్శలు చేశారు. అరటి రైతుల సమస్యలపై కూడా షర్మిల స్పందించారు. పంట నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మిగతా 2లో..

## దమ్ముంటే సిద్దిపేటలో తనపై పోటీ చేయాలి

పేరుతో గంటల తరబడి వాయిదాలు వేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచి రావడం, మంత్రుల సంసిద్ధత వంటి కారణాలతో సభను తరచుగా వాయిదా వేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ గొంతును నొక్కుతున్నారని ఆరోపించిన హరీష్, అసెంబ్లీని మరో వారంరోజుల పాటు పొడిగించాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, రైతులు సహా అన్ని వర్గాలను రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. డీలిమిటేషన్ వల్ల బీఆర్ఎస్‌కు మేలు జరుగుతుందని, మహిళా రిజర్వేషన్లను తమ పార్టీ స్వాగతిస్తుందని తెలిపారు. కుటుంబ నియంత్రణను పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు ఆర్థిక, రాజకీయ నష్టం జరుగుతుందని కూడా ఆయన పేర్కొన్నారు. ఇక ఉద్యోగాల అంశంపై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిందని వ్యాఖ్యానించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 16,978 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, మొత్తం 16 నోటిఫికేషన్లు మాత్రమే విడుదల చేశారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను కూడా కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటోందని ఆరోపించారు. సంక్షేమ బోర్డుల పరిస్థితిపై కూడా హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 33 సంక్షేమ బోర్డులు ఉన్నప్పటికీ, వాటిలో 16కి మాత్రమే కార్యాలయాలు ఉన్నాయని, మిగిలిన 17 బోర్డులకు కార్యాలయాలు కూడా లేవని తెలిపారు. కార్పొరేషన్లకు కేటాయించిన నిధుల్లో 99 శాతం లాప్స్ అవుతున్నాయని, కేవలం 2 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు.

## సిరిసిల్ల నేతన్నలను కాపాడండి

బిల్డింగ్ భారం మోపారని, అది సర్‌చార్జీలతో కలిపి ఇప్పుడు రూ. 38 కోట్లకు చేరిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ భారీ బకాయిలను చెల్లించలేక అనేక యూనిట్లు మూతపడటంతో పాటు, ఇటీవల కాలంలో ఆర్థిక ఇబ్బందులతో 13 మంది నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లుల భారాన్ని మానవీయ కోణంలో రద్దు చేసి నేతన్నను ఆదుకోవాలన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను, కార్మికుల ఉపాధిని రక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ కోరుతూ కింద పేర్కొన్న అంశాలపై విజ్ఞప్తి చేశారు:? సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఉన్న బ్యాక్ బిల్లింగ్ మరియు సర్‌చార్జీ మొత్తాలను పూర్తిగా మాఫీ చేయాలి. పాత బకాయిలతో సంబంధం లేకుండా, పరిశ్రమకు నిరంతరాయంగా విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా ఆదేశాలివ్వాలి.కార్మికులు మళ్లీ ఆత్మహత్యల బాట పట్టకుండా తక్షణ ఆర్థిక వెసులుబాటు కల్పించాలి. సిరిసిల్ల నేతన్నల సమస్య కేవలం ఒక ప్రాంతానిది కాదని, అది వేలాది కుటుంబాల మనుగడకు సంబంధించినదని కేటీఆర్ గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించి, త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.కెటిఆర్ గారితోపాటు ఎంఎల్సి ఎల్ రమణ గారు కూడా ఉన్నారు

## ఘనంగా ధూళిపాళ్ల నరేంద్ర కూతిరి వివాహం

ఆశీర్వదించారు. వారితో పాటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అనిత, సంధ్యారాణి, సవిత, పలువురు ఎమ్మెల్యేలు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

కూడా ట్రంప్ పేర్కొన్నారు. 'ఇరాన్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే వారి నౌకాదళం, వైమానిక దళం పూర్తిగా ధ్వంసమవడం సహా రాడార్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా విమానాలు టెహ్రాన్ మీదుగా చక్కర్లు కొడుతున్నాయి. ఒకవేళ చర్చలు విఫలమైతే.. అమెరికా ఏదైనా చేయగలదు' అని ట్రంప్ చెప్పారు. మరోవైపు ఇరాన్.. అమెరికాకు హోర్ముజ్ జలసంధికి సంబంధించి ఓ పెద్ద గిఫ్ట్ ఇచ్చిందని ట్రంప్ తెలిపారు. అయితే.. ఆ బహుమతి ఏంటనే వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. అది చాలా విలువైన గిఫ్ట్ అని చెప్పుకొచ్చారు. అయితే.. ట్రంప్ వ్యాఖ్యలను పూర్తిగా తోసిపుచ్చింది ఇరాన్. అమెరికాతో ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరగలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ వంటి దేశాలతో కలిసి ఇరాన్.. అమెరికాతో మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ ఇటీవల అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడినట్లు పాక్ మీడియా సంస్థలు వెల్లడించినట్లు సమాచారం. మరోవైపు.. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్.. ఇరాన్‌పై దాడులను కొనసాగించాలని ట్రంప్‌ను కోరినట్లు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో రాసుకొచ్చింది. యుద్ధానికి ట్రంప్ 5 రోజుల విరామం ప్రకటించినప్పటికీ.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియా బాలిస్టిక్ క్షిపణి ఇరాన్‌కు చెందిన 6 డ్రోన్‌లను కూల్చివేసింది. తూర్పు ప్రావిన్సులో తమ వాయు రక్షణ వ్యవస్థ ఒక బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసిందని సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఆ వివరాల ప్రకారం.. అదే ప్రాంతంలో కనీసం 6 డ్రోన్‌లను కూల్చివేసినట్లు సమాచారం. ఇజ్రాయెల్, కువైట్ దేశాలపైనా ఇరాన్ డ్రోన్ల దాడి కొనసాగిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.

## అమ్రాబాద్ గిరిజనులకు పూర్తి అండ

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల అభీష్టం మేరకే పునరావాసం చేపడుతున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొదటి దశలో నాలుగు గ్రామాలకు చెందిన 417 కుటుంబాలకు పునరావాసం కల్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా అసెంబ్లీ కౌన్సిల్ హాల్‌లో 14 గిరిజన కుటుంబాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి రూ.15 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నారు. ఈ పథకంలో భాగంగా 160 కుటుంబాలకు నగదు పరిహారం ఇవ్వగా, 257 కుటుంబాలకు ఇల్లు, 5 ఎకరాల భూమిని కేటాయిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బచారం వద్ద ఆధునిక సదుపాయాలతో పునరావాస కాలనీని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం మొత్తం రూ.62.55 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. పునరావాసం తర్వాత గిరిజన కుటుంబాలకు పక్కా ఇళ్లు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. గిరిజన పిల్లలకు ఆధునిక పాఠశాలలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు కూడా కల్పించనున్నారు. దేశంలోనే అత్యధిక పరిహారాల్లో ఒకటిగా భావిస్తున్న రూ.15 లక్షల ప్యాకేజ్ ద్వారా గిరిజనులకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా, ఈ పునరావాసం ద్వారా సుమారు 1501 హెక్టార్ల అటవీ భూమి పునరుద్ధరణకు అవకాశం లభించనుంది. పులులు, ఇతర వన్యప్రాణుల సంరక్షణకు ఇది కీలకంగా మారనుంది. బచారం పునరావాస కాలనీని మోడల్ గ్రామంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## రాష్ట్రంలో ఎట్రోల్ కొరత లేదు

వదంతులు నమ్మొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయంటూ.. తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని కొన్ని శక్తులు కుట్ర చేస్తున్నాయని, ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వాహనదారులు రోజువారీ అవసరాల మేరకు.. పెట్రోలు, డీజిల్‌ను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వస్తున్న పుకార్లపై ఆయన స్పందిస్తూ.. 'అమెరికా, ఇజ్రాయిల్ ? ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్ కొరత ఏర్పడిందంటూ సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదు. ఇండియన్ ఆయిల్, హెచ్ పీసీఎల్, బీపీసీఎల్ వంటి అన్ని పబ్లిక్ సెక్టార్ ఆయిల్ కంపెనీల వద్ద అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉంది. పెట్రోలు, డీజిల్ సరఫరాలోనూ లోపం లేదు. రాష్ట్ర అవసరాలకు సరిపడా పెట్రోలు, డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. ఇదే విషయాన్ని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోషియేషన్ కూడా స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మి చాలా మంది పెట్రోలు బంకుల వద్దకు పరుగులు తీస్తూ అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో కొన్ని పెట్రోలు బంకుల్లో తాత్కాలికంగా కొరత ఏర్పడుతోంది. ఇదే అదనుగా కొంతమంది కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ దందాకు పాల్పడే ప్రమాదం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులను నమ్మొద్దని ప్రజలకు విజ&ఝప్తి చేస్తున్నా' అని అన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

మిగిలిన ఇళ్లను అర్హులైన కొత్త లబ్దిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, పూర్తి కాకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎంత ఖర్చు అయినా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా త్వరలో లబ్దిదారులకు అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలో హైదరాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. 99 రోజుల ప్రణాళికలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు కేటాయిస్తామని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎన్ని ఉన్నాయి? వాటిలో ఎన్ని పూర్తయ్యాయి? ఇంకా ఎన్ని పూర్తి కావాల్సి ఉందనే దానిపై తమ వద్ద సమాచారం ఉందన్నారు. ఎమ్మెల్యే కె. వెంకటరమణా రెడ్డి జోక్యం చేసుకుంటూ.. ఇందిరమ్మ ఇల్లు మంచి పథకమన్నారు. వీటి వల్ల పేదలకు లబ్ది జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కట్టిన డబుల్ బెడ్ రూం ఇల్లు నాసిరకంగా ఉండడంతో శిథిలావస్థకు చేరాయని విమర్శించారు. ఇప్పటికే పూర్తయి ఎవరికి కేటాయించని డబుల్ బెడ్ రూం ఇళ్లలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి జోక్యం లేకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించారని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. ఇప్పటికే పూర్తయి.. ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వీలైనంత త్వరగా లబ్దిదారులకు అందజేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఖైరతాబాద్‌లో 5 ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టేందుకు శంకుస్థాపన చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వీలైనంత త్వరగా వాటిని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించిందని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గుర్తు చేశారు. చిన్న చిన్న రిపేర్ల కారణంగా వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇంకా లబ్దిదారులకు అందజేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీని దృష్టిలో పెట్టుకుని డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ కమిటీలు చెప్పే వారికే ఇళ్లు ఇస్తామంటున్నారని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. అల్లుడు వస్తే ఏడుంటడు, బిడ్డ వస్తే ఏడుంటడు అని గతంలో మాట్లాడిన కేసీఆర్.. గత పదేళ్ళలో అసలైన పేదలకు ఇళ్లు ఇవ్వలేదని బీఆర్ఎస్ అధినేతపై ఎమ్మెల్యే వంశీ కృష్ణ మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లకు సైతం కాలం చెల్లడంతో అవి శిథిలావస్థకు చేరాయని పేర్కొన్నారు. వారికి సైతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. జాయింట్ ఫ్యామిలీని రీ ఎంక్వరీ చేసి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వానికి ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు బ్జడెట్‌లో రూ. 5 వేల కోట్లు కేటాయించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇంకా పూర్తి కాని వాటికే ఈ రూ.5 వేల కోట్లు సరిపోవని చెప్పారు. వచ్చే ఏడాది కేటాయించిన ఇళ్లకు నిధులు ఎలా ఇస్తారంటూ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇంతలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జోక్యం చేసుకుని.. పల్లా రాజేశ్వర్ రెడ్డి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గానికి నాలుగున్నర లక్షల ఇళ్లు అన్ని పల్లా మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందన్నారు. నియోజకవర్గానికి అన్ని ఇళ్లు ఉంటాయా అంటూ సందేహం వ్యక్తం చేశారు. సభను పక్కదారి పట్టించడమే ఏజెండాగా పెట్టుకున్నారని పల్లాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల కోసం పెట్టిన బ్జడెట్‌ను బీఆర్ఎస్ విమర్శిస్తుందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. బడ్జెట్ పుస్తకాలను చించి పేదలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవమానించారంటూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిప్పులు చెరిగారు.

# రాష్ట్రంలో పెట్రో, గ్యాస్ కొరత లేదు

ఎటువంటి ఇబ్బంది లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అపోహలు కలిగించే మాధ్యమాల కథనాలతో ఆందోళన చెందవద్దని వినియోగదారులకు సూచించారు. రెగ్యులర్ గా కొనుగోలు చేసే దాని కంటే, ఎక్కువగా కొని నిల్వ చేయవద్దని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. బంకుల వద్దకు వచ్చే చివరి వాహనదాదారునికి కూడా పెట్రోల్, గ్యాస్ దొరుకుతుందనే భరోసా కల్పించాలని అధికారులు, ఏజెన్సీ లను ఆదేశించారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచుటకు రెగ్యులర్ గా ప్రెస్ బ్రీఫింగ్స్ ఇవ్వాలని సూచించారు. బ్లాక్ మార్కెట్ చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. పెట్రోల్, గ్యాస్ ఏజెన్సీ లకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే వార్తల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ స్టాక్ రాష్ట్రంలో ఉందని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తోందని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. సివిల్ సప్లై శాఖ మొత్తం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని తెలిపారు. ప్రజలు రూమర్స్, ఫేక్ న్యూస్‌ను నమ్మవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా డ్రమ్స్, కంటైనర్లలో పెద్ద ఎత్తున ఇంధనం నిల్వ చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంధన డిమాండ్ సుమారు 25 శాతం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 1200 ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోందని చెప్పారు. పెట్రోల్ బంక్‌లు అనవసరంగా మూసివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అహ్మదాబాద్, సూరత్, నాగపూర్, చెన్నై వంటి నగరాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే బంక్‌లకు ఎలాంటి క్రెడిట్ సమస్యలు లేవని, సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కమిషనర్ కర్ణన్, పోలీసు కమిషనర్లు సజ్జన్నార్, సుధీర్ బాబు, ఆయిల్ కంపెనీల ఏజెన్సీల ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలన్న ఆలోచనను ప్రభుత్వం పరిశీలన చేస్తుందని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో గృహ ఉపయోగ, వ్యవసాయ రంగానికి సంబంధించి 81 గ్రామాల్లో ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియను చేపడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా 38,216 గ్రామాలు మరియు 16,078 వ్యవసాయ పంప్ సెట్ లకు సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. గృహ ఉపయోగ రూఫ్ టాప్ సోలార్ కింద పీఎం సూర్యగర్ ప్రభుత్వ బిజిలీ కింద 40, 349 గృహాల్లో టు కే సామర్థ్యం రూట్ ఆఫ్ సోలార్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు వ్యవసాయ సేవలు కింద పీఎం కుసుమ్ కాంపోనెంట్ సి కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా 16,708 వ్యవసాయ సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## అరటి రైతులను ఆదుకోండి

కడపకు వచ్చిన వైఎస్ షర్మిల రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వ్యానులో అరటి గెలలు వేసుకొని ర్యాలీగా కడప కలెక్టరేట్ కు చేరుకున్నారు. పంట నష్టపోయిన అరటి రైతులను తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడారు. నిన్న పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలోని కసునూరు గ్రామంలో వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నానన్నారు. రైతులు తమ దఅష్టికి తెచ్చిన సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ వివరించడం జరిగిందన్నారు. అకాల వర్షానికి అరటి తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. మన రాష్ట్రంలో అరటి 70 నుంచి 80 లక్షల వరకు పండిస్తున్నారని తెలిపారు. 58 శాతం రాయలసీమ నుండి అరటి పండుతోందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లేక కొట్టుమిట్టాడుతున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టన్ను 26 వేల రూపాయలు పలికిన అరటి ఈరోజు 6 వేల రూపాయల కన్నా తక్కువగా పడిపోయిందన్నారు. దేశంలోనే మన రాష్ట్రంలో బెస్ట్ క్వాలిటీ అరటి పంట సాగు అవుతుందని, ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేసుకుంటారన్న నమ్మకంతో రైతులు అరటి పంటను పండించారన్నారు. ప్రస్తుతం రేటు పడిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారన్నారు. రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర వచ్చేంతవరకు నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీలు లేక ప్రాసెసింగ్ ఎ÷-లాంట్ లు లేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ ఎ÷-లాంట్లు ఏర్పాటు చేయడంతోపాటు మార్కెటింగ్ సపోర్ట్ కల్పించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అరటికి కనీస గిట్టుబాటు ధర 12 వేల రూపాయలు కల్పించాలన్నారు. ధరల స్థిరీకరణ నిధులను రైతుల మేలు కోసం ఉపయోగించాలన్నారు. వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని వైయస్ షర్మిలారెడ్డి అన్నారు. పులివెందుల అరటి రైతులతో కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ ప్లాంట్ పూర్తిగా ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. 2023లో పులివెందులలో ప్రాసెసింగ్ ఎ÷-లాంట్ ప్రారంభించాలని చెప్పుకుంటున్నారన్నారు. ఆయన చెప్పిన మాటల్లో నిజం లేదన్నారు. అసలు నిజం ఏమిటంటే 2024 మార్చి 11న ఎన్నికల కోడ్ వచ్చే ముందు ప్రాసెసింగ్ ఎ÷-లాంట్ పనులు పూర్తిగా కాకపోయినా జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారన్నారు. ఏదైనా చెప్పితే అందులో నిజం ఉండాలన్నారు. కుటుంబ వ్యవహారాలు, ఆస్తులకు సంబంధించిన విషయం గురించి మా తల్లి విజయమ్మ ఎవరు మాట్లాడకండి అని చెప్పినా కూడా వైసిపి మాట్లాడుతుందని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని, మీరు మమ్ముని టార్గెట్ చేస్తూ మాట్లాడితే మేము టా÷-గ్గ్÷ట్ చేస్తామని సవాలు చేశారు. వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం తనకు లేదనివెల్లడించారు. కానీ తనపై విమర్శలు చేస్తే తాను కూడా స్పందించాల్సి వస్తుందని తెలిపారు. తన లక్ష్యం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాదని, అయితే వైసీపీ నేతల వ్యాఖ్యల వల్ల తరచూ వివరణ ఇవ్వాల్సి వస్తోందని అన్నారు. తాను ఎవరినీ కుక్కలతో పోల్చలేదని షర్మిల స్పష్టం చేశారు. విజయమ్మ లేఖ వచ్చిన తరువాత కూడా తమపై విమర్శలు కొనసాగుతుండటంతోనే మొరగడం కుక్కల నైజం అన్నానని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్. డి. విజయ జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్, నియోజకవర్గ ఇన్చార్జ్ లు ధ్రువ కుమార్ రెడ్డి, ఇర్ఫాన్, శివ మోహన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజరు సుశీల్ కుమార్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మాయాన అర్షమతుల్లా ఖాన్, నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, పాలగిరి శివ, పార్టీ నాయకులు పాల్గన్నారు.

## దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

నేపథ్యంలో ఎల్పీజీ, ఇంధనం కొరతపై ఆందోళనలను ప్రస్తావిస్తూ, ప్రజలు ఎలాంటి వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ బైయింగ్‌కు పాల్పడవద్దని కోరారు. రిఫైనరీలు గరిష్ట సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, ఏటా 26 కోట్ల టన్నుల రిఫైనరీ సామర్థ్యం మనకు ఉందని చెప్పారు. గత రెండు రోజులుగా రిటైల్ ఔట్‌లెట్‌లు, పెట్రోల్ బంకుల వద్ద పెద్దఎత్తున జనం క్యూలు కడుతుండటం తమ దృష్టికి వచ్చిందని, అయితే ఆందోళన అవసరం లేదని, దేశంలో తగినన్ని పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని చెప్పారు. పెట్రోల్, డిజిల్ ధరలు కూడా పెరగబోవడం లేదని వివరించారు. వలస కార్మికులకు ప్రాధాన్యతా క్రమంలో 5 కిలోల సిలెండర్లు అందిస్తామని సుజాతా శర్మ తెలిపారు. 26 రాష్ట్రాలకు 22,000 టన్నుల ఎల్పీజీ కేటాయించామన్నారు. మంగళవారంనాడు 30,000 ఐదు కేజీల సిలెండర్లు ఇచ్చామని చెప్పారు. బ్లాక్‌మార్కెటింగ్, అక్రమ నిల్వలకు కళ్లెం వేసేందుకు 2,700 దాడులు జరిపామని, 2,000 సిలెండర్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. గ్యాస్ రీఫిల్ బుకింగ్ గడువు పెంపుపై వస్తున్న వార్తలు నిజం కాదనీ, గ్యాస్ బుకింగ్ సమయాల్లో ఎలాంటి మార్పులూ లేవనీ సుజాత శర్మ వివరించారు. కనెక్షన్‌తో సంబంధం లేకుండా పట్టణ ప్రాంతాల్లో రీఫిల్ బుకింగ్‌కు 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు ఎప్పటిలాగానే కొనసాగుతుందని సుజాత శర్మ స్పష్టం చేశారు. ఇదిలావుంటే పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్‌పీజీ కొరతను అధిగమించడం సహా గ్యాస్ పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పైప్డ్ న్యాచురల్ గ్యాస్(పీఎన్‌జీ) సరఫరా అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వెంటనే దానికి మారాలని ఆయా వినియోగదారులకు సూచించింది. లేనిపక్షంలో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్(ఎల్‌పీజీ) సరఫరాను నిలిపివేస్తామని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులిచ్చింది. దేశంలో పీఎన్‌జీని ప్రోత్సహించే దిశగా ముందడుగు వేస్తున్న కేంద్రం.. ఈ మేరకు 3 నెలల గడువు నిర్దేశిస్తూ ఆదేశాలు జారీచేసింది. పీఎన్‌జీ సౌకర్యం అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని ఎల్‌పీజీ సిలిండర్లను మౌలిక సదుపాయాలు లేని ఏరియాలకు మళ్లించడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశమని కేంద్రం స్పష్టం చేసింది. పీఎన్‌జీకి మారడం వల్ల రీఫిల్ బుక్‌చేసే అవసరముండదు. దీంతోపాటు నిరంతర గ్యాస్ సరఫరా అందుబాటులో ఉంటుంది. అయితే.. పీఎన్‌జీ సరఫరాలో సాంకేతిక సమస్యలు, ఇంటికి పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వడం అసాధ్యమైన సందర్భంలో మాత్రమే ఎల్‌పీజీ సరఫరా కొనసాగుతుంది.కానీ.. దానికి పీఎన్‌జీ గ్యాస్ కంపెనీ నుంచి నిరభ్యంతర పత్రంతప్పనిసరి. మేరకు పీఎన్‌జీ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు పలు చర్యలు చేపట్టింది కేంద్రం. పైప్డ్ గ్యాస్ లైన్‌కు నిర్ణీత గడువులోగా అధికారులు అనుమతులు మంజూరు చేయాలి. నిర్దేశిరచిన ఫీజుకంటే ఎక్కువ వసూలు చేయకూడదు. హౌసింగ్ సొసైటీలు లేదా భూయజమానులు కూడా పైపులైన్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలిగించరాదు. అలాంటి సందర్భాలేమైనా తలెత్తితే ఆ ప్రాంతానికి ఎల్‌పీజీ సరఫరాను నిలిపివేయడం సహా సంబంధిత వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది ప్రభుత్వం. వీటి అమలును పర్యవేక్షించడం సహా సమ్మతిని నిర్ధారించేందుకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ బోర్డ్ నోడల్ అథారిటీకి బాధ్యతలు అప్పగించింది.

## కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించు కోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దెనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. రాహుల్ గాంధీ ఫాంచ్ న్యాయ్ అని రాజ్యంగం పట్టుకొని తిరుగుతే ఇక్కడ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారన్నారు. ఈ వయస్సులో నేను పార్టీ మారి ఎం చేస్తాను.

కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో తలదూర్చితే నేను ఎలా భరిస్తాను. నేను ఇరవై మాసాలు ఓపిక పట్టాను. కాంగ్రెస్ పార్టీలో నన్ను అడుక్కునే స్థాయికి పట్టుకొచ్చారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షుడు కావాల్సి నోడిని నా హక్కుల కోసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొక్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టార్జితమని.. పదేళ్లు తమను ఇబ్బంది పెట్టిన వారిని తీసుకువచ్చి పార్టీలో చేర్చుకుంటారా? అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయాలు జాతీయస్థాయిలో ప్రభావితం చూపబోతున్నాయని.. 'జై భీమ్-జై సంవిధాన్-జై బాపు' నినాదాలకు తూట్లు పొడిచారంటూ విమర్శించారు. కాంగ్రెస్‌ను వీడటం బాధగా ఉన్నా తప్పడం లేదంటూ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివరించారు.

# సంపాదకీయం

## ఆయిల్ సంక్షోభంలో భారత్ !

మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నేపథ్యంలో భారత్‌లో కరోనాలాంటి దుర్భర పరిస్తితులు రాబోతు న్నాయని ప్రధాని మోడీ చేసిన హెచ్చరిక మనం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితిని సూచిస్తోంది. ఎందుకంటే గల్ఫ్ ఆయిల్ దక్కితే తప్ప ఇక్కడ బండి నడవని పరిస్థితులు ఉన్నాయి. దేశీయంగా మనం గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నా... సోలార్ విద్యుత్ పొందుతున్నా మనమింకా స్వయం సమృద్ధి సాధించలేక పోయాం. ఇప్పుడిప్పుడే సోలార్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధిస్తున్నాం. అయితే ఆయిల్‌కు ప్రత్నమ్నాయంగా మనం ఎదగడం లేదు. నేచరల్ గ్యాస్ లభ్యత అంతంత మాత్రంగానే ఉంది. చమురు వినియోగంలో రవాణా రంగానిది ప్రథమ స్థానం. రవాణా కార్యకలాపాలలో సహజవాయువు వినియోగం ఆశించిన విధంగా పెరగలేదు. రైల్వేస్‌లో సైతం డీజిల్ వినియోగం ఎక్కువే అయినా 90శాతానికి పైగా రైల్వే లైన్లు విద్యుదీకరణ కావడంతో ఆ చమురు వినియోగం 62శాతానికి తగ్గింది. విద్యుదుత్పాదనలో సహజవాయువుకు ప్రాధాన్యం అంతకంతకూ పెరిగిపోతోంది. వ్యవసాయ రంగంలో సన్నకారు రైతుల సాగు బావులకు విద్యుత్ పంపు సెట్లు అందించడం ద్వారా గ్రామీణ విద్యుత్ సరఫరాకు ఊతమివ్వడం డీజిల్ వినియోగాన్ని తగ్గించడంలో భాగమే. అనేక రాష్ట్రాల్లో వ్యవసాయ పంపుసెట్లు ఇప్పటికీ డీజిల్‌పై ఆధారపడి ఉండగా ఎరువుల కర్మాగారాలు గ్యాస్ ఆధారితంగా ఉన్నాయి. ఎరువుల ఉత్పత్తికి అవసరమైన రసాయనాలు సైతం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి అవుతున్నాయన్న విషయం విస్మరించలేనిది. ఇరాన్‌తో యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందా అన్నది కూడా సందేహంగానే ఉంది. ట్రంప్ మూర్ఖత్వంపైనే యుద్ధం ముగింపు ఆధారపడి ఉంది. వెనిజులాను చెరపట్టినట్లుగా ఇరాన్‌ను చెరపట్టవచ్చన్న ట్రంప్ ఎత్తుగడలు ఫలించలేదు. ట్రంప్ అంచనాలు తలికిందులు అయ్యాయి. ఇరాన్ ధీటుగా స్పందిస్తోంది. వెంటనే ముగిసినా దాని తాలూకు నష్టాలు భరించి ముందుకు వెళ్లడానికి కనీసం ఓ ఐదారు నెలలు పడుతుంది. ఈ దశలో ఆయిల్ వాడకాలు తగ్గించుకోవడం మంచిది. దేశీయ ఉత్పత్తులను మాత్రమే వాడాలన్న నిబంధన రావాలి. దేశీయ వస్తువులను వాడేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలి. రైతులు పండించే పంటలకు తోడు,దేశానికి అవసరమైన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించాలి. దిగుమతులను తగ్గించు కోవడం లేదా నిలిపి వేయడం అసవరం. మధ్యప్రాచ్య దేశాలలో తరచూ యుద్ధ ఉద్రిక్తతలు నెలకొనడం పరిపాటి. ఈ దేశాల చమురు ఉత్పత్తులపై ఆధారపడ్డ దేశాలు, మరీ ముఖ్యంగా భారత్ యుద్ధ పరిస్థితులు తలెత్తిన ప్రతిసారీ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటుంది. ఇప్పుడూ అదే జరుగుతోంది. అరబ్ దేశాలు, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఉత్పన్నమైన ప్రతిసారీ చమురు ధరలు పెరుగుతాయి. వెనువెంటనే ద్రవ్యోల్బణం ముమ్మరమవుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ పురోగతికి విఘాతం వాటిల్లుతుంది. రాజకీయ అంశాలకు తోడుగా సైనిక సమీకరణలు, దౌత్య వ్యవహారాల విభిన్న సవాళ్ళ మధ్య భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకు దౌత్యపరంగా భారత్ తడబాటు లేకుండా నెగ్గుకు వస్తోంది. ఎక్కడ తప్పటడుగు వేసినా భారత ఆర్థిక వ్యవస్థ భారీ మూల్యం చెల్లించు కోవల్సివస్తుంది. గోరుచుట్టుపై రోకటిపోటులా తాజా యుద్ధం కారణంగా చమురు ధరల పెరుగుదల, అలభ్యత వంటి ప్రతికూల పరిస్థితులలో భారత్ దెబ్బతింటోంది.. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఇప్పటికే దాడి చేస్తున్నాయి. ప్రస్తుతం ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా-ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధ పరిణామాలను గమనిస్తుంటే ఇదంతా ప్రపంచ వినాశనానికి దారితీసేలా ఉంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ భయాలు చెలరేగిన ప్రతిసారీ చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రపంచంలో వస్తున్న ఒడిదుడుకుల దృష్ట్యా భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై భారత ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా బొగ్గు ఉత్పత్తిని పెంచింది. 1990వ దశకంలో సరళీకృత ఆర్థిక విధానాలతో పారిశ్రామికాభివృద్ధి ఇతోధికమయిన కారణంగా చమురు, సహజ వాయువు అవసరాలు మున్నెన్నడు లేని విధంగా పెరిగిపోయాయి. వాటి దిగుమతులపై ఆధారపడడమూ అనూహ్యంగా పెరిగిపోయింది. కీలకమైన విద్యుత్ ఉత్పత్తి రంగంలో కాలుష్యకారక వాయు ఉద్గారాలను నియంత్రించేందుకు బొగ్గు వినియోగాన్ని తగ్గిస్తూ క్రమేణా సహజవాయువు వినియోగాన్ని అధికం చేశారు. అయితే విద్యుదుత్పాదనకు వినియోగిస్తున్న సహజవాయువు విదేశాల నుంచి దిగుమతి చేసుకునేదే కావడం గమనార్హం. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అనేది దిగుమతి చేసుకుంటున్న చమురు ధరలపై ఆధారపడి ఉన్నది. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న చమురును స్థానిక విపణిలో విక్రయించకుండా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అరేబియా సముద్ర తీరస్థ ఎనిమిది దేశాలు భారత్‌కు చమురు సరఫరా చేస్తున్నాయి. అదే అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడానికి ప్రాధాన్యమిస్తే మార్కెట్ ఆధిపత్య ధోరణితో వ్యవహరించే ఆ ఒక్క దేశంపై మాత్రమే ఆధారపడవల్సి ఉంటుంది. అయితే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసినా ముప్పు తప్పేలా లేదు. రేపు మరెలాంటి ముప్పు వస్తుందో చెప్పలేం. అందువల్ల భారత్ స్వయం సమృద్ధి దిశగా అడుగుల వేయాలి. ప్రజలను అందుకు సన్నద్ధం చేయాలి.

## పెన్షనర్స్ హక్కుల సాధనకై సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేత



ఆర్మూర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ సంఘ భవనం నుండి ర్యాలీగా వెళ్లి పెన్షనర్స్ హక్కుల సాధనకై సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఆర్మూర్ విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, కోశాధికారి నవజీవన్, గౌరవ అధ్యక్షులు రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి కరుణ సాగర్ రెడ్డి, రాఘవేందర్, స్టేట్ కౌన్సిలర్ పుష్పకర్ రావు,లు పాల్గొని వారు మాట్లాడుతూ 2026 జనవరి 1 కి ముందు తర్వాత పదవీ విరమణ పొందిన వారిని విభజిస్తూ ఈ విధంగా వర్గీకరణ చేయడం ద్వారా 7 వ వేతన సవరణ సంఘం ప్రయోజనాలను పరిమితం చేయాలనే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ పెన్షనర్స్ అందరూ నల్లబెడ్జులు ధరించి నిరసన తెలుపుతూ ఈ విధంగా విభజించి పాలించడం సరైన పద్ధతి కాదని ఒకే విధమైన సేవలు చేసిన ఉద్యోగుల మధ్య భేదభావాన్ని సృష్టించడం సరైన పద్ధతి కాదని మార్చ్ 25 ను నల్ల బ్యాడ్జీలు ధరించి బ్లాక్ డే గా పాటించామన్నారు. పెన్షనర్స్ కు వయసు పెరిగే కొద్దీ ఆరోగ్య సమస్యలు,వైద్య ఖర్చులు పెరుగుతాయని ఆ సమయంలో పించన్ మీదనే పూర్తిగా ఆధారపడి జీవించవలసి వస్తుందని,ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వాలిడిటీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే రానున్న కాలంలో ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ యు.సాయన్న, మోహన్ రావు,నర్సిములు,నర్సయ్య, గంగాధర్, కోటేశ్వర్,సుధాకర్,ముత్తెన్న,ఎంసి ఓబన్న, జింధం నరహరి,బ్రహ్మయ్య,రమేష్, సుదర్శన్, రామ్మూర్తి,సత్తయ్య,మల్కన్న,సదానంద్,దివాకర శర్మ,లింబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థి సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీగా 'శివమణి గౌడ్ వల్లాల' నియామకం



హైదరాబాద్ మార్చ్ 2026 విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ): బీసీ నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆశీస్సులతో అసోసియేషన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ భారత్ కుమార్ గవ్వల నేతృత్వంలో మంగళవారంనాడు యువ నాయకుడు శివమణి గౌడ్ వల్లాల ను బీసీ విద్యార్థి సమాఖ్య (బీసీఎస్ఎఫ్) గ్రేటర్ హైదరాబాద్ స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రటరీగా నియమించారు. ఈ సంధర్భంగా శివమణి గౌడ్ వల్లాల మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన భారత్ కుమార్ గవ్వల కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీ విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడే భారత్ కుమార్ మార్గదర్శకత్వంలో తాను పని చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీసీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని శివమణి గౌడ్ స్పష్టం చేశారు.

తన నియామకానికి సహకరించిన ఎంపి ఆర్. కృష్ణయ్య కి, భారత్ కుమార్ గవ్వల కి హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. బీసీ విద్యార్థుల అభ్యున్నతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ అలాగే హాస్టల్ వసతుల కల్పనే ధ్యేయంగా పెట్టుకుని మంచి లక్ష్యం పనిచేస్తానని శివమణి గౌడ్ వల్లాల ప్రతిజ్ఞ చేశారు. భారత్ కుమార్ గవ్వల వంటి డైనమిక్ లీడర్ ప్రోత్సాహంతో, గ్రేటర్ హైదరాబాద్ లో బీసీఎస్ఎఫ్ ను మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. తాను విద్యార్థుల గొంతుకగా మారి, వారి హక్కుల సాధనలో ముందుంటానని శివమణి గౌడ్ వల్లాల పేర్కొన్నారు. ఈ నియామకం పట్ల బీసీ సంక్షేమ సంఘం నాయకులు, విద్యార్థి లోకం హర్షం వ్యక్తం చేస్తూ శివమణి గౌడ్ వల్లాల కు అభినందనలు తెలిపారు.

## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి : రూరల్ సీఐ గాంధీ నాయక్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 25 (విజన్ ఆంధ్ర): పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని రూరల్ సీఐ గాంధీ నాయక్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి కమిటీ సమావేశం పారడైజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్ హాజరై మాట్లాడారు. ఈ సమావేశానికి హిందూ, ముస్లిం మరియు ఇతర మతాల పెద్దలు, కుల పెద్దలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై సమాజంలో శాంతి, సామరస్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన పండుగలు ప్రశాంతంగా జరిగినట్లే రాబోయే శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, బక్రీద్ వంటి పండుగలను కూడా పరస్పర గౌరవం, మతసామరస్యంతో జరుపుకోవాలని సూచించారు. పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. అలాగే యువత తమ ఇష్టప్రకారం వివాహం చేసుకునే హక్కు కలిగి ఉన్నారని, అలాంటి వివాహాల విషయంలో ఎవరూ చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని స్పష్టం చేశారు. వివాహాల అనంతరం దాడులు, బెదిరింపులు, గొడవలు చేయడం చట్టవిరుద్ధమని హెచ్చరించారు. పండుగల సందర్భంగా ఊరేగింపులు, మతపరమైన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా పోలీస్ అనుమతులు తీసుకోవాలని, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా మత విద్వేషాన్ని రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు పంచకూడదని, అలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఓటీపీలు (ూూ) ఎవరికీ పంచకూడదని, అనుమానాస్పద లింకులు, అపరిచిత ూూఖ ఫైల్స్ డౌన్‌లోడ్ చేయవద్దని, డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు జరుగుతున్నాయని ప్రజలను అప్రమత్తం చేశారు. బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచించారు. ఎవరు అయినా చట్టాన్ని చేతిలోకి తీసుకుని అల్లర్లు, గొడవలు సృష్టించినా, సమాజ శాంతి భంగం చేసినా, ప్రజల ప్రాణాలు, ఆస్తులకు హాని కలిగించే చర్యలకు పాల్పడినా వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విద్యాసంస్థల్లో మధ్యాహ్న భోజన పథకంపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది మరియు ఆహార పదార్థాల నిల్వ గదిని పరిశీలించి, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. మెస్ కమిటీ విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, పాఠశాలకు సరుకులు వచ్చిన ప్రతిసారీ రిజిస్టర్లలో మెస్ కమిటీ విద్యార్థులు సంతకం చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే ఆహార పదార్థాల గడువు తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. అనంతరం ఎస్ఎస్‌సీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి, బాగా సిద్ధమై పరీక్షలను మంచిగా రాయాలని ప్రోత్సహించారు. మంచి మార్కులు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పీఎం శ్రీ పథకం కింద పాఠశాలలో చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, పాఠశాలకు అవసరమైన అంశాలపై వెంటనే ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ భవనాల పరిశీలన పెబ్బేరు మండల కేంద్రంలోని హరిజనవాడ, చెలిమెల్లలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (జూ=) కింద ఏబీడీ లిక్కర్ సంస్థ ఆధ్వర్యంలో పునరుద్ధరించిన అంగన్‌వాడీ భవనాలను సందర్శించారు. శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాల పరిధిలో 10 అంగన్వాడి సెంటర్లను రూ. 35 లక్షల వ్యయంతో వీరు సీ ఎస్ ఆర్ కింద పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు. ఈ భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పోషకాహార లోపంతో ఉన్న పిల్లలు ఎవరూ లేకుండా చూడాలని, అవసరమైన పిల్లలను చీ=జకు పంపించి సాధారణ స్థితికి తీసుకురావాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ఖేలో ఇండియా క్రీడ మైదానాన్ని పరిశీలించిన కలెక్టర్ పెబ్బేరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఖేలో ఇండియా ఫుట్‌బాల్ మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు. మైదానంలో కలెక్టర్ రూ. 10 లక్షల తన సొంత నిధులతో కొత్తగా ఏర్పాటు చేయించిన హైమాస్ట్ లైట్లను తనిఖీ చేశారు. త్వరలోనే వీటి ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని క్రీడాధికారికి ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి, డివైఎస్ఓ సుధీర్ రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జి సి డి ఓ శుభ లక్ష్మి, పెబ్బేరు తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఏ బీ డి సంస్థ సిబ్బంది,ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణకై ఆటోలను మంజూరు చేయాలని కలెక్టర్ కు వినతిపత్రం

జన్నారం, మార్చ్ 25 (విజన్ ఆంధ్ర) : పారిశుద్ధ్య నిర్వహణకై ఆటోలను మంజూరు చేయాలని కలె క్టర్ కుమార్ దీపక్ కు సర్పంచ్ జక్కు సుష్మ భూమే ష్ వినతిపత్రాన్ని సమర్పించారు. జిల్లా కలెక్టర్ కు మార్ దీపక్ ను జన్నారం మండలంలోని పోనకల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మ భూ మేష్ మర్యాద పూర్వకంగా కలిసి గ్రామపంచాయతీ పరిధిలో పా రిశుద్ధ్య నిర్వహణ పనుల కోసం కొత్త ఆటోలను మంజూరు చేయాలని ఖానాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఇచ్చిన లెటర్ తోపాటు విన తిపత్రాన్ని సమర్పించారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న మండలకేంద్రంలో చెత్త సేకరణకు వాహనాలు ఎంతో అవసరమని కలెక్టర్ కు విన్న వించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, కార్యదర్శి రాహుల్, రాజు తదితరులు ఉన్నారు.

## కలహాలు మాని, కలిసి జీవించాలి

### షేఖ్ అబ్దుల్ బాసిత్



ఖమ్మం, మార్చి 25 (విజన్ ఆంధ్ర) మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే. మనమంతా పరస్పరం సోదరులం. అందరం కలిసి ఒకరి సుఖదుఃఖాలను మరోకరు పంచుకుంటూ జీవించాలని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్, రామవరం శాఖ, కొత్తగూడెం కార్పోరేషన్, సుభాష్ చంద్రబోస్ నగర్ "ఈద్ మిలాఫ్ " కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మనిషి స్వార్థం స్వలాభాన్ని వీడి, కల్మషం లేని మనసుతో సమాజం లో జీవించాలని, అందరూ బాగుండాలి అందులో నేను ఉండాలి అని భావించినప్పుడే సమాజం లో శాంతిసామరస్యాలు వెల్లివిరుస్తాయని అన్నారు. సి.పి.ఐ సభ్యులు గుత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ, మతాలన్నీ మంచినే బోధిస్తాయని, వారి వారి మత విశ్వాసాలు పాటిస్తూ ఇతరుల మత విశ్వాసాలను కూడా గౌరవించాలని కోరారు. వార్డు కౌన్సిలర్ కూరపాటి సుధాకర్ రాజు మాట్లాడుతూ ఒకరి పండుగలను మరోకరు గౌరవించుకుంటూ కలిసి మెలిసి జీవించాలని కులమతాలకు అతీతంగా ఇలాంటి "ఈద్ మిలాఫ్"కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జమాతే ఇస్లామి ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా విశ్రాంత ప్రభుత్వఉద్యోగుల నిరసన

### కలెక్టర్ ఏవో కు వినతి పత్రం అందజేత



నారాయణపేట ప్రతినిధి మార్చ్ 25 (విజన్ ఆంధ్ర) కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో వ్యాలి డెషన్ యాక్ట్ ఆమోదించడం ఆచట్టం ప్రకారం 1-1-2026న పదవి విరమణ పొందిన వారికి భవిష్యత్తులో పీయార్సీ లో జరిగే ఫిట్ మెంట్ బెనిఫిట్స్ లేకుండా తీవ్ర నష్టాన్ని కలగ జె స్తుందని వెంటనే వ్యాలీ డెషన్ యాక్ట్ ను రద్దు చేయాలని జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మనోహర్ ప్రసాద్ గౌడ్ పట్టణ అధ్యక్షులు భరత్ కుమార్ అన్నారు బుధవారం జిల్లా విశ్రాంత ఉద్యోగుల కార్యాలయం నుండి నిరసనతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో కు వినతిపత్రం సమర్పించారు ఈసందర్బంగా వారు మాట్లాడుతు కేంద్రప్రభుత్వం పెట్టిన ఈయాక్ట్ ద్వారా రాజ్యాంగ సూత్రాలతోపాటు సుప్రీం కోర్ట్ కు వ్యతిరేకమని పెన్షన్ ఉద్యోగుల సంక్షేమానికి అన్యాయం జరుగుతుందని వెంటనే యాక్ట్ తొలగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ బాల్ రాజ్ రాములు ఎమ్మెస్ కుమార్ కృష్ణ య్య గందె గంగాధర్ ధర్మరాజ్ దశరథ్ కె నారాయణ సంగం నాథ్ తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ ఉద్యమకారులు , ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ణతీ కేతూరి వెంకటేష్ గారుూజజ -ూదీజ కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి గారు , డాక్టర్ అబ్రాడ్ ఎండి ఆరోల్ల సతీష్ రావు గారు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బట్టు శ్రీహరి, ఏకూరి ఉదయ్ కుమార్, దీూఖీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, మాదిగ యూత్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, దేవరకొండ నరేష్, జోగు గణేష్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## పాతపేటవీధిలోముమ్మరంగా పారిశుధ్యపనులు

ఊట్కూర్, మార్చి 25 ( విజన్ ఆంధ్ర) ఊట్కూర్ మండల కేంద్రంలోని పాతపేటశ్రీఆంజనేయస్వామి దేవాలయంలో ఈనెల 27న శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. వేడుకలను పురస్కరించుకొని 14వ వార్డు పరిధిలోని పాతపేట వీధిలో బుధవారం పారిశుధ్య పనులు ముమ్మరంగాచేపట్టారు. దేవాలయం చుట్టూ పరిసర ప్రాంతంలో డ్రైనేజీలు శుభ్రం చేయడంతో పాటు ఆలయ ప్రాంగణం వేడుకలకు సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ శ్రీరామనవమి వేడుకలకు హాజరయ్యే భక్తులకు ఆలయ కమిటీ గ్రామ పంచాయతీ తరపున అన్నిఏర్పాట్లుచేస్తామని అన్నారు. డ్రైనేజీలు శుభ్రం చేయడంతో ఆలయానికి రంగులు వేసి వేడుకలకు ముస్తాబు చేస్తున్నామని అన్నారు. శ్రీరామనవమి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు సువర్ణ రవికుమార్, కాలనీవాసులు రాము, అశోక్, బలరాం, అనిల్, జగన్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### నారాయణపేట రూరల్ ఇంచార్జి ఎస్సై గాయత్రి



నారాయణపేట మార్చి 25 (విజన్ ఆంధ్ర) జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన 'ూతీతీఅజవూశ్రీఅజవ' కార్యక్రమంలో భాగంగా బుధవారం నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నారాయణపేట రూరల్ ఇంచార్జి ఎస్సై గాయత్రి ఆధ్వర్యంలో ప్రజలకు, వాహనదారులకు, డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా గమనిస్తానాలకు చేరుకోవాలని ఎస్ఐ తెలిపారుఈ సందర్భంగా ఎస్సై గాయత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణం భద్రతా నియమాల పట్ల నిర్లక్ష్యమే. బి చక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. ఇవి శిక్షల కోసం కాదు, మీ ప్రాణాల రక్షణ కోసం అని స్పష్టం చేశారు.అలాగే ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం బాధను మిగులుస్తుంది. మీ కోసం కాదు, మీ కుటుంబాల కోసం అయినా రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, వాహనదారులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలి

## – ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



నారాయణపేట ప్రతినిధి మార్చ్ 25 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్ ధరించడం, హెల్మెట్ ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులపై ప్రయాణిస్తున్న వాహనదారులకు హెల్మెట్ లేకుండా ప్రయాణం ప్రమాదం అని తెలిపారు. హెల్మెట్ మీ తలకే కాదు మీ కుటుంబ భవిష్యత్తుకూ రక్షణహెల్మెట్ ధరించండి సురక్షితంగా ఇంటికి చేరండి. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహన ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలు కావడం వల్ల ప్రాణనష్టం సంభవిస్తోందని, అలాంటి ప్రమాదాలను నివారించడానికి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాల్సిన అవసరం ఉందన్నారు. హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన నిబంధన మాత్రమే కాకుండా ప్రతి వాహనదారి నైతిక బాధ్యతగా భావించాలని సూచించారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు హెల్మెట్‌ను నిర్లక్ష్యం చేయకుండా తమ ప్రాణ భద్రతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, హెల్మెట్ ధరించడం ద్వారా కుటుంబ సభ్యులకు బాధ కలగకుండా ఉండవచ్చని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల భాగంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నారాయణపేట జిల్లా కేంద్రంలో నిరంతరం కొనసాగించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంచుతామని ట్రాఫిక్ ఎస్ఐ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ అంజయ్య, పోలీసు సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ స్వగృహంలో వికసించిన బ్రహ్మ కమలం



నారాయణపేట మార్చి 25 (విజన్ ఆంధ్ర) నారాయణపేట పట్టణంలోని సింగర్ బేస్ వీధికి చెందిన మూడో వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ సగృహంలో బుధవారం బ్రహ్మ కమలం వికసించింది దీంతో కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ మాట్లాడుతూ చాలా అరుదుగా కనిపించే బ్రహ్మ కమలం మన ఇంట్లో వికసించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు అంతేకాకుండా లక్ష్మీ మాతకు ఈ బ్రహ్మ కమలం సమర్పించి తమ కోరికలను కోరుకుంటే అమ్మవారి అనుగ్రహం ఉంటుందని ఆమె అన్నారు ఈ బ్రహ్మ కమలాలు లక్ష్మీమాతకు ఎంతో ఇష్టమైన పువ్వులని ఆమె అన్నారు అమ్మవారి కృప మాపై ఉన్నందుకు మా ఇంట్లో బ్రహ్మ కమలం వికసించిందని ఆమె అన్నారు

# వ్యర్థాలతో అద్భుతాలు విద్యార్థుల సృజనాత్మకతకు వేదిక



నారాయణపేట , మర్చి 25(విజన్ ఆంధ్ర)తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమం భాగంగా బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జాజాపూర్‌లో జిల్లాస్థాయి వ్యర్థాలతో సంపద ఎగ్జిబిషన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాలోని 13 మండలాల నుంచి 8వ, 9వ తరగతుల విద్యార్థులు మొత్తం 60 మంది పాల్గొన్నారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు వ్యర్థ పదార్థాలతో ఆకర్షణీయమైన, వినూత్న వస్తువులను తయారు చేసి ప్రదర్శించారు. ఎకో క్లబ్ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజ్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్లాస్టిక్, థర్మకోల్, గాజు, కొబ్బరి పీచు, వాటర్ బాటిల్స్, అగ్గిపుల్లలు, వస్త్రాలు, ఆవుపేడ, మట్టి వంటి వ్యర్థ పదార్థాలతో అద్భుతమైన వస్తువులను తయారు చేసి తమ ప్రతిభను చాటుకున్నారని అన్నారు. ఇలాంటి ప్రయత్నాలు పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్ కోఆర్డినేటర్ హెచ్. భాను ప్రకాశ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విజేతలు మొదటి బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మీర్జాపూర్ (కోస్గి మండలం) విద్యార్థులు పి. అఖిల, డి. మనీషా ₹1000 (గైడ్ టీచర్: మల్లేష్), రెండో బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోగారం విద్యార్థులు కీర్తి ప్రియా, బి. అక్షిత ₹800 (గైడ్ టీచర్: రేణుక),మూడో బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జాజాపూర్ విద్యార్థులు గౌతం, రితేష్ ₹500 (గైడ్ టీచర్: వెంకటేష్) విజేతలకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి, జనార్దన్ రెడ్డి, రాములు, హరి గోవింద్ సక్సేన, వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా అర్జున్, రాజశేఖర్ వ్యవహరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ తో పేదలకు ఖరీదైన వైద్యం



సూర్యాపేట మార్చి 25:(విజన్ ఆంధ్ర)సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలకు ఖరీదైన వైద్యం అందుతుంది అని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం వారి నివాసంలో 24 మంది లబ్ధిదారులకు 9,26,500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 నెలలో మా తరపున 98 మంది లబ్ధిదారులకు దాదాపు 40,25,500 రూపాయలు అందించామని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలందరికీ ఆరోగ్య భద్రత కల్పించాలని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం రిలీఫ్ ఫండ్ పేరు మీద 1000 కోట్లకు పైగా నిధులను మంజూరు చేశారని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేద ప్రజలకు ఒక వరం లాగా మారిందన్నారు. పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులకు అందిస్తామన్నారు. మాకు సహకరిస్తున్న ఎంపీ రఘువీర్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్ కొనతం రాజేష్ రెడ్డి, జ్యోతి కరుణాకర్, వల్దాస్ దేవేందర్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 7వ వార్డులో జోరుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

### గుండుపల్లికి 35, మద్గుల్ చిట్టంపల్లికి 35, మొత్తం 70 ఇండ్లు మంజూరు

### వార్డు కౌన్సిలర్ కొప్పుల రామకృష్ణారెడ్డి



వికారాబాద్ జిల్లా బ్యూరో ( విజన్ ఆంధ్ర ) : ప్రతి కుటుంబానికి కూడు గూడు గుడ్డ అత్యంత ఆవశ్యకమని 7వ వార్డు కౌన్సిలర్ కొప్పుల రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 7వ వార్డుకు చెందిన గుడుపల్లి మద్గుల్ చిట్టంపల్లి గ్రామాలకు 70 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. గుడుపల్లి గ్రామంలో గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడు చిగుర్లపల్లి బందయ్య ఇంటి నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ ఏడవ వార్డుకు చెందిన గుడుపల్లిలో 16, మద్గుల్ చిట్టంపల్లిలో 15 ఇండ్లు స్లాబ్ నిర్మాణాలు పూర్తయ్యాయని స్పష్టం చేశారు. రెంటల్ లెవెల్ లో 16, ప్లింత్ బీములు 5, బేస్మిట్ 6, గ్రౌండ్ లెవెల్ 2, ఇంకా ప్రారంభం కానివి 12 అని వారు తెలిపారు. ఏడవ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసే లక్ష్యంతో కృషి చేస్తున్నామని వారు చెప్పారు. వార్డు అభివృద్ధిలో ప్రజలు సహకరించడం అభినందనీయమని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గూడూరు లాలయ్య జమీర్ నరసింహారెడ్డి భీంరెడ్డి అశోక్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిజ్వార్ లోమార్మోగుతున్న జిల్లాస్థాయిభజనకీర్తనలు



ఊట్కూర్, మార్చి 25 (విజన్ ఆంధ్ర) ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ లో శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని నిర్వహిస్తున్న జిల్లా స్థాయి భజన కీర్తనలుమార్మోగుతున్నాయి. 40 భజన బృందాల్లో ఇప్పటి వరకు నాలుగు రోజులలో 22 భజన టీంలు పాల్గొని భజనలు చేశారు అని నిర్వాహకులు సుధాకర్ రెడ్డి, దోరోళ్ల కృష్ణయ్య, దాసరి రామాంజనేయులు తెలిపారు. ఆసక్తి కల భజన పరులు నేడు, శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో సాయంత్రం 7:30 నుండి ప్రారంభము అయ్యే జిల్లా స్థాయి భజన పోటీలలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన భజన బృందలకు శ్రీరామ నవమి రోజు నగదు బహుమతులు మొదటి బహుమతి 10016,రెండవ బహుమతి 8016,మూడవ బహుమతి 6016,నాలుగవ బహుమతి 4016,ఐదవ బహుమతి 2016 అందచేయడం జరుగుతుందనిఅన్నారు. ఇప్పటి వరకు నర్వ, లంకాల, ధన్వాడ మూడు భజన టీంలు, పల్లెగడ్డ, చిన్నపోర్ల రెండు భజన టీంలు, జంగం రెడ్డిపల్లి, గున్ముక్ల, పులిమామిడి, పూసల్ పహాడ్, మంథన్ గోడ్, పాత పల్లి, జక్లేర్, ఎడవెల్లి, నిడుగుర్తి, అవుసలోని పల్లి, అంతరం, జక్కన్న పల్లి, నేడుగం గ్రామాల భజన బృందాలు పాల్గొన్నాయి. బుధవారం కొల్లూరు, మంత్రోని పల్లి, గున్ముక్ల, పెద్దజట్రం రెండు టీంలు, నిడుగుర్తి మొదలగు భజన బృందాలు భజనలు చేస్తారని తెలిపారు. శ్రీరామ నవమి వేడుకలు 27 తేది రోజు శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వారికి పంచామృత అభిషేకం,హోమం, సీతారాముల కళ్యాణం, అన్నదానం మొదలగు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం ఆంజనేయ సమేత శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులను రథం పై అలంకరించి రథోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాత్రి రాములోరి పల్లకి సేవ తో శ్రీరామ నవమి వేడుకలు ముగిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నర్సింహా చారి, చాకలి వెంకటప్ప, నాగేష్ గౌడ్, నేడుగం రాఘవేంద్ర, హెచ్. నర్సింహా, ఉప్పు ఆంజనేయులు, వెంకప్ప గౌడ్, దోరోళ్ల రాము, రాజమూరి,పత్తి ఆంజనేయులు,మహేందర్, నర్సింహా రెడ్డి, దత్తప్ప, రామలింగం గౌడ్, కుర్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మెడికల్ కోడింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం



ఖమ్మం మార్చ్ 25 (విజన్ ఆంధ్ర)స్థానిక గట్టయ్య సెంటర్ లోని కవిత డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ లో గత మూడు రోజులుగా మెడికల్ కోడింగ్ అండ్ బిల్లింగ్ మీద లైఫ్ సైన్సెస్ విద్యార్థులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ టాస్క్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ప్రోగ్రాం కు ట్రైనర్స్ జి లోకేష్ మరియు ఎన్ నవీన్ లైఫ్ సైన్సెస్ విద్యార్థులకు మెడికల్ కోడింగ్ ఉద్యోగ అన్వేషణలో కావలసిన శిక్షణను మెలుకువలు అందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ పి.ఉషా కిరణ్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్.రాధాకృష్ణమూర్తి, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రోజా రాణి మరియు టాస్క్ ఖమ్మం ఆర్ ఎం పి.దినేష్ మాట్లాడుతూ లైఫ్ సైన్సెస్ లో మెడికల్ కోడింగ్ ప్రాముఖ్యతని వివరించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మరియు జీవ సాంకేతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.పవన్ కుమార్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

# జనగామ ఇళ్ల సమస్యపై అసెంబ్లీలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గళం

### అసంపూర్తి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై ప్రభుత్వాన్ని నిలదీత

### 800 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ధులు విడుదల చేయాలి

### స్లాబ్ దశలో నిలిచిన ఇళ్లను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి

### 1, 3 జాబితాలపై స్పష్టత ఇవ్వాలి




జనగామ,మార్చి25(విజన్ ఆంధ్ర):జనగామ పట్టణంలోని అసంపూర్తి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యపై బుధవారం ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీలో గళం వినిపించారు. గతంలో నిర్మాణం ప్రారంభమైన ఇళ్లను పూర్తిచేయకుండా వదిలేయడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. పట్టణంలో నిర్మాణంలో ఉన్న 800 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసేందుకు తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్లాబ్ దశలో నిలిచిపోయిన ఇళ్లను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హుల ఎంపికలో ఉన్న లోపాలను కూడా ప్రస్తావించారు. ూ1, ూ3 జాబితాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. వాహనం ఉన్న కారణంతో అర్హతను రద్దు చేయడం సరికాదని పేర్కొన్నారు. అలాగే ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు. జనగామ పట్టణంలో గత ప్రభుత్వ కాలంలో నిర్మించిన 800 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కొద్దిపాటి నిధులు విడుదల చేస్తే ఆ ఇళ్ల నిర్మాణం పూర్తవుతుందన్నారు. బచ్చన్నపేట మండలం కేసిరెడ్డిపల్లి గ్రామంలో కూడా కొంతమంది ఇళ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉందని, వరంగల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రికి ఈ సమస్యను వివరించినట్లు చెప్పారు. మంత్రి కలెక్టర్‌కు సూచనలు చేసినప్పటికీ, కలెక్టర్ మార్పు కారణంగా ప్రక్రియ ఆలస్యమైందన్నారు. ఎన్నికల ముందు ఇళ్ల పూర్తి కోసం ప్రక్రియ ప్రారంభమైనా మధ్యలోనే నిలిచిపోయిందని, కొంతమంది లబ్ధిదారులు అనుమతి, అల్లాట్మెంట్ లేకుండా ఇళ్లలో నివసిస్తున్న పరిస్థితి ఉందన్నారు. కొన్ని ఇళ్లు స్లాబ్ దశలో ఉండి, స్వల్ప పనులు మిగిలి ఉన్నాయి అని ఇప్పటికే నిర్మించిన ఇళ్లను వృథా చేయకుండా పూర్తి చేయాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అర్హుల ఎంపికలో లోపాలు ఉన్నాయని,ూ1 జాబితాలో లేకపోవడం పేరుతో ఇళ్ల మంజూరు నిలిపివేస్తున్నారు అని,వృత్తి అవసరాల కోసం వాహనం ఉన్నా దాన్ని అర్హతకు అడ్డంకిగా చూపడం సరికాదు అని ూ3లో ఉన్నవారిని ూ1లో లేరనే కారణంతో తిరస్కరించడం తప్పు అని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఆదేశాలు జారీ చేసి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తా మని ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లు ఇస్తామని చెప్పి, 3,24,536 ఇళ్లు మాత్రమే మంజూరు చేశారు అని అందులో 2,62,468 ఇళ్ల నిర్మాణం ప్రారంభమైనట్లు వివరించారు. ఈ ప్రాజెక్టులకు రూ. 12,500 కోట్లు అవసరం కాగా, బడ్జెట్‌లో కేవలం రూ. 5,000 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు.

# రెగ్యులర్ ఈఓను నియమించాలని అదనపు కలెక్టర్ కు వినతిపత్రం



ొజన్నారం, మార్చ్ 25 (విజన్ ఆంధ్ర) : రెగ్యులర్ ఈఓ ను నియమించాలని అదనపు కలెక్టర్ చంద్ర య్యకు వార్డు సభ్యుడు వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బు ధవారంరోజున జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య జన్నారం మండలంలోని పొనకల్, జన్నారం గ్రామా ల సందర్శనకు వచ్చిన సందర్భంగా పోనకల్ గ్రామ 11వ వార్డు సభ్యుడు ముదుగు ప్రవీణ్ కుమార్ పోనకల్ గ్రామపంచాయతీకి రెగ్యులర్ ఈఓను నియమించాలని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

# టెలికాం మౌలిక సదుపాయాల నిధి లేదన్న కేంద్రం



ఖమ్మం బ్యూరో మార్చ్ 25 ( విజన్ ఆంధ్ర)దేశంలో టెలికాం మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ అమలులో ఉందన్న అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అలాంటి ప్రత్యేక నిధి ప్రస్తుతం లేదని వెల్లడించింది. లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం అడిగిన ప్రశ్నలకు కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమాధానం ఇచ్చారు. టెలికాం మౌలిక సదుపాయాల అభివృద్ధికి అనే ప్రత్యేక నిధి లేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే, టెలికమ్యూనికేషన్ చట్టం–2023 ప్రకారం ఏర్పాటు చేసిన డిజిటల్ భారత్ నిధి ద్వారా దేశవ్యాప్తంగా టెలికాం సేవలను అందించేందుకు చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు. లిదూరప్రాంతాలపై దృష్టిలిగ్రామీణ, దూరప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో టెలికాం సేవలను విస్తరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి వివరించారు. సేవలు అందని ప్రాంతాల్లో కనెక్టివిటీ పెంపు దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు.

# ఉచిత వైద్యశిబి రాన్ని సద్వినియోగం చేసుకోండి



నారాయణపేట మార్చ్ 25 (విజన్ ఆంధ్ర) గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈనెల 29వ తేది కొల్లంపల్లి గ్రామంలో ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 1గంటలవరకు స్త్రీవైద్యం, జనరల్ సర్జరీ, కిడ్నీ మూత్ర సంబదింత, ఎముకల సంబందిత వ్యాధులపై ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు స్త్రీ వైద్యనిపుణురాలు గీత జనరల్ సర్జన్ విశ్వనాథ్ తెలిపారు బుధవారం గీత హాస్పిటల్ లో వైద్య శిభీరానికి సంబందించిన కరపత్రం ఆవిష్కరించారు వైద్యులు మాట్లాడుతు ఈవైద్యశిభీరాన్ని కొల్లం పల్లి గ్రామ ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఇకార్యక్రమంలో డాక్టర్ థౌసిప్ సునీల్ సిబ్బంది పాల్గొన్నారు

# వాణిజ్య కేంద్రాలపై పౌరసరఫరాల అధికారుల దాడులు

## -- 11 సిలిండర్ల స్వాధీనం యజమానులపై కేసు నమోదు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 25 విజన్ ఆంధ్ర వాణిజ్య కేంద్రాలపై పౌరసరఫరాల అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి 11 డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని యజమానులపై కేసు నమోదు చేశారు. బుధవారం మహబూబ్ నగర్ పట్టణంలో పౌర సరఫరాల అధికారుల బృందం వాణిజ్య సంస్థల్లో తనిఖీ లు నిర్వహించారు.

ఈ తనిఖీ లో వాణిజ్య పరంగా వినియోగిస్తున్న 11 డొమెస్టిక్ సిలిండర్ లు స్వాధీనం చేసుకుని 8 కేసులు నమోదు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ తెలిపారు. వంట సౌకర్యం కోసం ఉపయోగించే గ్యాస్ సిలిండర్లను వ్యాపారస్తులు వినియోగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వీటిని ప్రోత్సహించే గ్యాస్ ఏజెన్సీ ల డీలర్ షిప్ లు రద్దు చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు వినియోగించే గ్యాస్ పక్కదారి పట్టించి ప్రజలను ఇబ్బందుల గురి చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు.

# పెన్షనర్ల మధ్య విభజన వద్దు




ఖమ్మం మార్చి, బుధవారం 25 ( విజన్ ఆంధ్ర) కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన పెన్షన్ వ్యాలిడిషన్ చట్టం పెన్షనర్ల మధ్య విభజన ఉంటుందని అందువలన వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆయా మండల తహసిల్దార్ కార్యాలయాల మరియు ఖమ్మం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద పెన్షనర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా ఈరోజు పెన్షనర్లు ఆందోళన చేపట్టారు. పెన్షన్ వ్యాలిడిషన్ చట్టం ఆమోదించిన మార్చి 25న నిరసన దినంగా పాటించి భారత ప్రధానమంత్రి కి జిల్లాలోని అన్ని మండలాల ద్వారా మహా విజ్ఞాపన పత్రాన్ని పంపించారు. చట్టం రద్దు కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వందలాదిమంది పెన్షనర్లు ఈరోజు నల్లబ్యాడ్జీలు ధరించి వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని పెన్షనర్ల మధ్య విభజన వద్దని పెన్షన్ హక్కుకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఫ్ల కార్డులు చేతగోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య టి వేణు మాట్లాడుతూ పెన్షనర్లను గ్రూపులుగా విభజించి పెన్షన్ సవరణలను అర్హత ఉన్నవారికి ఎప్పటినుండి పెన్షన్ సవరణలు ఎప్పటినుండి అమలు చేయాలని అధికారం కేంద్ర ప్రభుత్వం లో ఉందని ఇది గతంలో నకారా గారు సాధించిన న్యాయ పోరాటానికి వ్యతిరేకమని అందువలన వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దుచేసి పెన్షనర్ల హక్కులను కాపాడాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కు ప్రధానమంత్రి పంపించే వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక కార్యదర్శి వెంకట్ నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు పి సాంబశివరావు ఆర్ దుర్గా దేవి జిల్లా కార్యదర్శి టి జనార్ధన్ రావు కాజా మొయినుద్దీన్ పి జానయ్య జిల్లా నాయకులు బి ఉపేందర్ రావ్ సి బాబురావు నగర శాఖ నాయకులు పి బసవరావు వెంకటేశ్వర్లు రాధాకృష్ణ రమేష్ ఆదినారాయణ సిహెచ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# శిశువు తల్లి గర్భంలో ఉండగానే సమస్యల గుర్తింపుతో ప్రాణ రక్షణ

### హై రిస్క్ గర్భధారణల్లో ప్రతి నిమిషం విలువైనదే..

### మెడికవర్ హాస్పిటల్స్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ వైద్యులు



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 25 (విజన్ ఆంధ్ర)వరంగల్ వంటి జిల్లాల్లో హై రిస్క్ గర్భధారణలు , అకాల ప్రసవాల సందర్భాల్లో సమయానుకూలంగా ప్రత్యేక వైద్యం అందకపోవడం వల్ల తల్లి, శిశువుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌కు చెందిన సీనియర్ వైద్య నిపుణులు తెలిపారు. మంగళవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని మెడికల్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌కు చెందిన సీనియర్ నియోనేటాలజిస్ట్ డా. రవీందర్ రెడ్డి పరిగె, పీడియాట్రిక్ సర్జన్ డా. మధుమోహన్ మాట్లాడుతూ అకాలంగా జన్మించిన శిశువుల జీవన శాతం , వారి దీర్ఘకాలిక అభివృద్ధి ఆధునిక వైద్య సదుపాయాలతో పాటు, సమయానుకూల నిర్ణయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు , విభాగాల మధ్య సమన్వయంపై ఆధారపడి ఉంటాయని వైద్యులు తెలిపారు. 23 24 వారాల్లో జన్మించిన అత్యంత అకాల శిశువులకు ఆధునిక శ్వాస సహాయం, ఇన్ఫెక్షన్ నియంత్రణ, పోషకాహార నిర్వహణ మరియు నిరంతర పర్యవేక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని మెడికవర్ ఉమెన్ & చైల్డ్ హాస్పిటల్‌లో అత్యాధునిక ఎన్ఐసీయూ (NICU) సదుపాయాలు, 24 గంటల నియోనేటాలజీ సేవలు, పీడియాట్రిక్ సర్జరీ మద్దతు, ప్రత్యేకంగా శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సాక్ష్యాధారిత చికిత్సా విధానాలు , కఠినమైన ఇన్ఫెక్షన్ నియంత్రణ చర్యల ద్వారా అకాల శిశువుల్లో మెరుగైన చికిత్సా ఫలితాలు సాధిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ అశ్విత తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 28న జాతీయ లోక్ అదాలత్

## కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి

### జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 25 ( విజన్ ఆంధ్ర ): ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, సులభంగా పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, 2026 మార్చి 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ప్రజలకు ఒక గొప్ప అవకాశమని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులను పరస్పర రాజీ ద్వారా తక్కువ సమయంలో పరిష్కరించుకునే వీలు ఈ వేదిక ద్వారా లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా చిన్న చిన్న వివాదాలు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు కుటుంబ సమస్యలు వంటి అనేక అంశాలను సులభంగా పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు. దీని ద్వారా ప్రజలు కోర్టుల చుట్టూ తిరిగే ఇబ్బందులు తగ్గి, సమయం, వ్యయం రెండూ ఆదా అవుతాయని వివరించారు. లోక్ అదాలత్ అనేది శాంతియుత, రాజీ మార్గంలో జరిగే పరిష్కార ప్రక్రియ కావడంతో, ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ విధానం ద్వారా కోర్టు కేసులు త్వరగా ముగిసి, ప్రజల మధ్య మంచి వాతావరణం ఏర్పడుతుందని ఆమె ఆకాంక్షించారు. న్యాయం త్వరగా అందించడంలో లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తుందని, కావున పెండింగ్‌లో ఉన్నకేసుల పరిష్కారం కోసం ఈ అవకాశాన్ని ప్రజలు తప్పకుండా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేస్తూ,కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొని తమ సమస్యలకు శాంతియుత పరిష్కారం పొందాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# సుప్రీంకోర్టు తీర్పును పున:సమీక్షించాలి

### నందిపాటి మనోహర్

ఖమ్మం, మార్చ్ 25 విజన్ ఆంధ్ర)దళిత క్రైస్తవుల ఎస్సి హోదా ఉండదు అంటూ తాజాగా వెలువడించిన సుప్రీంకోర్టు తీర్పును పున:సమీక్షించాలని కేవిపిఎస్ జిల్లా కమిటీ పేర్కొన్నది ఈ మేరకు మంగళవారం కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శినందిపాటి మనోహర్ మీడియాతో మాట్లాడారు. ఈ తీర్పు పూర్తిగా రాజ్యాంగస్ఫూర్తికి అనుకూలంగా లేదన్నారు ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 మరియు ఆర్టికల్ 25లను నేరుగా ఉల్లంఘిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంపై కూడా న్యాయ స్థానాల ద్వారా మైనార్టీల పై కక్ష తీర్చుకుంటుందని చెప్పారు ఆర్టికల్ 15 ప్రకారం మతం, కులం ఆధారంగా వివక్ష చూపరాదని రాజ్యాంగం స్పష్టంగా చెబుతోంది. అలాగే ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను హామీ ఇస్తుందన్నారు ఈ నేపథ్యంలో, ఒక వ్యక్తి మత మార్పిడి చేసుకున్న కారణంగా అతనికి లభించే సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరిస్తుందన్నారు మత స్వేచ్ఛను ఆధ్యాత్మికం అయితే కులం సామాజిక సమస్య అన్నారు కుల హక్కులతో అనుసంధానం చేయడం సరైన పద్ధతి కాదని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఈ తీర్పుపై పునర్విచారణ కోరుతూ సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల హక్కులను కాపాడటం కేంద్ర ప్రభుత్వ బాధ్యతఅన్నారు కేంద్రం మౌనం వహించకూడదని క్రైస్తవం, ఇస్లాం లేదా బౌద్ధం వంటి మతాలకు మారినప్పటికీ, షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు సామాజికంగ ఎదుర్కొనే కుల వివక్ష పూర్తిగా తగ్గిపోలేదని ఆయన గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన కారంచేడు, చుండూరు ఘటనలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, మత మార్పిడి జరిగినా కుల ఆధారిత హింస ఇంకా కొనసాగుతూనే ఉందని తెలిపారు. సుప్రీంకోర్టు ఈ తీర్పు ను పున:సమీ క్షించాలని కేంద్రం రివ్యూ పిటీషన్ వేయాలని కేవిపి ఎస్ కోరింది ఇది దేశంలో ఉన్న కఠిన సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ తీర్పు వల్ల క్రైస్తవం లేదా ఇస్లాం మతాలను అనుసరించే లక్షలాది అణగారిన పౌరులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఎస్‌సి/ఎస్‌టి అట్రాసిటీస్ చట్టం కింద లభించే రక్షణలు వారికి అందకపోవడం, వారి భద్రతపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని చెప్పారు ఇక ఈ సమస్యపై సమగ్ర అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిటీ నివేదిక ఇంకా వెలువడకపోవడం సరికాదన్నారు . ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందని, ఇది ఒక పెద్ద స్థాయి కుట్రగా చేస్తుందన్నారు ఈ తీర్పు మత స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ విలువలపై ప్రభావం చూపే అంశంగా మారిందన్నారు అణగారిన వర్గాల హక్కులను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, అవసరమైతే న్యాయపరమైన మార్గాల్లో ఈ తీర్పును సవాలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా చర్యలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్




ఖమ్మం, మార్చి -25 ( విజన్ ఆంధ్ర)రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. పిఐసి అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా అందించే వివిధ రకాల రుణాలను వినియోగిస్తూ రైతులు ఎలా ఆర్థికంగా మంచి స్థితికి చేరుకోవచ్చు అనే అంశంపై అవగాహన కల్పించడం కీలకమని తెలిపారు. సాగు యాంత్రీకరణకు రుణాల పంపిణీ పెంచాలని, దీనివల్ల అధిక సంఖ్యలో పంట పండి రైతులకు లాభం చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. రైతులకు వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం, చేపల పెంపకం వంటి వివిధ వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా ఆదాయం సంపాదించుకోవడంపై సహకార సంఘాలు ప్రోత్సహించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రైతులకు సంబంధించి వివరాల నమోదులో పొరపాట్లు జరగడం వల్ల రైతులకు నష్టం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ తెలిపారు. సహకార సంఘాలలో రైతుల వివరాలు నమోదు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల వివరాల నమోదులో జరిగిన పొరపాట్లను 15 రోజులలో సవరించాలని లేని పక్షంలో చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు మంజూరు చేసిన రుణాల రికవరీ పై వ్యవసాయ సహకార సంఘాలు దృష్టి సారించాలని, రైతులు స్వచ్ఛందంగా రుణాల చెల్లింపులు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు ఉత్పత్తులు తయారు చేసే స్థాయికి చేరుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. రైతులు బలోపేతం కావడం వల్ల మన సహకార సంఘాలు బలోపేతం అవుతాయని, లాభసాటిగా వ్యవసాయం మారుతుందని అన్నారు. అంతకుముందు కలెక్టర్, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డిసెంబర్, 2025క్వార్టర్ అంతానికి సాధించిన ప్రగతి, వివిధ అంశాలలో బ్యాంక్ పురోగతి పై అధికారులతో సమీక్షించారు. పిఎసిఎస్ ల బలోపేతం, రైతుల సంక్షేమం దిశగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# బ్యాంకర్లు ప్రభుత్వ పథకాల గ్రౌండింగ్ లక్ష్యాలను పూర్తి చేయాలి

### కలెక్టర్ : బి. చంద్రశేఖర్




ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో,మార్చ్25,(విజన్ ఆంధ్ర)ఈ ఆర్థిక సంవత్సరం ముగింపుదశలో ఉన్నందున బ్యాంకుల అనుసంధానంతో అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రాధామ్య పథకాల తో పాటు,అన్ని పథకాల గ్రౌండింగ్ లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. బుధవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సెప్టెంబర్,డిసెంబర్ 2025 త్రైమాసిక లక్ష్యాల సాధనపై బ్యాంకుల నియంత్రణ అధికారులు,జిల్లా అధికారులతో సమీక్షించారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాలలోని ప్రజల అభివృద్ధికై ప్రభుత్వం పలు పథకాలను బ్యాంకుల సహకారంతో అమలు చేస్తున్నదని,ప్రత్యేకించి వ్యవసాయ రుణాలు,చిన్న మధ్యతరగతి ఔత్సాహిక వేత్తలకు ఇచ్చే రుణాలు,టర్మ్ లోన్లు,డి ఆర్ డి ఏ,మెప్మా,ఎస్సి, ఎస్టీ,బీసీ కార్పొరేషన్ల ద్వారా అందించే తదితర రుణాల గ్రౌండింగ్ విషయంలో నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిచేయాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని,పై అన్ని అంశాలపై బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు వాటిని సాధించాలని కోరారు. గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ ద్వారా వివిధ రంగాలలో ఇస్తున్న శిక్షణలో భాగంగా చిరు వ్యాపారాలు నిర్వహించుకునే అతి పేదవారు రుణాల కోసం చేసుకున్న దరఖాస్తులను బ్యాంకర్లు పెద్ద మనసుతో జాప్యం చేయకుండా మంజూరు చేయాలని కోరారు. అలాగే ఆర్ సెటీ సంస్థ శిక్షణ సమయంలోనే శిక్షణ పొందుతున్న వారికి లోన్ కు ఎలా దరఖాస్తు చేసుకోవాలో,ఎలాంటి బ్యాంకులను సంప్రదించాలో తెలియజేయాలని ఆర్ సెటి డైరెక్టర్ ను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం లో మిగిలిపోయిన వ్యవసాయ రుణాలతో పాటు,ప్రాధాన్యత రంగాలైన గృహ నిర్మాణం,విద్య రుణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ కోరారు. చిన్న,మధ్య తరహా ఔత్సాహిక వ్యాపారవేత్తలకు ఇచ్చే రుణాల విషయంలో అన్ని బ్యాంకులు వారి లక్ష్యాల సాధనను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని,నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లాంటి బ్యాంకులు విద్యా రుణాలపై దృష్టి సారించాలని,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా అమలు చేసే బ్యాంకు లింకేజీ, మెప్మా,సెర్ప్,ఎస్సీ,ఎస్టీ,బీసీ తదితర కార్పొరేషన్ల ద్వారా అమలు చేసే పథకాలపై కూడా బ్యాంకర్లు ఈ నెల 30 లోపు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా బ్యాంకుల సహకారంతో జారీ చేసే కిసాన్ క్రెడిట్ కార్డులకు ప్రాధాన్యత ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. వివిధ రుణాల గ్రౌండింగ్ పై ఆయా బ్యాంకులవారీగా జిల్లా కలెక్టర్ కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు వారి శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల యూనిట్ల గ్రౌండింగ్,పెండింగ్,సమస్యలపై జిల్లా కలెక్టర్ తో పాటు,బ్యాంకర్ల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నాబార్డ్ ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 16,861కోట్ల రూపాయల తో రూపొందించిన"సామర్థ్య ఆధారిత రుణ ప్రణాళిక" (పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2026-27) ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఆర్బిఐ ఎల్డిఓ గోమతి,నాబార్డ్ డిడిఎమ్ వినయ్,నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈఓ శంకర్ రావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు,బ్యాంకుల నియంత్రణ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# విద్యార్థికి చేయూతని అందించిన ఉపాధ్యాయులు



నారాయణపేట ప్రతినిధి మార్చ్ 25 (విజన్ ఆంధ్ర) మద్దూరు మండల కేంద్రంలోని గీతాంజలి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి ప్రసన్నకు చేయూతని అందించారు తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ప్రసన్నకు ఆరోగ్యం క్షీణించడంతో పాఠశాల ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని ఆర్థిక పరిస్థితిని గమనించి తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి చేయూతని అందించాలనే సదుద్దేశంతో ఆ విద్యార్థి ఆరోగ్య ఖర్చులకోసం ఉపాధ్యాయులు తమ జీవితంలో నుండి సొంత ఖర్చులను ఆ విద్యార్థి తల్లిదండ్రులకు అందించారు దీంతో ఆ విద్యార్థి ప్రసన్న తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు మీ రుణం ఎలా తీర్చుకోవాలో మాకు అర్థం కావడం లేదని కన్నీళ్లు పెట్టుకొని వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్

## ఇంధన కొరత ఉందనేది కేవలం తప్పుడు వార్త


TELANGANA PETROLEUM DEALERS ASSOCIATION

PRESS NOTE

జగిత్యాల మార్చి 25 (విజన్ ఆంధ్ర ) ప్రస్తుతం HPCL, IOCL, BPCL వంటి కంపెనీల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయి. సరఫరా గొలుసు (Supply chain) ఎక్కడా ఆగలేదు. భయం వల్ల ప్రజలు ఒక్కసారిగా కొనుగోలు చేయడం వల్ల సాధారణం కంటే 2.5 నుండి 3 రెట్లు విక్రయాలు పెరిగాయి. దీనివల్ల కొన్ని బంకుల్లో తాత్కాలికంగా స్టాక్ అయిపోవచ్చు, కానీ అది కొరత కాదు. పెట్రోల్ లేదా డీజిల్‌ను డబ్బాల్లో, క్యాన్లలో నింపి నిల్వ చేయడం,రాజుూా నిబంధనలకు విరుద్ధం. ఇది చాలా ప్రమాదకరం మరియు అగ్ని ప్రమాదాలకు దారి తీయవచ్చు. ప్రజలు తమకు అవసరమైనంత మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని, అనవసరంగా నిల్వ చేయవద్దని అసోసియేషన్ కోరింది.

**తెలంగాణ ప్రభుత్వం**
**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము**
**(భూసేకరణ)**
**నాగర్‌కర్నూల్ జిల్లా**

(భూసేకరణ,పునరావాస,పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19 (1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

Gaz.No. 47/2026
No.G2/771/2025 తేది: 18-02-2026

ఫారం-VII
( డిక్లరేషన్ రూఢీ ప్రకటన)

నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలంలోని బుద్ధసముద్రము గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.1.12 1/2 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-42 (MINOR-ML3) నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 1.12 1/2 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్-42 (MINOR-ML3) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామం:బుద్ధసముద్రము మండలం: తిమ్మాజిపేట జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర.సం. | సర్వే నెం/ ఎస్.డి నెం | పట్టా/ ఇనాం etc, | భూవర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుంటలు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 253 | పట్టా | మెట్ట | 0.381/2 | గాదె కస్పారెడ్డి తండ్రి శౌరెడ్డి (0.08) గాదె మర్రెడ్డి తండ్రి శౌరెడ్డి (0.09) గాదె థామస్ రెడ్డి తండ్రి మర్రెడ్డి (0.211/2) గాదె ఆరోగ్యమ్మ భర్త కస్పారెడ్డి గాదె చిన్నమ్మ భర్త మర్రెడ్డి | 254 | 252 | 255 | 251 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 254 | పట్టా | మెట్ట | 0.14 | గాదె ప్రభాకర్ రెడ్డి జోజిరెడ్డి (0.14) కుమ్మరి సత్యం తండ్రి నర్సింహులు కుమ్మరి సత్యనారాయణ తండ్రి గాలెన్న కుమ్మరి మహేష్ తండ్రి నర్సింహులు కుమ్మరి రాములు తండ్రి నర్సయ్య బొడ్డుపల్లి రవిందర్ తండ్రి రాములు యర్వ ప్రకాష్ రెడ్డి తండ్రి రాయపురెడ్డి యర్వ జ్యోతి ఇన్నారెడ్డి గాదె ఇన్నారెడ్డి తండ్రి పాపిరెడ్డి జోసఫ్‌రెడ్డి తండ్రి జ్వానిష్ రెడ్డి కుమ్మరి దేశంత భర్త నారాయణ | VB | 255 | VB | 251 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 1.12 1/2 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించి నటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/-
స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే)
యూనిట్ -1
యం.జి.ఎల్.ఐ.యస్.పి.,
నాగర్ కర్నూల్

సం/-
అదనపు కలెక్టర్
నాగర్ కర్నూల్

సం/-
జిల్లా కలెక్టర్
నాగర్ కర్నూల్

DIPR RO No.1330 /LA/PP/Advt/PUB/2025-26, తేది 25- 03 -2026

## పుస్తకాలతో ప్రజా సేవఆకునూరి సుప్రియ ఆధ్వర్యంలో గ్రంథాలయానికి విరాళం



కొత్తగూడెం బ్యూరో మార్చి 26(విజన్ ఆంధ్ర) ప్రజా పాలనప్రగతి పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం కొత్తగూడెం జిల్లా గ్రంథాలయంలో "గ్రంథాలయ పండుగ" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ ఆదేశాల మేరకు జిల్లా లైబ్రరీ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ ముఖ్యంగా పాల్గొని గ్రంథాలయ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు, నిరుద్యోగులకు గ్రంథాలయాలు అందిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాంపిటీటివ్ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు మరియు సాహిత్య పుస్తకాలను గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఎస్పీ ఆదినారాయణ, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.

## హరేరామ హరేకృష్ణ రూ 5 భోజనానికి నీడ కరువు

-- ఎండలోనే కొనసాగుతున్న వైనం

-- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

-- గత కొంత కాలంగా

### కార్యక్రమంపై టెంట్ రాజకీయం

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 25 విజన్ ఆంధ్ర మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదల ఆకలి తీర్చేందుకు నిర్వహిస్తున్న ఐదు రూపాయల అన్న కేంద్రానికి కనిస సదుపాయాలు లేక ఐదు రూపాయలకు అన్నం పెట్టే కార్మికులు ఆకలి తీర్చుకోనే సాధారణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కార్యక్రమం ఎండలకు వానలకు కనీస నీడ లేకపోవడంతో నిర్వాహకులు అవస్థలు పడుతున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పనుల మీద వచ్చే ప్రజలు డబ్బులు వెచ్చించి ఆకలి తీర్చుకోలేని ప్రజలకు హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఐదు రూపాయల భోజన కార్యక్రమాన్ని వినియోగించుకుని ఆకలి తీర్చుకుంటున్నారు. ఈ కార్యక్రమం అందరిని ఆకర్షించి మన్ననలు పొందినప్పటికీ కనీస సౌకర్యాలు కల్పించకపోవడం గమన్హారం. ఈ కార్యక్రమం మహబూబ్నగర్ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా కూడలిలో నిర్వహిస్తున్నారు. ఆకలితో అలమటించేవారు ఐదు రూపాయలు చెల్లించి ఆకలి తీర్చుకుంటున్నారు. ఇది పాత కలెక్టరేట్ దగ్గర ఉన్న ప్లాట్ ఫారం పై ఉండటం ప్రయాణికులకు ఆకలితో అలమటిస్తున్న వారికి ఆకలి తీర్చే కేంద్రంగా మారింది. రెండేళ్లుగా ఎండకు ఎండుతూ వానకు నానుతున్న అన్నారతులకు అన్నం పెట్టే ఐదు రూపాయల భోజన కార్యక్రమానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తాత్కాలికంగా టెంట్



ఏర్పాటు చేశారు. ఈ టెంట్ పాతగా మారి చిరిగిపోయింది. టెంట్ విషయం జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలు టెంట్ విషయంలో దుమ్మెత్తి పోస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓ నాయకుడు కొత్త టెంట్ పంపించడంతో రాజకీయం మొదలైంది. చినిగిన టెంట్ ను తీసివేసి కొత్త టెంట్ ను వేయకుండా అక్కడే వారం రోజులుగా పక్కన పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి టెంటు వద్దకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వెంటనే స్పందించి తానే వేయిస్తానని చెప్పారు . మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఐదు రూపాయల అన్న విక్రయ కేంద్రం సందర్శించి చినిగిపోయిన టెంట్ ప్రాంతంలో అధికారులు షెడ్డు నిర్మాణం చేయకపోతే టిఆర్ఎస్ కార్యకర్తల సహకారంతో షెడ్డు ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ అంశంపై సోషల్ మీడియాలో చర్చనీయాంశం అయింది. ఇప్పటికైన ఐదు రూపాయల భోజన కార్యక్రమానికి శ్యాస్వత షెడ్ సమకూర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓటర్ నమోదు కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 25ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు త్వరగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే. హేమావతి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకుసూచించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం పై చర్చించి తగు సూచనలు చేశారు. ఓటరునమోదుపరిక్రియలో బూత్ లెవెల్ అధికారులు మరియు బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. ప్రత్యేక ఓటర్ నమోదు ప్రక్రియ త్వరలో ప్రారంభం కానున్నందున ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతంగా జరగాలంటే తప్పనిసరిగా రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు, ఎన్నికల బూత్ లెవెల్ అధికారులతో కలిసి ఇంటింటికివెళ్లిపరిశీలించవలసి ఉంటుందని 2002 ఓటర్ జాబితా మరియు 2025ఓటర్జాబితాసరిపోల్చుకొని ఓటర్ జాబితాలో తీసివేతలు మరియు కొత్త ఓటర్ నమోదు కు సంబంధించిన ప్రక్రియ వేగవంతం చేయవలసి ఉన్నందున ఆయా రాజకీయ పార్టీలు త్వరగా బూతు లెవల్ ఏజెంట్లనునియమించుకోవాలని అన్నారు. అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధుల అభ్యర్థన మేరకు బూత్ లెవెల్ ఏజెంట్లకు, బూత్ లెవల్ అధికారులకు శాసనసభ నియోజకవర్గాల వారీగా ప్రత్యేక ఓటర్ నమోదుపైశిక్షణకార్యక్రమంనిర్వహించడంజ రుగుతుందనితెలిపారు. కార్యక్రమం లోరాజకీయ పార్టీల ప్రతినిధులు బిఆర్ఎస్ మోహన్ లాల్, బిజెపి భైరీ శంకర్, కాంగ్రెస్ అనిల్కుమార్, ఎఐఎంఐఎం మునీర్, కలెక్టరేట్ ఎలక్షన్స్ సూపరింటిండెంట్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పీడత పేద ప్రజల అభ్యున్నతికి కృషిచేసిన విప్లవ యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 25 ( విజన్ ఆంధ్ర ) : పీడత పేద ప్రజల అభ్యున్నతికి కృషిచేసిన విప్లవ యోధుడు, వీరోచిత విప్లవ పోరాటాలని మలుపు తిప్పిన సిపిఐ సీనియర్ నాయకులు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అని, నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేస్తూ తుది శ్వాస విడిచే వరకు నిలబడ్డ మహోన్నత వ్యక్తి అని, వారి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై విస్తృత పోరాటాలు సాగిస్తామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అన్నారు. బుధవారం హనుమకొండ మండలంలోని గుండ్ల సింగారం గ్రామంలోని సురవరం సుధాకర్ రెడ్డి కాలనీలో సిపిఐ హనుమకొండ మండల సమితి అధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి 84వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి మరియు నాయకులు సురవరం గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి మాట్లాడుతూ 1942లో మహబూబ్ నగర్ జిల్లా కొండ్రావుపల్లిలో జన్మించిన సుధాకర్ రెడ్డి గారు 1960 వచ్చేసరికి ఎఐఎస్ఎఫ్ విద్యార్థినేతగా ఎదిగి 1966 లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్ఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, 1972లో అఖిల భారత యువజన సంఘం(ఎఐవైఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, అనేక ప్రజా పోరాటాలో ప్రత్యక్షంగా పాల్గొన్న



గొప్ప విప్లవ కారుడని, 2007 నుండి జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ 2012 నుండి 2019 వరకు సిపిఐ మూడు పర్యాయాలు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని, రాజకీయాలలో అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్న నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణకు మారుపేరుగా పార్టీలో అంచలంచలుగా ఎదిగినారని, వక్తగా మార్క్సిస్ట్ సిద్ధాంతకర్తగా ఎదిగిన నేత అని తెలిపారు. 1998లో 2004లో నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చి నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా కృషి చేసి ఉత్తమ పార్లమెంట్ పార్లమెంటరియన్ గా పేరు తెచ్చుకొని అనేక కమిటీలలో బాధ్యతలు నిర్వహించిన గొప్ప మేధావి అని కొనియాడారు. తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని చెప్పారు. ఆయనకున్న ఆస్తులను ప్రజలకు ధారా దత్తం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్దతగల నేతని తెలిపారు. ప్రపంచ కార్మిక నాయకుడిగా పనిచేస్తూ ప్రపంచవ్యాప్తంగా ఆలోచిస్తూ స్థానికంగా ఉద్యమించండి అని ఉద్బోదించిన విప్లవోద్యమ నేత అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ ఆయన చూపిన మార్గాన ముందుకు సాగాలని, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించడమే సుధాకర్ రెడ్డి గారికి ఘనమైన నివాళులు అర్పించిన వాళ్ళమవుతామని, వారి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై విస్తృత పోరాటాలు సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, గ్రామ పెద్దలు గాదె రాజయ్య, కట్కూరి కృష్ణ, నాయకులు పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, మామునూరి దామోదర్, పూజారి నరేందర్, తాటికంటి మమత, తాటికొండ ప్రశాంత్, బొమ్మకంటి మహేష్, రాయబారపు రాణేష్, కాలనీ వాసులు తోట రామారావు, రాయబారపు కిషన్, భూక్యా సురేష్, ఐదులపురం గాయత్రి, గాండ్ల కవిత, సాలేంద్ర భాగ్యలక్ష్మి, నర్సమ్మ, సరోజన, శ్యామల రాణి, యు. రమ్య, బి. సుమలత, బి. రమా, ఎం. శిరీష, ఎం కవిత, వి. సుమలత, దామెర సరిత, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు నష్టం కలిగించే చట్టం రద్దు చేయాలి



ఊట్కూర్, మార్చి 25 ( విజన్ ఆంధ్ర) విశ్రాంత ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించే చట్టం వెంటనే రద్దు చేయాలని ఊట్కూర్ మండల ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు చౌదరి చందూలాల్, అధ్యక్షులు శంకరయ్య, ఉపాధ్యక్షులు కుర్వ గోవిందప్ప డిమాండ్ చేశారు. బుధవారం ఊట్కూర్ తాసిల్దార్ కార్యాలయం వద్ద విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 2020 –25 చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం వల్ల విశ్రాంత ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ చింత రవికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కే శంకర్, సభ్యులు కనకప్ప ఆర్య, చందులాల్, ఎల్కోటి జనార్దన్ రెడ్డి, రమేష్, వీరేష్ లింగం, రంగాముని, పి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి

### – జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 25 విజన్ ఆంధ్ర జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ద్వారాగ్రామీణ ప్రాంతాల్లోని చిన్న రైతులు, చిన్న వ్యాపారులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సులభంగా రుణాలు అందేలా బ్యాంకు అధికారులు కృషి చేయాలని సూచించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ మహబూబ్ నగర్ సర్వ సభ్య సమావేశం బుధవారం ప్రధాన కార్యాలయంలో బ్యాంకు పర్సన్ ఇంచార్జ్ బ్యాంక్ అధ్యక్షులు,జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధ్యక్షతన నిర్వహించారుఈ సందర్భంగా డీసీసీబీ ఇన్చార్జ్ సీఈఓ సి. రవికాంత్ రెడ్డి గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు నిర్వహించిన లావాదేవీలు, రుణాలు, డిపాజిట్లు, లోన్ రికవరీ, డిఫాల్టర్ల వివరాలను సభ్యులకు వివరించారు. అలాగే బ్యాంకు పరిపాలన నివేదికతో పాటు ఆర్థిక ఫలితాలను కూడా సభ్యులకు ఈ సందర్భంగా కలెక్టర్,బ్యాంక్ పర్సన్ ఇంచార్జి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ మార్చి 25 వ తేదీ నాటికి బ్యాంకు యొక్క డిపాజిట్లు దాదాపుగా 489 కోట్లకు చేరుకున్నాయని, నేటి వరకు బ్యాంకు ద్వారా: 753 కోట్ల స్వల్పకాలిక వ్యవసాయ రుణాలు, 1393 కోట్ల దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలు, వ్యవసాయేతర రుణాల ద్వారా వివిధ ప్రయోజనాలకు గాను రైతులకు , వినియోగదారులకు అందించినట్లు తెలిపారు అదేవిధంగా రుణ వసూళ్లలోనూ ప్రగతిని కనబరుస్తూ నిరర్థక ఆస్తులను 2.86 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. =దీ× వారి అనుమతితో త్వరలోనే బ్యాంకు వినియోగదారులందరికీ యూపీఐ సేవలు మరియు 14 నూతన బ్రాంచ్ సేవలను అందుబాటులోకి



రానున్నాయని తెలిపారు. అలాగే సొసైటీలలో ఉన్నతీ మొండి బాకాయిలు మరియు ఇంబాలెన్స్ (అసమతుల్యత) పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 31 మార్చి 2026 నాటికి ₹2500 కోట్ల బిజినెస్ టర్నోవర్ లక్ష్యంగా నిర్ణయించుకొని ముందుకు సాగుతున్నామని, అందులో భాగంగా 23.03.2026 నాటికి ₹2400 కోట్ల టర్నోవర్ సాధించినట్లు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. "సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతులు, చిన్న వ్యాపారులకు రుణాలు అందించడం ద్వారా మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకు పథకాలు, రుణాలపై అవగాహన లేని ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించి చైతన్యం కల్పించాలని అన్నారు. రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లింపులు చేసి పునరుద్ధరణలు పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, పాడి పరిశ్రమ నిర్వహిస్తున్న వారికి కూడా రుణాలు విస్తరించాలని, వీరు మంచి రీపేమెంట్ సామర్థ్యం కలిగిన వర్గమని పేర్కొన్నారు. అలాగే డిపాజిటర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని వర్గాలకు రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రుణాల రికవరీ, వడ్డీ చెల్లింపుల సమస్యలు ఉన్నచోట అధికారులు స్వయంగా గ్రామాలకు వెళ్లి సమస్యల కారణాలు తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీసీసీబీకి ఎన్నికైన పాలక మండలి లేకపోవడంతో నియమించబడ్డ సబ్బులు, అధికారులు ఆర్బీఐ, నాబార్డ్ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఎలాంటి కొత్త నిర్ణయాలు తీసుకోరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యమైన నిర్ణయాల విషయంలో ముందుగా తనను సంప్రదించాలని సూచించారు. సాధారణ బ్యాంకింగ్ కార్యకలాపాలు యథావిధిగా కొనసాగించవచ్చని తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లను అధిగమించి ఆర్బీఐ నిబంధనల ప్రకారమే పని చేయాలని అధికారులకు సూచించారు. బ్యాంకు కార్యకలాపాల్లో పారదర్శకత, సమర్థత పెంపు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, సభ్యుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సమర్పించారు తొలుత 5 గురు సభ్యుల మేనేజ్ మెంట్ కమిటీ సమావేశం లోబ్యాంకు పాలసీలు, బ్యాంకు పనితీరు, ఆర్థిక పరిస్థితులు, ఆర్బీఐ, నాబార్డ్ మార్గదర్శకాలు, ఇతర చట్టబద్ధ నిబంధనలు, సభ్యులకు అందిస్తున్న సేవలు మరియు భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో ణజజదీ బ్యాంకు సి. ఈ. ఓ రవికాంత్ రెడ్డి, తెలంగాణ కోఆపరేటివ్ ఎపెక్స్ బ్యాంకు డి. జి. యం బి. బాలు, నాబార్డ్ డి. డి. యం షణ్ముఖ చారి, డి. సి. ఓ కృష్ణ, బ్యాంకు అధికారులు, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పీఐసీ ఆడిటర్లు, సీనియర్ ఇన్స్పెక్టర్లు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెన్షన్ వ్యాలిడేషన్ చట్టం రద్దు చేయాలి



సూర్యాపేట మార్చి 25:(విజన్ ఆంధ్ర)కేంద్రం పెన్షనర్లకు తీవ్ర నష్టాన్ని కలిగించే పెన్షన్ వ్యాలిడేషన్ చట్టం 2025ను తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దండ శ్యాంసుందర్ రెడ్డి కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన చేపట్టి అనంతరం ఏవో సుదర్శన్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ చట్టం వలన 2026 ముందు రిటైర్డ్ అయిన పెన్షనర్స్ కి ఎటువంటి ఆర్థిక ప్రయోజనాలు ఉండవని, డిఏ లు పిఆర్సి లాంటివి ఉండవన్నారు. వ్యాలిడేషన్ చట్టంమును రద్దు చేయాలని భారత ప్రధాని నరేంద్ర మోడీకి, జిల్లా కలెక్టర్ తరపున సూర్యాపేట జిల్లా అడ్మినిస్ట్రేట్ అధికారి సుదర్శన్ రెడ్డికి ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఆర్ఇఏ జిల్లా గౌరవ అధ్యక్షుడు కొండేటి రవీందర్ రెడ్డి, జిల్లా కోశాదికారి ఎస్ఏ హామీద్ ఖాన్, కె. రంగా రెడ్డి, ఆర్. నిర్మల ,మండల అధ్యక్షులు సుధ గాని నాగేశ్వర్ రావు,కార్యదర్శి శనగలయాదగిరి, ఎస్. సుధాకర్ బి వీరయ్య,కె సురేందర్ రెడ్డి,మేరి నిర్మల,రఘురాం,జి లింగయ్య ,జాను సుందర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మైనంపల్లి హనుమంతరావుకు శ్రీ సీతారాముల కల్యాణానికి ఆహ్వాన పత్రిక అందజేత

మల్కాజిగిరి, మార్చి 25, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి లో శుక్రవారం జరగబోయే శ్రీ సీతారాముల కల్యాణానికి హజరు కావాలని అభయాంజనేయస్వామి సేవా సమితి సభ్యులు కోరారు. బుధవారం మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు ను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జితేందర్ నాథ్, కాంగ్రెస్ నాయకులు ఆర్ కె శ్రీనివాస్,అభయాంజనేయస్వామి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు



## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి




సూర్యాపేట మార్చి 25:(విజన్ ఆంధ్ర)విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం రవి మహల్ ఫంక్షన్ హాల్ లో స్పందన డిగ్రీ కళాశాల వార్షికోత్సవ సందర్భంగా వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు, పౌరులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని తెలిపారు. యువత జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి కష్టపడి చదవాలని, తల్లిదండ్రులు గురువుల మాటలు వింటూ వారి బాటలో పయనిస్తూ తమ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలన్నారు. డ్రగ్స్ మత్తులో యువశక్తి నిర్వీర్యం అవుతంది అన్నారు. ప్రతి స్కూల్, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలియజేయవద్దన్నారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం కి సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ టీకుల్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ సైదారావు, చైర్మన్ వాసుదేవరావు, శర్మ, వేణు, వివిధ కాలేజీల కరస్పాండెంట్స్ వెంకటరెడ్డి, మాధవరెడ్డి, సత్యంబాబు, భగవాన్ రెడ్డి, బాలగౌడ్, సోమిరెడ్డి, లక్ష్మయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పరశురాం, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కోర్ట్ లో గవర్నమెంట్ ప్లీడర్ ఛాంబర్ ప్రారంభం



మల్కాజిగిరి, మార్చి 25, (విజన్ ఆంధ్ర): కుషాయిగూడలో గల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు లో గవర్నమెంట్ ప్లీడర్ ఛాంబర్ ను బుధవారం ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వి. బాల భాస్కర్ రావుతో కలిసి, జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జడ్జి గవర్నమెంట్ ప్లీడర్ కె. రాంచందర్ రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి అమరావతి, నాల్గవ ఎడిజె డి. కిరణ్ కుమార్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటి సెక్రటరీ రవీందర్, ఫస్ట్ జూనియర్ సివిల్ జడ్జి రాజు, సెకండ్ జెసిజె ప్రశాంతి, మూడవ జెసిజె సరళారేఖ, సీనియర్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బాపిరెడ్డి, జూనియర్ ఎజిపి సునితారాజ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, యాక్టింగ్ ప్రెసిడెంట్ సంజయ్, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కోదండ రామచంద్ర మూర్తి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ





శేరిలింగంపల్లి మార్చి 25 (విజన్ ఆంధ్ర): మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కోదండ రామచంద్రమూర్తి వారి దివ్య విగ్రహ ప్రతిష్ట మహోత్సవము కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అయ్యప్ప సొసైటీ వాసులు మధుసూదన్ రెడ్డి, ఖం రావు,వాసు, పరమేశ్వర్, కాలనీ వాసులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## నిజామాబాదు జిల్లాలో పెట్రోల్ , డీజిల్ కొరత లేదు ఎలాంటి వదంతులను నమ్మవద్దు

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య




నిజామాబాద్ మార్చ్25:( విజన్ ఆంధ్ర)జిల్లాలో పెట్రోల్ , డీజిల్ కొరత లేదనీ, నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురవుతూ , ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపించుకోవడం వల్ల అనవసర రద్దీ, అంతరాయం ఏర్పడుతున్నదని తెలిపారు.జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని , సరఫరా కూడా నిరంతరంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని, ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని సూచించారు. అలా చేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలుగుతుందని తెలిపారు.సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని, సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని ,పోలీస్ కమీషనర్ విజ్ఞప్తి చేశారు.జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని , వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు చేపడితే , సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని , సిపి పి సాయి చైతన్య హెచ్చరించారు.

## ఇంద్రవెల్లి ఏకలవ్య మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఇంద్రవెల్లి,మార్చి 25,( విజన్ ఆంధ్ర) విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఇంద్రవెల్లి మండలంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులు, విద్యార్థుల హాజరు పట్టిక, భోజన మెనూ ఆయన పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం వసతి గృహంలో పలువురు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న భోజన నాణ్యతను, వసతి గృహంలోని సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఇంగ్లీష్ భాషా, సబ్జెక్టుపై నైపుణ్యం పెంచుకోవాలని సూచించి, వారిని పలు ప్రశ్నలు అడిగి సమాధానాలను రాబట్టారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, పారిశుధ్యం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాల ఆవరణ లోని వాకింగ్ మరమ్మతులు చేపట్టి త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

అంతకుముందు పాఠశాలలోని వంట గది, సరుకు నిల్వల గది, భోజన శాల, వసతి గృహాలను పరిశీలించారు. పాఠశాల లో అవసరమైన స్పోర్ట్స్ షూస్, గ్రీజర్స్, ఇతర సౌకర్యాలు, వసతులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలి ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ రేఖ రాణి, డిఈ శివ ప్రసాద్, పిఈటి సరిత, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్,డీజిల్ కొరత లేదు

## -రాష్ట్ర ప్రజలకు మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్బోధ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మార్చ్ 25రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్,ఎల్.పి.జి కొరత ఉత్పన్నమయ్యేప్రసక్తేలేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రధానంగా హైదరాబాద్ లో డీజిల్,పెట్రోల్ బంక్ ల వద్ద పెద్ద ఎత్తున ఉన్న క్యూలను చూసిపెట్రోల్,డీజిల్,ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఇంధన వనరులతో పాటు ఎల్.పి.జి కొరత అంటూ వస్తున్న వదంతులతో ప్రజాలేవరు గందరగోళంలో పడొద్దనిఆయనఉద్బోధించారు.ఈ మేరకు రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తోకలసి ఆయనమీడియాతోముచ్చటించారు.రానున్న మూడు నెలలకుసరిపడానిల్వలుఉన్నాయని జరుగుతున్న వదంతులతో ఏ ఒక్కరూ అయోమయంలో పడొద్దని ఆయన ఉద్బోధించారు.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్లిమిటెడ్,భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ తో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీలు ఇంధన సరఫరాలను గణనీయంగా పెంచాయని ఆయన పేర్కొన్నారు.డిమాండ్ నీ మించిసరఫరాకొనసాగుతోందని,ఈ రోజు 17,246 కిలో లీటర్ల డిమాండ్



ఉండగా 17,898 కిలోలీటర్లసరఫరాజ రగడమేఇందుకునిదర్శనమన్నారు. అంటే 652 కిలో లీటర్ల అదనపు నిల్వ మిగిలిందన్నారు.దీనికి తోడు అదనంగా 16,000 కిలోలీటర్ల ఇంధనం నిల్వ ఉంచడంతో పాటు 1200 అదనపు ట్యాంకర్లను వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు.వినియోగదారులు గందర గోళంలో పడి పెద్ద ఎత్తున కొనుగోళ్లు చేయడంతొ రోజు వారి డిమాండ్ ఒక్కసారిగా 25% పెరిగినా రోజువారీ సరఫరాలో సగటున పోల్చిచూసినపుడు కుడా ఎక్కడా అంతరాయం కలుగ కుండా అదనంగా 22% అందుబాటులో ఇంధన వనరులు నిల్వలు ఉన్నాయని ఆయన తెలిపారు.అయితే కొన్ని పెట్రోలు బంక్ లకు నిర్ణిత సమయానికి ట్యంకర్లు చెరుకోక పోవడంతో ఆయా బంక్ లలో నో–స్టాక్ బోర్డులువెలుస్తున్నాయన్నారు.వాస్తవంగా మాత్రం ఎంత మాత్రం కొరత లేదని ఆయనపునరుద్ఘాటించారుఅయితే అదే సమయంలో షికార్లు చేస్తున్న పుకార్లను నమ్మి వినియోగదారులు కంటైనర్లలో,డబ్బాలలో పెట్రోల్, డీజిల్ ని తీసుకెళ్లడం పూర్తిగా చట్టవ్యతిరేకమైన చర్య అని అంతకుమించి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.పెట్రోలియం నిలువలు రానున్న 65 రోజులకుసరిపడాఉన్నాయని,సరఫరాలో ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకుండా ఉండేలా నిరంతరం కొనసాగేందుకు వీలుగా ా.+.జ లైన్ ను విస్తరించినట్లు ఆయన వెల్లడించారు.రాష్ట్ర రాజధానిలో 596 పెట్రోల్బంక్లు నిరంతరాయంగా పనిచేస్తున్నాయని,హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోఎక్కడకుడా కొరత లేదని,అహ్మదాబాద్,సూరత్,బెంగుళూరు,ధారవాడ ,బెల్గాం వంటి నగరాలలో కూడ ఇదే పరిస్థితిఉత్పన్నమయ్యాయన్నారు.ఎల్.పి.జి విషయంలో ఎటువంటి కొరత లేదని,కాకపోతే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంతమేర సమస్యఉన్నట్లుగుర్తించమన్నారు.ఇదే సందర్భంలో అక్రమంగా వినియోగిస్తున్న 2,952 కమర్షియల్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.పెట్రోల్,డీజిల్ గృహ వినియోగదారులకు అవసరమైన ఎల్.పి.జి సమృద్ధిగా అందుబాటులో ఉందని,ప్రజలేవరు అయోమయానికి గురి కావొద్దని,వదంతులను ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మొద్దని రాష్ట్ర ప్రజలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

# స్పెషల్ బ్రాంచ్ పనితీరు ప్రశంసనీయం

## జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలి

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : స్పెషల్ బ్రాంచ్ విభాగం జిల్లా పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని, క్షేత్రస్థాయిలో సిబ్బందికి అవసరమైన సమాచారాన్ని అందిస్తూ నేర నియంత్రణలో ముఖ్యమైన సహకారం అందిస్తోందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ అధికారులు మరియు సిబ్బందితో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి స్పెషల్ బ్రాంచ్ విభాగం పనితీరును ప్రశంసిస్తూ, మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. స్పెషల్ బ్రాంచ్ విభాగం జిల్లా భద్రతా వ్యవస్థలో కీలక స్థంభం స్పెషల్ బ్రాంచ్ అందిస్తున్న సమాచారంతో నేరాలను ముందుగానే అడ్డుకోవడం సాధ్యమవుతోంది.



ఇదే ఉత్సాహంతో మరింత క్రమశిక్షణతో, పారదర్శకతతో పని చేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలి. ప్రతి పని సమయానికి పూర్తి చేయడం ద్వారా పోలీసుశాఖపై ప్రజల నమ్మకం మరింత పెరుగుతుందని పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియ, ఉద్యోగ వెరిఫికేషన్లు, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ల జారీ, ఇతర విభాగాలకు సమన్వయంతో సహకారం అందించడం అన్ని అంశాల్లో స్పెషల్ బ్రాంచ్ పనితీరు ప్రశంసనీయమని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, ఎస్సై రామేశ్వర్ రెడ్డి మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షనర్స్ హక్కుల సాధనకై సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత...



ఆర్మూర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ సంఘ భవనం నుండి ర్యాలీగా వెళ్లి పెన్షనర్స్ హక్కుల సాధనకై సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఆర్మూర్ విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, కోశాధికారి నవజీవన్, గౌరవ అధ్యక్షులు రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి కరుణ సాగర్ రెడ్డి, రాఘవేందర్,స్టేట్ కౌన్సిలర్ పుష్పకర్ రావు,లు పాల్గొని వారు మాట్లాడుతూ 2026 జనవరి 1 కి ముందు తర్వాత పదవీ విరమణ పొందిన వారిని విభజిస్తూ ఈ విధంగా వర్గీకరణ చేయడం ద్వారా 7 వ వేతన సవరణ సంఘం ప్రయోజనాలను పరిమితం చేయాలనే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ పెన్షనర్స్ అందరూ నల్లబెడ్జులు ధరించి నిరసన తెలుపుతూ ఈ విధంగా విభజించి పాలించడం సరైన పద్ధతి కాదని ఒకే విధమైన సేవలు చేసిన ఉద్యోగుల మధ్య భేదభావాన్ని సృష్టించడం సరైన పద్ధతి కాదని మార్చ్ 25 ను నల్ల బ్యాడ్జీలు ధరించి బ్లాక్ డే గా పాటించామన్నారు. పెన్షనర్స్ కు వయసు పెరిగే కొద్దీ ఆరోగ్య సమస్యలు,వైద్య ఖర్చులు పెరుగుతాయని ఆ సమయంలో పింఛన్ మీదనే పూర్తిగా ఆధారపడి జీవించవలసి వస్తుందని,ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వాలిడిటీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే రానున్న కాలంలో ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ యు.సాయన్న, మోహన్ రావు,నర్సిములు,నర్సయ్య, గంగాధర్, కోటేశ్వర్,సుధాకర్,ముత్తెన్న,ఎంసి ఓబన్న, జింధం నరహరి,బ్రహ్మయ్య,రమేష్, సుదర్శన్,రామ్మూర్తి,సత్తయ్య, మల్కన్న,సదానంద్,దివాకర శర్మ,లింబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ లు రిలీజ్ చేయండి



– ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, వెల్ఫేర్ మినిస్టర్ ఆడ్లూరి లకు టీచర్ మీజ మల్క కొమరయ్య వినతి పత్రాలు

– బుధవారం అసెంబ్లీ లో డిప్యూటీ జవీ భట్టి విక్రమార్క, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ల ను కలిసిన మీజ మల్క కొమరయ్య

– ఎస్సీ (SC) / ఎస్టీ (ST) సంక్షేమ శాఖల పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ లు విడుదల చేయాలని వినతి

కేంద్రం వాటా వచ్చేసింది..?

– ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తన వాటా కింద

– 1. (SC Welfare) దళిత సంక్షేమ శాఖకు రూ.190 కోట్లు,

– 2. (ST Welfare) గిరిజన సంక్షేమ శాఖకు రూ. 205 కోట్లు విడుదలైన విషయాన్నీ ఈసందర్భంగా మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన మీజ మల్క కొమరయ్య వెంటనే రిలీజ్ చేయాలని వినతి

– రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే స్పందించి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ లలో తన వాటా నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి



– 2024–25 విద్యా సంవత్సరానికి గానూ రాష్ట్ర ప్రభుత్వం తన వాటా రిలీజ్ చేస్తే,అర్హులైన విద్యార్థులందరికీ లబ్ది

– ఈ పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్లే ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు సుమారు 600 మంది విద్యార్థులకు లబ్ది చేకూరనుండి

– ఈ బకాయిలు చెల్లిస్తే ఒక్కో విద్యార్థికి 25 లక్షల నుండి 80 లక్షల వరకు స్కాలర్‌షిప్ పొందే అవకాశం ఉందని వివరణ

– వెంటనే ప్రభుత్వ అధికారులను ఆదేశించి రాష్ట్ర వాటాగా చెల్లించాల్సిన నిధులు విడుదల చేసేలా చూడాలని వినతి సానుకుల స్పందన

– ఎమ్మెల్సీ కొమరయ్య గారి వినతి పై సానుకూలంగా స్పందించారు ఫైనాన్స్ మినిస్టర్ భట్టి, వెల్ఫేర్ మినిస్టర్ అడ్లూరి లక్ష్మణ్

– త్వరలోనే ఈ పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ విడుదల చేసేలా ఆదేశాలు ఇస్తామని భరోసా

## పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, మార్చి 25 : ( విజన్ ఆంధ్ర) పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇప్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. వేసవిలో ఆవులు , గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం లక్ష్యంగా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను కలెక్టర్ బుధవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. పాడి రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి టీకాలు వేసేందుకు వీలుగా ఏర్పాటు చేసిన మొబైల్ వాహనాన్ని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏ ఒక్క పశువు మిగిలిపోకుండా టీకాలు వేయాలన్నారు. గాలికుంటు వ్యాధి వల్ల పశువుల పాల దిగుబడి తగ్గడం, వంధ్యత్వం , బరువు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయని, టీకాలు వేయించడం ద్వారా రైతులు ఆర్థిక నష్టాలను నివారించడం, పశువుల దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు.పశువైద్య బృందాలు గ్రామాలను సందర్శించే సమయంలో రైతులు , పశువుల యజమానులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలను పొందాలి



సూర్యాపేట మార్చి 25:(విజన్ ఆంధ్ర)వినోగదారులకు నాణ్యమైన సేవలను అందించి వారి మన్ననలను పొందాలని ప్రముఖ రియల్ ఎస్టేట్ శంకరాచారి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ సమీపంలో శ్రీని మొబైల్ షాపును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలన్నారు.యువత ప్రైవేట్ రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్ నాయుడు, నిర్వాహకులు బి సురేష్, అజయ్, నరేష్, శ్రీకాంత్, మధు, వీరేష్, విజయ్, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మార్చి 25 (విజన్ ఆంధ్ర)జిల్లాలో ప్రాధాన్యత రంగ రుణాల లక్ష్య సాధనలో బ్యాంకులు ముందుండాలని, బ్యాంకుల సహకారంతోనే అర్హులైన వారంతా రుణాలను సద్వినియోగం చేసుకోగలుగుతారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా డిసిసి డిఎల్ఆర్సి కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన, ఇతర రుణ లక్ష్యాలపై బ్యాంకింగ్ పనితీరును సమీక్షిస్తూ, అన్ని బ్యాంకులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రుణాల మంజూరులో సమతుల్యత అవసరమని, బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న రుణాలు సద్వినియోగం అయ్యేలా పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. పీఎం ఈజీపి, ముద్ర, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కార్పొరేషన్, తదితర రుణాల లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఈనెల 31 లోగా పిఎంఎఫ్ఎంఈ లోన్స్ మంజూరు చేసి లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. ఆర్థిక అక్షరాస్యతపై గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఫైనాన్షియల్ లిటరసీ క్యాంపుల్లో పాల్గొనే వారి సంఖ్య తక్కువగా ఉ ందని, పెద్ద ఎత్తున పాల్గొనేలా అవగాహన కలిగించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సదుపాయాలను మరింత విస్తరించాలని సూచించారు. బ్యాంకింగ్ అవుట్లెట్స్, ఏటీఎంల సంఖ్యను జిల్లాలో ఇంకా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రుణాల విషయంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, రైతులకు సులభంగా రుణాలు అందేలా బ్యాంకులు చర్యలు



తీసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ గృహాల నిధుల నుండి బ్యాంకర్లు మానవతా దృక్పథంతో వ్యవహరించి రికవరీ చేయరాదని సూచించారు. పేద ప్రజలకు, మహిళా సంఘాలకు ఆర్థికంగా అభివృద్ధి పరిచే విధంగా అన్ని రంగాలలో బ్యాంకర్ల అధికారులు సమన్వయంతో పనిచేసి రుణాలు అందించాలన్నారు. అనంతరం నాబార్డ్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా వ్యవసాయ, అనుబంధ రంగాల రుణాల లక్ష్యాలపై, ఇతర అంశాలపై ముద్రించిన పిఎల్ పి (పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్) పుస్తకాలను కలెక్టర్ బ్యాంకర్లతో కలిసి విడుదల చేశారు. ఈ సమావేశంలో ఆర్బిఐ ప్రతినిధి లక్ష్మీ శ్రావ్య, నాబార్డ్ డీడీఎం మోహన్ రెడ్డి, ఎల్డిఎం శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల వివక్షకు వ్యతిరేకంగా...

- కదంతొక్కిన కలం కార్మికులు ఐఅండ్ పీఆర్ కమీషనరేట్ ముట్టడి
- జర్నలిస్టుల ర్యాలీ, ధర్నాతో దద్దరిల్లిన సమాచార భవన్
- విజయవంతంగా ఛలో హైదరాబాద్
- వివక్ష విడనాడకపోతే రాష్ట్రవ్యాపిత ఆందోళన
- టీడబ్ల్యూజేఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య





హైదరాబాద్,మార్చి 25 ( విజన్ ఆంధ్ర): జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅఃడ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా, నిధులు కేటాయించకుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతం ఇవ్వలేకపోయిందని ఆయన దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడు జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు బండి విజయకుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపూరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు జగదీశ్వర్,కృష్ణమాచారి, ఎర్రమిల్లి రామారావు, రాష్ట్ర నాయకులు కే. పాండురంగారావు, పొట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ రఫీ, పద్మనాభరావు, ఉమామహేశ్వరరావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి, కో- కన్వీనర్లు ఆర్.శ్రీనివాస్ గౌడ్, సంతోష్, బ్రహ్మం,మహిళా నాయకులు సాజిదా, మంజులారెడ్డి, శివపార్వతి, సుస్మిత, తీగవరపు శాంతి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.



## మత్తు పదార్థాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 25 (విజన్ ఆంధ్ర): జిల్లాలో మత్తుపదార్థాల వినియోగాన్ని నిర్మూలించేందుకు సంబంధించి శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మత్తు పదార్థాల నివారణ పై నిర్వహించే నార్కోటిక్స్ మీటింగ్ లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. విద్యా సంస్థలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నివారణపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్స్, అంగన్వాడి కేంద్రాల్లో, మహిళా సంఘాల సమావేశాల్లో కూడా డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కలిగేలా వివరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు సరఫరా అవుతున్నట్లు సమాచారం ఇచ్చే పౌరులకు రూ.10 వేల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించాలన్నారు. అటవీ శాఖ అధికారులు కూడా ఎవరైనా, ఎక్కడైనా గంజాయి మొక్కలు పెంచుతుంటే నిఘా ఉంచి నిర్మూలించాలన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నివారణపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీఈవో విజయలక్ష్మి , డిడబ్ల్యుఓ సునంద, ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, ఎక్సైజ్ అధికారి సైదిరెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, అటవీ, రెవెన్యూ, వైద్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్పవరం

### ఎమ్మెల్యే పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. మార్చి 25 (విజన్ ఆంధ్ర): హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ కి చెందిన జాలయ్య కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (CMRF) ద్వారా మంజూరైన రూ.44,000/- నలభై నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన CMRF చెక్కును మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి బాధిత కుటుంబానికి అందచేసిన పిఎసి చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని..

పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను జవీ=ఖీ ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని ,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పిఎసి చైర్మన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునందన్ రెడ్డి,బ్రిక్ శ్రీనివాస్, జిల్లా గణేష్ ,పోతుల రాజేందర్, అష్రాఫ్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుక్మాలో విద్యా విప్లవం

**తుపాకీ చప్పుడును మరిపించిన అక్షర నాదం**
**మావోయిస్టుల భయం వీడి పిల్లలు బడిబాట**
**ఇకపై గన్నులు కాదు పెన్నులు మూతపడ్డ**
**బడులలో మోగుతున్న బడి గంటలు**





చర్ల, మార్చి 25 (విజన్ ఆంధ్ర): చతిస్గడ్ రాష్ట్రం సుక్మా జిల్లా ఒకప్పుడు మావోయిజం కోరల్లో చిక్కి, మారణహోమానికి చిరునామాగా మారిన ఛత్తీస్‌గఢ్‌లోని మారుమూల ప్రాంతాలు ఇప్పుడు అక్షర వెలుగులతో మెరిసిపోతున్నాయి, దశాబ్దాల చీకటిని చీల్చుకుంటూ విద్యా వ్యవస్థ మళ్లీ చిగురిస్తోంది. మావోయిస్టు భీభత్సం, సల్వా జుడూమ్ ఉద్యమ సెగలతో మూతపడిన వందలాది పాఠశాలలు నేడు చిన్నారుల కేరింతలతో కళకళలాడుతున్నాయి.

-నియ్యద్ నెల్లనార్ కొత్త ఆశల కిరణం

- ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నియ్యద్ నెల్లనార్ (మీ మంచి గ్రామం) పథకం ఈ ప్రాంత విద్యా వ్యవస్థకు కొత్త ఊపిరి పోసింది, ప్రభుత్వ గణాంకాల ప్రకారం, మావోయిస్టుల ప్రాబల్యం కారణంగా 2006లో సుమారు 123 పాఠశాలలు మూతపడ్డాయి, అందులో 101 ప్రాథమిక, 21 మాధ్యమిక పాఠశాలలు ఉన్నాయి. పాలకుల నిరంతర కృషి, యంత్రాంగం పట్టుదలతో నేడు ఆ పాఠశాలలన్నీ తిరిగి తెరుచుకున్నాయి, ఒకప్పుడు ప్రమాద ఘంటికలు మోగిన చోట నేడు బడి గంటలు వినిపిస్తున్నాయి. మూతపడిన పాఠశాలల సంఖ్య ఇప్పుడు సున్నాకి చేరుకోవడం విశేషం

పోటా క్యాబిన్‌లతో భవిష్యత్తుకు భరోసా :కేవలం పాఠశాలలను తెరవడమే కాకుండా, మారుమూల అడవి ప్రాంతాల విద్యార్థుల కోసం మౌలిక సదుపాయాలను ప్రభుత్వం భారీగా పెంచింది, ముఖ్యంగా పోటా క్యాబిన్ (నివాస పాఠశాలల) వ్యవస్థ ఈ విద్యా విప్లవంలో వెన్నెముకగా నిలిచింది. జిల్లాలో 16 పోటా క్యాబిన్లు అందుబాటులో ఉన్నాయి.

సుమారు 6,722 మంది విద్యార్థులు ఈ నివాస పాఠశాలల్లో ఉంటూ విద్యాభ్యాసం చేస్తున్నారు.

చీకటి నుంచి వెలుగు వైపు

మావోయిజం కారణంగా విద్యకు దూరమైన వేలాది మంది గిరిజన బిడ్డలు ఇప్పుడు పెన్ను, పుస్తకం పట్టి తమ భవిష్యత్తును తామే రాసుకుంటున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతి గృహాలు, నివాస పాఠశాలల నెట్‌వర్క్ మారుమూల గ్రామాల్లోని ప్రతి బిడ్డకు చదువును చేరువ చేస్తోంది, భయం నీడలో బతికిన ఈ ప్రాంతం, నేడు విద్యా కాంతులతో అభివృద్ధి బాటలో పయనిస్తోంది.

:తుపాకీ గొట్టం ద్వారా కాకుండా, అక్షరం ద్వారానే మార్పు సాధ్యమని సుక్మా నిరూపిస్తోంది.

# మార్చి 28న జాతీయ లోక్ అదాలత్

### లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చు

### జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి ఎస్. రవికుమార్



గద్వాల మార్చి 25 (విజన్ ఆంధ్ర): పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను గద్వాల జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్. రవికుమార్ అన్నారు. బుధవారం గద్వాల న్యాయస్థానంలోనీ తమ ఛాంబర్ లో అడిషనల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.లక్ష్మితో కలిసి జాతీయ లోక్ అదాలత్ పై ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు. ఈ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందించబడతాయన్నారు. గద్వాల్ లోని న్యాయస్థాన ప్రాంగణంలో ఈనెల 28న శనివారం ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గత సంవత్సరం 2025లో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన నాలుగు లోక్ అదాలత్‌ల ద్వారా మొత్తం 32,854 కేసులు విజయవంతంగా పరిష్కరించబడినట్లు తెలిపారు. అలాగే నగదు సంబంధిత కేసుల్లో రూ. 5 కోట్లకు పైగా మొత్తం పరిష్కారం కుదిరినట్లు వివరించారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌కు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్,హైకోర్టు న్యాయమూర్తి పి.సామ్ కోషి హాజరుకానున్నట్లు తెలిపారు. రాజీ పద్ధతిలో కాంపౌండ్బుల్ క్రిమినల్ కేసులు,అన్ని రకాల సివిల్ కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని,డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు.రాజీ కుదిరితే కోర్టు ఫీజులు తిరిగి చెల్లించబడతాయని పేర్కొన్నారు.క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదా కేసులు,కుటుంబపరమైన కేసులు,వైవాహిక జీవితం సంబంధిత కేసులు,బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులు,రోడ్డు ప్రమాదాలు, ఇతర కేసులపై సంబంధించిన ఇరుపక్షాల సమ్మతితో రాజీతో పరిష్కారమయ్యే కేసులన్నింటినీ పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. వివిధ కారణాలతో గాయపడి లోక్ అదాలత్ కు రాలేని కక్షిదారులు కూడా ఆన్లైన్లో కనిపించి మాట్లాడినా రాజీ కుదురుచడం జరుగుతుందన్నారు.జాతీయ న్యాయ సేవా సంస్థ ప్రతిష్టాత్మకంగా ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో పేరుకు పోయిన పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి విశేష కృషి చేస్తుందన్నారు.రాజీ మార్గం రాజమార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు.జిల్లా ప్రజలంతా తమ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకొని శాంతియుతంగా, సంతోషంగా జీవించాలని వారు కోరారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై శిక్షణ

### బీ.ఎల్.ఓల గైర్హాజరుపై కలెక్టర్ ఆగ్రహం



నిజామాబాద్, మార్చి 25 :( విజన్ ఆంధ్ర) ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై బూత్ లెవెల్ అధికారులకు బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శిక్షణ నిర్వహించారు. అయితే, శిక్షణ కార్యక్రమానికి పలువురు బీ.ఎల్.ఓలు హాజరు కాకపోవడాన్ని గమనించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎంతో కీలకమైన శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరు కావడాన్ని తీవ్రంగా పరిగణించారు. గైర్హాజర్ అయిన బీ.ఎల్.ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బాధ్యులపై తప్పనిసరిగా కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తరహా నిర్లక్ష్యం కారణంగానే ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఎంతో వెనుకబడి ఉందని, బీ.ఎల్.ఓలు శిక్షణకు గైర్హాజరు అయితే మీరేం చేస్తున్నారంటూ సూపర్వైజర్లపై కూడా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. తీరు మార్చుకోకపోతే మూకుమ్మడి సస్పెన్షన్లకు కూడా వెనుకాడేది లేదని బీ.ఎల్.ఓలుగా వ్యవహరిస్తున్న మెప్మా ఆర్.పీలు, అంగన్వాడీ సిబ్బంది, వార్డు ఆఫీసర్లకు స్పష్టమైన హెచ్చరికలు చేశారు. కాగా, బీ.ఎల్.ఓలు నిర్వర్తించవలసిన విధులు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలు, ఎన్యుమరేషన్ ఫారం నింపాల్సిన విధానం, క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన ధృవీకరణ పత్రాలు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లు జ్ఞానేశ్వర్, సంతోష్ కుమార్‌లు అవగాహన కల్పించారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్ల సహకారంతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ రవీంద్ర సాగర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సౌత్, నార్త్ తహసిల్దార్లు శ్రీధర్, విజయ్ కాంత్ పాల్గొన్నారు

## మతం మారి ఎస్సీ,ఎస్టీ హక్కులు పొందుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**ఎమ్మెల్యే సామేల్‌పై కేసు నమోదు చేయాలి**

**బేషరతుగా బీజేపీ నాయకులను విడుదల చేయాలి**

**మేడిపల్లి దళిత సమాఖ్య, ఏకలవ్య కమిటీ డిమాండ్**



బోడుప్పల్,మార్చి 25(విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలో మతం మారిన తర్వాత కూడా అక్రమంగా ఎస్సీ, ఎస్టీ హక్కులు అనుభవిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మేడిపల్లి దళిత సమాఖ్య, ఏకలవ్య కమిటీ సంయుక్తంగా డిమాండ్ చేశాయి. ఈ మేరకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మతం మారిన వ్యక్తులు రిజర్వేషన్లు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలను అన్యాయంగా పొందుతున్నారని ఆరోపించారు. దీనివల్ల నిజమైన అర్హులైన దళితులకు నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపి, అక్రమంగా లబ్ధి పొందుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా హిందూ మతాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్‌పై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఇంటివద్ద ధర్నాకు దిగిన బీజేపీ నాయకులు బండారు పవన్ కుమార్ ,కన్నెబోయిన రాము యాదవ్ లను మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసిన వారిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతో అరెస్టులు చేయడం సరికాదని, ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి దళిత సమాఖ్య, ఏకలవ్య కమిటీ నాయకులు వెంకటేష్,శివ, సంపత్,రావుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవాలకు కట్టుదిట్టమైన బందోబస్తు

### 2000 మంది పోలీసులతో భద్రతా వలయం



కొత్తగూడెం బ్యూరో మార్చి 26(విజన్ ఆంధ్ర)భద్రాచలం లోని శ్రీ సీతా రామ చంద్ర స్వామి ఆలయం మరియు మిథిలా స్టేడియంలో జరగనున్న రామనవమి, పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఈ నెల 27న రామనవమి, 28న పట్టాభిషేకం ఉత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖలతో సమన్వయం పాటిస్తూ ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. సుమారు 2000 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, సెక్టార్ల వారీగా అధికారులను నియమించి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్, లడ్డూ కౌంటర్లు, సెక్టార్ వివరాలతో ప్రత్యేక=ఞ= కోడ్, ఆన్లైన్ లింక్‌ను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

# పాలిటెక్నిక్ కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలి

## ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి

నిజామాబాద్, మార్చి 25 : ( విజన్ ఆంధ్ర ) ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఊతమందించే పాలిటెక్నిక్ కళాశాలను విద్యార్థిని, విద్యార్థులు, యువత పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి బుధవారం ఆయన నవీపేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలు, బోధన, బోధనేతర సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. యువతకు తక్షణ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాలనే తపనతో ఉద్దేశ్యంతో జిల్లాలో విరివిగా పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే విద్యార్థులు తగిన విధంగా ప్రవేశాలు పొందడం లేదని, ఈ కళాశాల గురించి విస్తృత స్థాయిలో అవగాహన పెంపొందించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గడిచిన నాలుగు సంవత్సరాల నుండి పాలిటెక్నిక్ కోర్సులు చేసిన అనేక మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయని గుర్తు చేశారు. ప్రస్తుతం నవీపేట కళాశాలలో సివిల్, మెకానికల్ విభాగాలు కొనసాగుతున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి రోబోటిక్స్, కంప్యూటర్ సైన్స్ కోర్సులు సైతం అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, యువత వినియోగించుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా స్థానిక



విలేఖరులతో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి తలెత్తకుండా, ప్రజలకు వారి అవసరాలకు సరిపడా శుద్ధి జలాలు సరఫరా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాల్సిందిగా అధికారులను సన్నద్ధం చేశామని అన్నారు. ప్రజలు కూడా సకాలంలో మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు పన్నులు చెల్లిస్తూ సదుపాయాలను మెరుగుపరచేందుకు సహకరించాలని కోరారు. ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నామని, కల్తీ ఆహార పదార్థాల తయారీ, విక్రయాలపై నిఘా ఉంచాలని సంబంధిత శాఖలకు సూచించామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు వీలుగా లబ్దిదారులకు అవసరమైన తోడ్పాటును అందిస్తున్నామని, ఇసుక, మొరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. నిజామాబాద్, నిర్మల్ జిల్లాలకు కలిపి ఆయిల్ పామ్ ఫాక్టరీని ప్రభుత్వం కేటాయించినందున, అనువైన స్థలం కోసం పరిశీలన జరుపుతున్నామని, ఈ ప్రాంత రైతాంగ ప్రయోజనాల కోసం సాధ్యమైనంత త్వరగా ఫాక్టరీని ఏర్పాటయ్యేలా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ సలహాదారు వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, సందీప్ తదితరులు ఉన్నారు.

# పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్



నారాయణపేట మార్చి 25:(విజన్ ఆంధ్ర) పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్ అని కాంగ్రెస్ నాయకులు ఎడ్ల వీరమల్లు యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో 11వ వార్డు రాయిని గూడెం నకు చెందిన ఐదుగురు వివిధ ప్రమాదాలకు గురై కోలుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించి మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి ప్రమాదం సంభవించిన తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సింగం లింగరాజు, రణబోతు సంతోష్ రెడ్డి, నల్ల మేకల నాగమ్మ, ఉప్పు నూతల లక్ష్మమ్మ, కామల్ల లక్ష్మమ్మలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నంద్యాల మహేష్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపిరెడ్డి ఉపేందర్ రెడ్డి, ఎడ్ల రమేష్ యాదవ్ , కొణతం సన్ని రెడ్డి, ఎల్గూరి సిద్ధూ గౌడ్, నంద్యాల కృష్ణారెడ్డి,కొప్పు విష్ణువర్ధన్ రెడ్డి, జంగిలి లింగయ్య ,జంగిలి నాగరాజు, కొప్పు వెంకటరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై సమీక్ష సమావేశం

### ఆర్టీసీ బస్సుల్లో కన్వెక్స్ మిర్రర్ల తనిఖీలు

నిజామాబాద్ మార్చ్ 25:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలోని సీపీ కార్యాలయంలో రోడ్డు భద్రతపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నిజామాబాద్ ఆర్టీవో పోలీసు శాఖ అధికారులు, టీజీఎస్ఆర్టీసీ అధికారులు హాజరై ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ టీజీఎస్ఆర్టీసీ నిజామాబాద్-1 డిపోకు చెందిన బస్సులను స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా బస్సుల్లో అమర్చిన కన్వెక్స్ మిర్రర్లు పనితీరును పరిశీలించారు. డ్రైవర్లకు స్పష్టమైన వెనుక, పక్క దృశ్యం అందించడం ద్వారా ప్రమాదాలను నివారించడంలో ఈ మిర్రర్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. బస్సుల సాంకేతిక స్థితి, బ్రేక్ వ్యవస్థ, డ్రైవర్ క్యాబిన్, అత్యవసర భద్రతా పరికరాలు వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఆనంద్ మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని, డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకునేల చేస్తామని. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని , ప్రజల ప్రాణ భద్రత ముఖ్యమని, రోడ్డు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామాబాద్ లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదు

### పూర్తయినాలుగేళ్లయిన కేటాయించలేదు..

### ఇందిరమ్మ ఇళ్లకు స్థలం ఇవ్వాలి

### అసెంబ్లీ లో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా...

నిజామాబాద్ మార్చ్25: (విజన్ ఆంధ్ర) నిజామాబాద్ అర్బన్ లో గత తొమ్మిదిన్నర ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా అందించలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇవ్వడం లేదని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం ఇందిరమ్మ ఇళు ్ల, డబుల్ బెడ్ రూంపై మాట్లాడారు. ఇందూరు నాగారం ప్రాంతంలో 396 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి నాలుగున్నర సంవత్సరాలు గడిచిందని గుర్తు చేశారు. బీ ఆర్ ఎస్ నాయకులు కమిషన్లు తీసుకున్నారు, కానీ ఒక్క ఇల్లు కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. ఏళ్లుగా వృధాగా ఉండటంతో ఇళ్ల తలుపులు, కిటికీలు ధ్వంసమయ్యాయని, పలు వస్తువులు చోరీకి గురయ్యాయని చెప్పారు. అనేకసార్లు మంత్రులకు విన్నపించడంతో మరమ్మతుల కోసం 1.25 కోట్లు విడుదల చేశారని, కానీ ఇళ్లు మాత్రం కేటాయించలేదన్నారు. అనవసరంగా ప్రజాధనం




వృధా అవుతుందని చెప్పారు. అలాగే కలెక్టరేట్ సమీపంలో 200 డబుల్ బెడ్రూం ఇళ్లు 80 శాతం పూర్తి చేసుకున్నాయని, మరో 2 కోట్లు మంజూరు చేస్తే పూర్తవుతాయన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో వివిధ దశల్లో ఉన్న మరి కొన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మరో 3 కోట్లు కేటాయిస్తే సుమారుగా వేయి ఇళ్లు పూర్తవుతాయన్నారు. అలాగే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా స్థలంతో పాటు రూ. 5 లక్షలు ఇస్తామని చెప్పి మొదటి సంవత్సరం ఒకటి కూడా అందించలేదన్నారు. ఇక రెండో సంవత్సరం స్థలం ఉన్నవారికి ఐదు లక్షల అందిస్తామని చెప్పారు. కానీ నిజామాబాద్ అర్బన్ లో స్థలం ఉన్న పేదవారు చాలా తక్కువ మంది ఉంటారని, వారు స్థలం కొనుగోలు చేయాలంటే ఖర్చుతో కూడుకున్నదని తెలిపారు. కావున ప్రభుత్వ స్థలం చూయించి, అర్హులకు ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించాలని కోరారు.

# చెమటోడ్చి పండించిన పంటకు రక్షణ కల్పించరూ




నిజామాబాద్ మార్చ్ 25: ( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్లో రైతులు కళ్లముందే క్వింటాళ్ల కొద్దీ పసుపు మాయమవుతుంటే, మార్కెట్ కమిటీ పాలకవర్గం మాత్రం 'ని మ్మకు నీరెత్తినట్లు' వ్యవహరిస్తున్నారు. తాజాగా బయటపడిన పసుపు చోరీ ఘటన మార్కెట్ యంత్రాంగంలోని లోపాలను, పర్యవేక్షణ వైఫల్యాన్ని బట్టబయలు చేసింది. చెమటోడ్చి పండించిన పంటకు రక్షణ కల్పిం చాల్సిన చోట, దొంగలకు, అక్రమార్కులకు రాజమార్గం చూపుతోంది. రైతుల నష్టానికి బాధ్యులైన వారిపై క్రిమి నల్ కేసులు నమోదు చేయడంలో తాత్సారం ఎందుకని రైతులు ప్రశ్నిస్తు న్నారు. వెంటనే పసుపు కొనుగోళ్లను పునరుద్ధ రించడంతో పాటు, చోరీకి పాల్పడిన వారిని, వారికి సహకరించిన వారిని కఠి నంగా శిక్షించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మార్కెట్ యార్డ్లో తక్షణమే భద్ర తను పెంచకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంలో జిల్లా ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకోవా లని, దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా మార్కెట్ కమిటీ యార్డులో కేవలం మూడు బస్తాల పసుపు మాత్రమే చోరీ అయిందని ఇందు కుగాను ఒక ట్రేడర్ కు సంబంధించి అయిన వ్యాపార లైసెన్సును కేవలం 7 రోజుల పాటు రద్దు చేసినట్లు తెలిపారు. మార్కెట్ యార్డ్లో కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతుండగా సెక్యూరిటీ నిఘా గాలికి వదిలేశారు. సీసీటీవీ కెమెరాలు ఎన్ని పనిచేస్తున్నాయి? సెక్యూరిటీ సిబ్బంది రాత్రి వేళల్లో ఏం చేస్తు న్నారు? అనే అంశాలపై స్పష్టత లేదు. ఇకనైనా నిఘా వ్యవస్థ పటిష్టంగా ఉంటే, రికార్డు స్థాయిలో నిల్వ ఉన్న పసుపు కు రక్షణ కల్పించినట్లు అయితుంది.

# మహిళా కౌన్సిలర్ల పేర్లలో భర్తల పేర్లు

## మెట్‌పల్లి మున్సిపాలిటీలో నిబంధనల ఉల్లంఘనపై ఆరోపణలు




మెట్ పల్లి మార్చి 25 (విజన్ ఆంధ్ర): మెట్‌పల్లి మున్సిపాలిటీలో శానిటేషన్ విభాగానికి చెందిన ఓ ఇన్‌స్పెక్టర్‌పై తాజా వివాదం నెలకొంది. అధికారిక కార్యక్రమాల నివేదికల్లో మహిళా కౌన్సిలర్ల పేర్ల స్థానంలో వారి భర్తల పేర్లను కూడా చేర్చుతూ తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ నిబంధనల ప్రకారం, ఎన్నికైన మహిళా కౌన్సిలర్ల పేర్లను అధికారిక రికార్డుల్లో స్వతంత్రంగా నమోదు చేయాలి. అయితే, మెట్‌పల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న కార్యక్రమాల వివరాల్లో మహిళా ప్రజాప్రతినిధుల పేర్లకు బదులుగా వారి భర్తల పేర్లను జోడించడం గమనార్హం. ఇది నిబంధనలకు విరుద్ధమే కాకుండా, మహిళా ప్రజాప్రతినిధుల గౌరవాన్ని దెబ్బతీసే చర్యగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే, పాత్రికేయులకు అందిస్తున్న సమాచారంలో కూడా ఇదే విధమైన తప్పులు చోటుచేసుకుంటున్నాయని స్థానిక మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. ఒకవేళ కార్యక్రమాల్లో మహిళా కౌన్సిలర్ల భర్తలు పాల్గొంటే, వారి హోదాను స్పష్టంగా ప్రస్తావించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, కౌన్సిలర్‌గా చూపించడం తప్పుదారి పట్టించే చర్యగా భావిస్తున్నారు. ఈ అంశంపై మున్సిపల్ చైర్మన్, కమిషనర్ స్పందించకపోవడం మరింత చర్చనీయాంశంగా మారింది. నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. మహిళా ప్రజాప్రతినిధుల హక్కులను కాపాడే దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని, అధికారిక రికార్డుల్లో పారదర్శకత పాటించాలని ప్రజలు, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. సంబంధిత శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌పై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మహిళా ప్రతినిధుల గౌరవం కాపాడేది ఎవరు? నిబంధనల ఉల్లంఘనపై చర్యలు ఎప్పుడు? ఇప్పటికైనా మెట్‌పల్లి మున్సిపాలిటీ అధికారులు స్పందించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# 10లక్షల విలువ గల ఫోన్లు రికవరీ

### -108 మొబైల్ లను యజమానులకు అందజేసినా జిల్లా ఎస్పీ నితిక పంత్

కాగజ్ నగర్/ఆసిఫాబాద్(విజన్ ఆంధ్ర):కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన , చోరీకి గురైన సుమారు 10లక్షల రూ.విలువ గల 108 ఫోన్ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసి జిల్లా ఎస్పీ నితిక పంత్ గారి చేతుల మీదుగా బుధవారం సంబంధిత మొబైల్ ఫోన్ల యజమనులకి అందజేయడం జరిగింది. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైలో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్ దొంగిలించి,వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే,గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే CEIR పోర్టల్ ( https://www.ceir.gov.in ) నందు బ్లాక్ చేసి, సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి



షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ లను జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీ , పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రవీందర్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఆసిఫాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, వాంకిడి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఐటికోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన టీటీడీ జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మాం



ఒంటిమిట్ట, మార్చి 26 (విజన్ ఆంధ్ర) ఒంటిమిట్ట లోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి విచ్చేసే రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. శ్రీ నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను టీటీడీ జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ శ్రీ నచికేత్ విశ్వనాథ్, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా టీటీడీ మరియు జిల్లా అధికారులు బుధవారం ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయం, కళ్యాణ వేదిక వద్ద ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయల్ రన్, సిఎం విడిది చేయనున్న టీటీడీ అతిథి గృహం, ఆలయ దర్శనం, వేద ఆశీర్వచనం తదితర అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే కళ్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు, గ్యాలరీలు, భక్తులకు అందించనున్న అన్నప్రసాదం కౌంటర్లను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో జేఈవో మాట్లాడుతూ, శ్రీరామనవమి సందర్భంగా 50 నుండి 60 వేల మంది భక్తులు దర్శనానికి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులందరికీ రుచికరమైన అన్నప్రసాదం అందించాలని, పానకం, వడపప్పు తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. ఆలయంలో ఎండ వేడిమి నుండి భక్తులకు ఉపశమనం కలిగించేందుకు నిరంతరం నీటిని పిచికారి చేయాలని సూచించారు. అలాగే కళ్యాణ వేదికకు విచ్చేసే ప్రతి భక్తునికి వాటర్ బాటిళ్లు అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శ్రీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ, సుమారు 3000 మంది పోలీసులతో జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులకు పార్కింగ్ విషయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఈ శ్రీ టి.వి. సత్యనారాయణ, ఎస్ఈ శ్రీ మనోహరం, ఎస్ఈ (ఎలక్ట్రికల్) శ్రీ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవోలు శ్రీమతి ఎ. ప్రశాంతి, శ్రీ ఎ. శివప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు వాక్సినేషన్ ప్రారంభం

### హజ్ కు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా వెళ్లాలి

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 25 హజ్ కు వెళ్తున్న యాత్రికుల కోసం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం నాడు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి కుమార్ నాయక్,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ టి.ఉషా రాణి యాత్రికులకు వాక్సినేషన్ డ్రాప్స్ వేసి ప్రారంభించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన యాత్రికులకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రత్యేకంగా వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అనంతరం వారికి వ్యాక్సినేషన్ చేశారు. హజ్ యాత్రకు వెళ్తున్న ప్రతి భక్తునికి ఆరోగ్యంగా ఉండేలా ఆరోగ్య శాఖ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ విభాగాధిపతి డాక్టర్ సూర్యనారాయణ యాత్రికులను ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలుచేశారు. అనంతరం వారికి ప్రత్యేక వ్యాక్సిన్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాల అధికారి డాక్టర్ సురేష్ బాబు,నాగర్ కర్నూల్ హజ్ కమిటీ



సభ్యులు షేక్ ఫరీద్, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజీమ్, డాక్టర్ ప్రశాంత్, పి.పి.యూనిట్ వైద్యాధికారి డాక్టర్ పి. సృజన,ల్యాబ్ టెక్నీషియన్ కిరణ్, మహిళ ఆరోగ్య కార్యకర్త సరస్వతి,ఆరోగ్య సిబ్బంది నవీన, సుకుమార్ రెడ్డి,వై. శ్రీనివాసులు,హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి.యాదగిరి, గంగా,కుమార్, వనిత, కిషన్,దివ్య ,హజ్ యాత్రికులు తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల్ టైగర్ జోన్ పరిధికి చెందిన ఇద్దరూ అటవీ అధికారులు సస్పెన్షన్

జన్నారం, మార్చ్ 25 (విజన్ ఆంధ్ర) : కవ్వాల్ టైగర్ జోన్ పరిధికి చెందిన ఇద్దరూ అటవీ అధికా రులు సస్పెన్షన్ కు గురయ్యారు. కవ్వాల్ టైగర్ జోన్ పరిధికి చెందిన జన్నారం డివిజన్ లోని డి ఆర్ ఓ కుమారస్వామి, బిట్ అధికారి లవన్ కుమా ర్ లు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన కా రణంగా ఇద్దిరిని సస్పెండ్ చేస్తున్నట్లు బుధవారం రోజున ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీచేశా రని ఎఫ్ డిఓ రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తేఊరుకునేది లేదని అడవుల సంరక్షణలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

## జిల్లా కేంద్రం లో టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 25, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బుధ వారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక టు టౌన్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ, సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. జిల్లాలో, పట్టణంలో గంజాయి లేకుండా ప్రతి ఒక్క సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతి వార్డు నందు ప్రజలు స్వచ్ఛందంగా సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేయాలన్నారు. నేరాలు జరగకుండా మరియు జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించడానికి సీసీటీవీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. ఆర్థిక నేరాలు దొంగతనాలు జరగకుండా పటిష్టమైన గస్తీ నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి కేసును నందు శిక్షలు పడే విధంగా దర్యాప్తు కొనసాగించాలని తెలిపారు. తప్పు చేసిన ప్రతి ఒక్క నేరస్తునికి శిక్ష కచ్చితంగా పడేవిధంగా పరిశోధన జరగాలని సూచించారు. పట్టణంలో రోడ్డు ప్రమాదాలపై, ప్రజలకు హెల్మెట్ యొక్క ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, ఎస్సైలు పీర్ సింగ్,అఖిల్, విష్ణు ప్రకాష్, డి సి ఆర్ బి ఎస్ ఐ దివ్యభారతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అరటి రైతులను ఆదుకోవాలని కలెక్టరేట్ చేరుకున్న పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల



కడప, మార్చి 26 (విజన్ ఆంధ్ర) జిల్లాలోనీ పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం కసునూరు గ్రామంలో దెబ్బతిన్న అరటి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల బుధవారం సాయంత్రం కడప కలెక్టరేట్ కు స్వయంగా అరటిపంట వాహనం నడుపుకుంటూ కలెక్టరేట్ కు చేరుకొని కలెక్టర్ కు అరటి రైతుల సమస్యలు వివరించుట కొరకు వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా వైయస్ షర్మిల గడిచిన కొద్ది రోజుల క్రితం తుఫానుతో దెబ్బతిన్న అరటి రైతులను ఆదుకోవాలని కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు



కాగజ్ నగర్ /ఆసిఫాబాద్ మార్చి 25(విజన్ ఆంధ్ర):జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకను ఇతర పనులకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హరిత అన్నారు . బుధవారంకొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని అనార్పల్లి ఎక్స్రోడ్డు వద్ద భారీ సంఖ్యలో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను ఆపి రసీదులను పరిశీలించారు. ఇసుకను ఎక్కడి నుంచి తరలిస్తున్నారని ట్రాక్టర్ డ్రైవర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు.తక్షణమే ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్రావు, జైనూర్, కెరమెరి తహసిల్దారులకు ఛరవాణి ద్వారా సమాచారం ఇచ్చి రసీదులను పరిశీలించాలని ఆదేశించారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తున్నదని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇచ్చిన ఉచిత ఇసుకను ఇతర పనులకు తరలిస్తే ట్రాక్టర్ల యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పెరిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులకు ఘన సన్మానం



జన్నారం, మార్చ్ 25 (విజన్ ఆంధ్ర) : పెరిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ముత్యం సతీ ష్, దాసరి తిరుపతిలను పలువురు నాయకులు సన్మానించారు. జన్నారం మండలంలోని టిజి పల్లే గ్రామానికి చెందిన ముత్యం సతీష్, అదేవిధంగా రేండ్లగూడ గ్రామానికి చెందిన దాసరి తిరుపతి లు పెరిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సం దర్భంగా బుధవారం రోజున మండలకేంద్రంలో ప లువురు నాయకులు వారిని ఘనంగా సన్మానిం చారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజాఫర్ అలీఖాన్, అంబే ద్కర్ సంఘం అధ్యక్షులు భరత్ కుమార్, మండల పెరిక సంఘం గౌరవ అధ్యక్షులు వెంబడి సత్తన్న ,ప్రధాన కార్య దర్శి గూడ అశోక్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుదిరి వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్ట ర్ ముత్యం రాజన్న, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి గణేష్, ఫోన్కల్ టౌన్ అధ్యక్షుడు ధూమల్ల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడిపల్లి ఇంద య్య, కృష్ణారావు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం సేకరణ పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మార్చి 25 (విజన్ ఆంధ్ర)202526 యాసంగి సీజన్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేసి,నిబంధనల ప్రకారం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజిల్లాలో ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. జిల్లాలో మొత్తం 87 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నటు తెలుపుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్లు,తూకం యంత్రాలు,ప్యాడీ క్లీనర్లు, తేమ నిర్ధారణ యంత్రాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుల వద్ద నుండి అదనపు చార్జీలు (హమాలీ,గన్ని బ్యాగులు మొదలైనవి) వసూలు చేయకూడదని స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు ధాన్యం తేమ శాతాన్ని తప్పనిసరిగా పరీక్షించి నమోదు చేయాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, అందులో టోల్ ఫ్రీ నంబర్,కనీస మద్దతు ధర, తదితర వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో మూవ్మెంట్ రిజిస్టర్ నిర్వహిస్తూ రోజువారీ వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్పోస్టుల ద్వారా అక్రమ రవాణాను అరికట్టాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం జిల్లాలోకి రాకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని సూచించారు.



ఆర్టీఓ అధికారులు రవాణా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని పేర్కొన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ కంట్రోల్ రూమ్ నంబర్ ఏర్పాటు చేయాలన్నారు.వేసవి కాలం దృష్ట్యా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ఫస్ట్ ఎయిడ్ కిట్లు, టెంట్లు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓపీఎంఎస్లో వివరాలను రోజువారీగా అప్డేట్ చేయాలన్నారు.రైతులకు చెల్లింపులు సమయానికి, పారదర్శకంగా జరిగేలా చూడాలని,బిల్లులు పెండింగ్లో లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి ముందస్తు శిక్షణ ఇవ్వాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగ రావు,అదనపు ఎస్పీ శంకర్,ఆర్డీవో శ్రీనివాస రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల మేనేజర్ విమల, జిల్లా వ్యవసాయాధికారి వీరప్ప, కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ, డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# దంతన్పల్లి పి.హెచ్.సి లో స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును సందర్శించిన

## - జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఉట్నూర్,మార్చి 25,( విజన్ ఆంధ్ర) మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం ఆదిలాబాద్ జిల్లా లోని ఉట్నూర్ మండలం దంతన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిమ్స్ నుండి వచ్చిన ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఆప్తాల్మాలజీ వంటి ఆరు రకాల స్పెషలిస్ట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో కిడ్నీ సంబంధిత వ్యాధులు, రక్తహీనత సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని, వీటి నివారణకు ప్రజలు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని సూచించారు. ఆర్.ఎం.పిల వద్దకు వెళ్లి అనవసరంగా యాంటీబయోటిక్స్, పెయిన్ కిల్లర్స్ వాడడం వల్ల కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని, కేవలం ప్రభుత్వ ఆసుపత్రుల్లోని అర్హులైన వైద్యుల సలహా మేరకే మందులు వాడాలని వివరించారు. రక్తహీనత సమస్య ఉన్నవారు ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ టాబ్లెట్లను క్రమం తప్పకుండా వాడాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అంతకుముందు ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించే పలు సూచనలు చేశారు.అనంతరం దంతన్ పల్లి గ్రామంలో



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నిర్మాణాల పురోగతిని పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడుతూ, పనుల్లో వేగం పెంచి వర్షాకాలానికి ముందే నిర్మాణాలు పూర్తి చేసెల ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఇసుక కొరత, బిల్లుల చెల్లింపులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా నిర్మాణాలు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు వైద్యాధికారులు సాధన, మనోహర్, టిబి ప్రోగ్రామ్ అధికారి సుమలత, తహసిల్దార్ రఘునాథ్, ఎంపీడీవో రామ్ ప్రసాద్, సర్పంచ్ అంకవ్వ, ఉప సర్పంచ్ మోబిన్, వైద్య సిబ్బంది, ఏఈ లు దివ్య, వంశీ, లబ్ధిదారులు, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# బహిరంగంగా పెట్రోల్ అమ్మిన వ్యక్తి పై కేసు నమోదు

**30 లీటర్ల పెట్రోలు స్వాధీనం**
**బహిరంగంగా పెట్రోల్ అమ్మడం ప్రజల ప్రాణానికి హానికరం.**
**నిబంధనలకు విరుద్ధంగా డబ్బాలో పెట్రోల్ అమ్మిన బంక్ యజమానిపై ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.**
**ప్రజలు పెట్రోల్ లేదంటూ పుకార్లను నమ్మవద్దు.**
**పెట్రోల్ లేదని దుష్ప్రచారం చేసిన వారిపై చర్యలు తప్పవు.**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .**
**నిందితుని వివరాలు**
**ఫైజల్ (29) s/o ఫెరోస్ ఖాన్, ఖాన్ బేకరీ, ఓల్డ్ బస్టాండ్, ఆదిలాబాద్.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 25, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు, ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓల్డ్ బస్టాండ్ నందు ఖాన్ బేకరీ లో నిబంధనలకు విరుద్ధంగా బహిరంగంగా పెట్రోల్ విక్రయం చేస్తున్న ఫైజల్ పై కేసు నమోదు చేయడం జరిగింది. అతని వద్ద నుండి 30 లీటర్ల పెట్రోల్ను, అధిక ధరలకు విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నటువంటి డబ్బాలను, స్వాధీనం చేసుకొని చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు ఎస్పీ తెలిపారు.ప్రాథమిక దర్యాప్తులో, అధిక ధరలకు డబ్బాల్లో పెట్రోల్ విక్రయిస్తూ ప్రజలను మోసం చేయడమే కాకుండా, భద్రతా నిబంధనలు పాటించకుండా అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ చర్యలు ప్రజల ప్రాణాలకు మరియు ఆస్తులకు తీవ్రమైన ముప్పుగా మారే అవకాశమున్నందున, సంబంధిత వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, నిబంధనలను అతిక్రమించి ఇలాంటి వ్యక్తులకు పెట్రోల్ సరఫరా చేసిన బంక్ యజమానిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.ప్రజలు "పెట్రోల్ కొరత" పేరుతో వ్యాప్తి చెందుతున్న పుకార్లను నమ్మవద్దని ఎస్పీ సూచించారు. అవసరానికి మించి పెట్రోల్ నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని, ఇలాంటి చర్యలు అగ్ని ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. పెట్రోల్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని, అందుబాటులో తగినంత నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. సందేహాస్పదంగా ఎక్కడైనా బహిరంగంగా పెట్రోల్ విక్రయం జరుగుతున్నట్లు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు "పెట్రోల్ లేదంటూ" దుష్ప్రచారం చేసేవారి మాటలకు నమ్మవద్దని, అలా చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐ బి. సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# అట్టహాసంగా 'మహిళా మార్ట్' ప్రారంభం

## -జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 25, (విజన్ ఆంధ్ర) మహిళా సాధికారత దిశగా అదిలాబాద్ జిల్లా మరో ముందడుగు వేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం జిల్లా మహిళా సమాఖ్య, సెర్ప్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన అదిలాబాద్ మహిళా మార్ట్ ప్రారంభోత్సవానికి మునిసిపల్ చైర్ పర్సన్ బండారి అనుషతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మహిళా సంఘాలు తయారు చేస్తున్న సుమారు 30 రకాలకు పైగా నాణ్యమైన ఉత్పత్తులు ఈ మార్ట్లో లభ్యమవుతాయని తెలిపారు. పట్టణ నడిబొడ్డున, ప్రధాన రహదారి పక్కనే ఈ మార్ట్ను ఏర్పాటు చేయడం వల్ల వినియోగదారులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన వస్తువులు నేరుగా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆదివాసీలు తయారు చేసే ప్రకృతి సిద్ధమైన ఉత్పత్తులకు, అటవీ ఉత్పత్తులకు ఇక్కడ ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. 'మేడ్ ఇన్ అదిలాబాద్ - ఫర్ అదిలాబాద్' అనే నినాదంతో ప్రారంభమైన ఈ మార్ట్, భవిష్యత్తులో హైదరాబాద్లోని ఐఎంఎస్ బజార్ తరహాలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, జిల్లాలో మహిళా సంఘాల ద్వారా తయారైన ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ వినూత్న విక్రయ కేంద్రాన్ని అందుబాటులోకి తెలిపారు. కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా మహిళలు వ్యాపార రంగంలోనూ రాణించడం గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓరవీందర్, వార్డ్ కౌన్సిలర్ కలాల శ్రీనివాస్, మహిళా సమైఖ్య సభ్యులు లక్ష్మీ, బృందన, మంజుల, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులుగా లఫంగి నరసింహ



మర్రిగూడ మండలం రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ గారిని నల్గొండ జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రం అందజేసిన మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి గారు. ఈ సందర్భంగా లపంగి నరసింహ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన రవన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి అన్ని జిల్లా కమిటీలు వేస్తానని అదేవిధంగా సర్పంచుల సమస్యలపై ప్రశ్నిస్తూ సర్పంచుల సంక్షేమం కోసం పనిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఒక్కల గడ్డ చంద్రశేఖర్, బోరెల్లి సురేష్, 0 నక్క మహేష్ దేవరకొండ నరేష్ జోగు గణేష్ మరియు ఇతర సర్పంచులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు

## గంజాయి మత్తు జైలు దారి

కొత్తగూడెం బ్యూరో మార్చి 26(విజన్ ఆంధ్ర)ప్రశాంతినగర్ సమ్మక్క-సారక్క గద్దెల సమీపంలో గంజాయి సేవిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. టూ టౌన్ సీఐ ప్రతాప్ ఆదేశాల మేరకు ఎస్ఐ మనీషా, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు , కానిస్టేబుల్ లు రాజా, ప్రశాంత్, వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకున్నారు.పోలీసులను గమనించిన ఇద్దరు వ్యక్తులు పరారయ్యేందుకు ప్రయత్నించగా, వెంటనే పోలీసులు వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి వారి వద్ద నుంచి సుమారు 95 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేసిన వారిని షేక్ జానీ పాషా, బోడ విష్ణువర్ధన్లుగా గుర్తించారు. వారిని పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి, ఈ రోజు కొత్తగూడెం కోర్టులో హాజరుపరచగా రిమాండ్కు తరలించారు.

# ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు లాప్ టాప్స్ అందచేత

నిజామాబాద్ మార్చ్25:( విజన్ ఆంధ్ర)నిజామాబాద్ జిల్లాలో అగుమెంట్ గోల్డ్ ఫర్ ఆల్ వారి సహకారంతో, పద్మపాని సొసైటీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న, నిరుపేద విద్యార్థులకు, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడం కోసం బుధవారం ల్యాపటాప్ లను లను అందించడం జరిగింది. తదుపరి డిచ్పల్లి, మానవతా సదన్ లో ఉంటూ చదువుతున్న 70 మంది బాల,బాలికలకు స్కూల్ బ్యాగులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యలో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించడం జరిగింది. మానవతా సదన్ లోని విద్యార్థులు హస్త నైపుణ్యంతో తయారుచేసిన ఆర్ట్ ఫ్రేమ్ ని కలెక్టర్ కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లాకు ఉపయోగించడం అభినందనీయమన్నారు ఇంకా ముందు ముందు మరిన్ని సామాజిక సేవలను, కొనసాగించాలని కోరారు. అలాగే పద్మపాని సంస్థ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి వారి ప్రతినిధులను,



అగుమెంట్ గోల్డ్ ఫర్ ఆల్ జనరల్ మేనేజర్ సామ్యూల్ రాజ్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కాశీనాథ్ ,వారి బృందాన్ని అభినందించారు. మరిన్ని సిఎస్ఆర్ నిధులను నిజామాబాద్ జిల్లాకు తీసుకురావాలని, పద్మపాని బృందాన్ని కొనియాడారు మానవతా సదన్ లో జిల్లా విద్యాధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు నిరుపేద విద్యార్థులకు అందించినందుకు అగుమెంట్ సంస్థ , పద్మపాణి సంస్థ ప్రతినిధులను అభినందించారు . లైసెన్ ఆఫీసర్ూఖుఅంశీఅ శీటటఅఎవతీ సుధాకర్ మాట్లాడుతూ , పద్మపాణి సంస్థ ద్వారా మరిన్ని సేవలను మానవతా సదన్ కి అందించాలని, సదనంలోని పిల్లలకు విద్యా, వసతి మొదలగు అవసరాలను తీర్చాలని సంస్థ ప్రతినిధులను కోరారు అగుమెంట్ గోల్డ్ ఫర్ ఆల్ సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ, ఆగుమెంట్ గోల్డ్ ఫర్ ఆల్ సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ, భవిష్యత్తులో వారికి ఏ అవసరాలు ఉన్నా తీరుస్తామని , ఇక్కడి విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగాలను తమ కంపెనీ ద్వారా ఇప్పిస్తామని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అశోక్ కుమార్, పద్మపాణీ సొసైటీ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ప్రతినిధి విద్యా శ్రీనివాసరావు, అగుమెంట్ గోల్డ్ ఫర్ ఆల్ జనరల్ మేనేజర్ సామ్యూల్ రాజ్, అసిస్టెంట్ మేనేజర్ కాశీనాథ్, సెంట్రల్ ఇన్చార్జ్ రమేష్, జోనల్ మార్కెటింగ్ మేనేజర్ సాయికుమార్, క్లస్టర్ మేనేజర్ ప్రవీణ్ , నిజామాబాద్ బ్రాంచ్ మేనేజర్ మహేష్, నందిపేట బ్రాంచ్ మేనేజర్ నగేష్, ఆర్మూర్ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ పాల్గొన్నారు

# కేర్ హాస్పిటల్స్లో మహిళకు అరుదైన శస్త్రచికిత్స

హైదరాబాద్, మార్చి 25 (విజన్ ఆంధ్ర) : హైటెక్ సిటీలోని కేర్ హాస్పిటల్స్ వైద్యులు అరుదైన, క్లిష్టమైన శస్త్రచికిత్స ద్వారా 35 సెంటీమీటర్ల ఓవరియన్ ట్యూమర్ను విజయవంతంగా తొలగించి వేములవాడకు చెందిన 59 ఏళ్ల నల్లా లక్ష్మికి కొత్త జీవితం ప్రసాదించినట్లు కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నీలేష్ గుప్తా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రోగికి మొదట స్వల్పంగా పొత్తికడుపు వాపు, అసౌకర్యం ఉండటంతో ఆమె వైద్యులను సంప్రదించగా విపులమైన పరీక్షలు, అత్యాధునిక స్కానింగ్ ద్వారా పెద్ద పరిమాణంలో మల్టీలోక్యులేటెడ్ ఓవరియన్ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసును సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజీ డాక్టర్ వై.యుగందర్ రెడ్డి నేతృత్వంలో బహుళ నిపుణుల బృందం నిర్వహించిందని తెలిపారు. డా.వై.యుగందర్ రెడ్డి మాట్లాడుతూ రోగికి స్టేజింగ్ లాపరోటమీ నిర్వహించి, కుడి వైపు ఉన్న ట్యూమర్ తొలగింపు, ఎడమ ఓవరీ తొలగింపు(లెఫ్ట్ ఊఫోరెక్టమీ), అలాగే ఇన్ఫ్రాకోలిక్ ఓమెంటెక్టమీ వంటి సమగ్ర క్యాన్సర్ చికిత్స విధానాలు అమలు చేశామన్నారు.

## వాహనాలపై ప్రెస్ అని వేసుకునే నకిలీ జర్నలిస్టులపై రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన మార్గదర్శకాలు జారి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మార్చ్ 25నకిలీ మీడియా గుర్తింపులను అరికట్టడం, నిజమైన జర్నలిజం విశ్వసనీయతను కాపాడటం లక్ష్యంగా, గుర్తింపు పొందిన జర్నలిస్టులు మాత్రమే వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లను ఉపయోగించుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కఠినమైనమార్గదర్శకాలను జారీ చేసింది. స్టిక్కర్ నియమం గుర్తింపు పొందిన జర్నలిస్టులకు మాత్రమే వర్తిస్తుంది. నకిలీ పత్రికా గుర్తింపును దుర్వినియోగం చేస్తే జరిమానా మరియు వాహనజప్తువిధించబడుతుంది. తెలంగాణ ప్రభుత్వం మీడియా ధృవీకరణను మరింత కఠినతరంచేసింది. వాహనాలకు ప్రెస్ స్టిక్కర్లపై తెలంగాణ ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేసింది. నకిలీ మీడియా గుర్తింపులను అరికట్టడం, నిజమైన జర్నలిజం విశ్వసనీయతనుకాపాడటం లక్ష్యంగా, గుర్తింపు పొందిన జర్నలిస్టులు మాత్రమే వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లను ఉపయోగించుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కఠినమైనమార్గదర్శకాలను జారీ చేసింది. వాహనాలకు ప్రెస్ స్టిక్కర్లపై తెలంగాణ ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేసింది. ప్రెస్ స్టిక్కర్ నియమం గుర్తింపు పొందిన జర్నలిస్టులకు మాత్రమే వర్తిస్తుంది. నకిలీ పత్రికా గుర్తింపును దుర్వినియోగం చేస్తే జరిమానా మరియు వాహనజప్తువిధించబడుతుంది. తెలంగాణ ప్రభుత్వం మీడియా ధృవీకరణను మరింత కఠినతరం చేసింది. పత్రికా గుర్తింపు దుర్వినియోగం పెరగడాన్ని అరికట్టేందుకు, వాహనాలపై ప్రెస్ స్టిక్కర్ల వాడకంపై తెలంగాణ ప్రభుత్వం కఠినమైన నిబంధనలు జారీ చేసి గట్టి చర్య తీసుకుంది. ఈ కొత్త నిర్ణయంప్రకారం, అధికారికంగా గుర్తింపు పొందిన ప్రభుత్వ అక్రిడిటేషన్ కార్డులు ఉన్నజర్నలిస్టులకు మాత్రమే తమవాహనాలపై ప్రెస్స్టిక్కర్లనుప్రదర్శించడానికి అనుమతి ఉంటుంది. కొందరువ్యక్తులుజర్నలిస్టులుగా నటిస్తూ, ప్రత్యేక హక్కులు పొందేందుకు అనధికారిక పత్రికా లోగోలనుఉపయోగిస్తున్నారనే ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. ఇలాంటి దుర్వినియోగం బహిరంగ ప్రదేశాలలో గందరగోళాన్ని సృష్టించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నిజమైన మీడియా నిపుణులవిశ్వసనీయతను కూడా దెబ్బతీసిందని అధికారులు తెలిపారు. సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ ప్రకారం, కేవలం మీడియా సంస్థ గుర్తింపు కార్డు కలిగి ఉండటం ఇకపై చెల్లుబాటు కాదు. ప్రభుత్వం జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డులు ఉన్న జర్నలిస్టులు మాత్రమే ప్రెస్ మార్కింగ్‌లను చట్టబద్ధంగాఉపయోగించగలరు. ఈ నియమాన్ని ఉల్లంఘించిన వారికి భారీ జరిమానాలు విధించవచ్చు, మరియు అవసరమైతే వాహనాలను స్వాధీనం చేసుకునే అధికారంకూడాఅధికారులకు ఉంది. అధికారిక అనుమతి లేకుండా వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్', 'గవర్నమెంట్' వంటి వదాలనుఉవయోగించడాన్నికేంద్రమోటారువాహనాల చట్టం ఖచ్చితంగా నిషేధిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. ట్రాఫిక్, పోలీస్ శాఖల ద్వారా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, రాష్ట్రవ్యాప్తంగా ఈ నిబంధనను ఏకరీతిగా అమలు చేయాలని జిల్లా స్థాయి అధికారులకు సూచించారు.

## ఫిన్లాండ్ దేశం వెళుతున్న ఉపాధ్యాయునికి అభినంధనలు



జన్నారం, మార్చ్ 25 (విజన్ ఆంధ్ర) : విదేశి విద్య అధ్యయనంపై ఫైన్లాండ్ దేశం వెళ్తున్న ఉపాధ్యా యునిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినం దించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఉపాధ్యాయులను ఇంటర్నేషనల్ ఎక్స్పోజర్ విజి ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం ఫర్ టీ చర్స్ పేరిట విదేశీ విద్యా ప్రమాణాల అధ్యయనం చేయుటకు అత్యుత్తమ విద్య బోధన అధ్యయనం కోసం రాష్ట్రంలోని 28 మంది ఉపాధ్యాయులను ఫిన్లాండ్ దేశం పంపిస్తుంది. దానిలో భాగంగా జ న్నారం మండలంలోని కిష్టపూర్ గ్రామ ఉన్నత పా ఠశాల స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న దాముక కమలాకర్ ఎంపిక కావడం పట్ల బుధవా రం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పటు చే సి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య,మం డల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ వాసాల నరేష్, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్పర్సన్ మంగ, ఉపాధ్యాయులు జాడి మురళి, గోవర్ధన చారి, కొట్టే రాజన్న, బుచ్చి లింగయ్య బి ప్రకాష్,నగేష్, మణెమ్మ,జ్యోతిశీల, అశోక్, నరహరి శర్మ,వాసు, కాంతయ్య, శ్రీనివాస్, రజిత రాణి, సుస్మిత, అజీమ్, స్వప్న, శేఖర్, అశోక్,చంద్రకళలు కమలాకర్ ను అభినందించారు.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

**రోడ్డుపై బాధ్యతగా వెళ్లండి – క్షేమంగా ఇంటికి తిరిగి రండి**

**100 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు**

**"అరైవ్ అలైవ్ 2.0" లో భాగంగా కార్యక్రమం**

**ఆటో డ్రైవర్లు తప్పకుండా యూనిఫామ్ ధరించాలి**

**ఆటోలలో డ్రైవర్ సీట్ పక్కన ఎవరు ఉండకూడదు**

**– ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 25, (విజన్ ఆంధ్ర) రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రాష్ట్ర డిజిపి డి శివధర్ రెడ్డి చే ప్రారంభించబడిన "అరైవ్ అలైవ్ 2.0" కార్యక్రమం సందర్భం గా బుధ వారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎస్టియు భవన్ నందు పట్టణంలోని ఆటో డ్రైవర్లకు టాక్సీ డ్రైవర్లకు ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ డిఎస్పి మాట్లాడుతూ..... డిఫెన్సివ్ డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల లో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్క ఆటో యజమాని "అభయ మై టాక్సీ ఇస్ సేఫ్" అనే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, దీని ద్వారా లక్ష రూపాయల ప్రమాద బీమా కల్పిస్తుందని తెలిపారు. డ్రైవర్లకు ఎలాంటి అనుమానాస్పద సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 చేసి ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్షలలో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన 100 మంది ఆటో, టాక్సీ డ్రైవర్లు పాల్గొన్నట్లు తెలిపారు. వీరందరికీ ఆదిలాబాద్ లోని వైద్యులచే వైద్య పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు తప్పకుండా యూనిఫామ్ ధరించాలని తెలిపారు. అదేవిధంగా ఆటో డ్రైవర్ సీటు పై డ్రైవర్ మాత్రమే ఉండేలా చూసుకోవాలని, డ్రైవర్ సీట్ పక్కన ఎవర్ని ఉంచరాదని తెలిపారు. డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని తెలియజేశారు. అదేవిధంగా పరిమితికి మించి ప్రయాణికులతో వాహనాలను నడుపవద్దని తెలిపారు. ఆటోలు, వాహనాల ద్వారా నేరాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు,కర్రె స్వామి, ప్రణయ్, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూ 5 భోజనానికి సౌకర్యాలు కల్పించకపోతే ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడి చేస్తాం

## – మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 25 విజన్ ఆంధ్ర మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పేదల ఆకలి తీర్చే కార్యక్రమానికి కనీస సౌకర్యాలు కల్పించకపోతే ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడి చేస్తామని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. బుధవారం రూ 5 భోజన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాల నుంచి వచ్చే వారికీ.. పట్టణంలోని పేదలకు డబ్బులు ఉన్న లేకున్నా భోజనం పెట్టేందుకు రూ. 5 భోజనం బస్టాండ్ వద్ద ప్రారంభించాము. గతంలో డబ్బులు లేకున్నా భోజనం పేద ప్రజలకు పెట్టాము. ఇక్కడే భోజనం సిద్ధం చేసేందుకు పెద్ద భోజనశాల కోడూరు వద్ద ఏర్పాటు చేసాము. పేదలు గౌరవంగా తినేందుకు షెడ్ ఏర్పాటు చేసాము.. అవసరం అయితే అప్పుడప్పుడు టూరిజం కాంప్లెక్స్ వినియోగించుకున్నారు. మెడికల్ కాలేజీ.. ఇతర నిర్మాణాల కారణంగా వాటిని తొలగించి తాత్కాలిక ఏర్పాట్లు చేసాము. నిర్మాణం పూర్తి అయితే పూర్తి వసతులు కల్పించాలని అనుకున్నాం. దాని కోసమే అప్పుడు తాత్కాలిక ఏర్పాట్లు చేసాము.. అప్పుడు చేసిన ఏర్పాట్లు తప్ప రెండున్నర ఏండ్లలో ఏమి వసతులు కల్పించలేదు. టెంట్లు చిరిగిన.. రోడ్ల మీదకు పేదల భోజనం వచ్చిన కండ్లకు కనిపించలేదు. కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ ఇక్కడే తిరుగుతున్నారు, కాని చిరిగిన టెంట్లు పేదల కష్టలు కనిపించడం లేదా ఫుట్ పత్ మీదకు భోజనం తీసుకువచ్చారు. పేదవాడి ఆత్మగౌరవం దెబ్బతిన్నది. అన్ని కులావృతుల గురించి ప్రస్తుత తరలకు తెలిసేలా ఫౌంటేన్.. బొమ్మలు ఏర్పాటు చేస్తే కనీసం దాన్ని పట్టించుకోవడం లేదు. బొమ్మలు కళావిహీనంగా మారాయి.. ఫౌంటైన్ పని చేయడం లేదు.. కుల వృత్తుల మీద ఇంత చిన్న చూప మీకు. టెంట్ వేసి పేదలకు భోజనం పెట్టకుంటే మీ కార్యాలయాలు ముట్టడిస్తాం నిధుల సమస్య రాకూడదని ముడా ఏర్పాటు చేసాము.. దానిలో నిధులు ఉన్నాయి.. వాటిని వినియోగించి శాశ్వత వసతులు కల్పించవచ్చు. రేపటిలోగా పేదలు ఆత్మగౌరవం గా భోజనం తినేందుకు వసతులు కల్పించకుంటే..నేనే అవసరమైన వసతులు కల్పిస్తాను. లేదంటే శ్రీనివాస్ గౌడ్ వేసిండు.. ఆయన ఆనవాళ్లు కనిపించవద్దని తీసివేస్తారా. నా ఆనవాళ్లు కనిపించవద్దని అనుకుంటున్నా వాళ్ళు 1000 పడకల అస్పత్రి నెలమట్టం చేస్తారా??.. విస్తరించిన రోడ్డు చిన్నగా చేస్తారా..? ఇలాంటి ఆలోచనలు మానుకొని పేదలకు మేలు చేసే పనులు.. నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని దయచేసి రాజకీయం చేయవద్దని కోరారు.

# ఇందిరమ్మ రాజ్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారం ఏది..!

## రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులపై ఖండన ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు : ఖమ్మంపాటి శంకర్



ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మార్చ్25,(విజన్ ఆంధ్ర)ఇందిరమ్మ రాజ్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారం ఏదని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాడు శంకర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్ష్ షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలను చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న వసతి గృహాల విద్యార్థుల మెస్ బకాయిలు విడుదల చేయాలని,రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ బుధవారం చలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా విద్యా రంగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి చేరవేసేందుకు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులపై పోలీసుల దౌర్జన్యం అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నశించాలని తక్షణమే అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను భేషరతుగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు న్నర సంవత్సరాలు గడిచిన విద్యారంగ సమస్యలు చెప్పకుండా మంటే తెలంగాణలో విద్యాశాఖ మంత్రిని నియమించలేని అసమర్థత పాలన తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ లతో విద్యా వ్యవస్థను అభివృద్ధి చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. కన్నతల్లి కన్నంపెట్టలేనోడు పిన్నతల్లికి బంగారు గాజులు చేపిస్తాన్నట్టు ఉందన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మిర్యాలగూడ,నాగార్జున సాగర్, దేవరకొండ,నియోజకవర్గాలలో ఎస్ఎఫ్ఐ నాయకుల ఇండ్లకు వెళ్లి మరి అరెస్టు చేస్తున్నారంటే పాలక ప్రభుత్వం విద్యారంగం పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందో అర్థమవుతుందన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచన చేసి రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని,లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి పట్టినగతే పడుతుందని ఈ సందర్భంగాహెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం చేసేంతవరకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పోరాడుతుందన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన పోలీసులతో అక్రమ అరెస్టులు చేసిన అక్రమ కేసులు బనాయించిన,అదరదు బెదరదన్నారు. ముఖ్యమంత్రి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ,పోలీస్ ల అక్రమ అరెస్టులను విద్యావంతులు,మేధావులు ఖండించాలని కోరారు

## పోనకల్, జన్నారం గ్రామాలలో ఆడిషినల్ కలెక్టర్ పర్యటన

జన్నారం, మార్చ్ 25 (విజన్ అంధ్ర) : పోనకల్, జన్నారం గ్రామాలలో ఆడిషినల్ కలెక్టర్ చంద్రయ్య పర్యటించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్య క్రమంలో భాగంగా బుధవారం రోజున జన్నారం మండలంలోని పోనకల్, జన్నారం గ్రామపంచాయ తీల పరిధిలో జరుగుతున్న శానిటేషన్ పనులను, పివిపి పార్క్, నర్సరీలను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణాలను మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ చం ద్రయ్య పరిశీలించి రికార్డులను పరిశీలించారు. వే సవి తీవ్రత దృశ్య మొక్క లు ఎండి పోకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించా రు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి సందర్శించి వివరాలను అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు జక్కు సుష్మ భూమేష్, అజ్మీరా కళావతి నందు నాయక్, తహ సీల్దార్ రామ్మోహన్, ఎంపిడిఓ ఉమర్ షరీఫ్, ఎంపి ఓ జలంధర్, డాక్టర్ ఉమశ్రీ, హౌసింగ్ ఎఇ లయక త్ అలీ,ఆర్ డ బ్ల్యు ఎస్ ఏఇ నందన్ వర్మ, పోన కల్ ఉపసర్పంచ్ అప్పాల జలపతి, పంచాయతీ కార్యదర్శి రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్ కుమార్, ఆయా గ్రామాల వార్డు సభ్యులు ,గ్రామ పంచాయ తీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాతృత్వం ఒక వరం చట్టబద్ధమైన దత్తతే శ్రేయస్కరం



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 25 (విజన్ ఆంధ్ర)మాతృత్వం ఒక వరమని, దానికి చట్టబద్ధమైన దత్తత మార్గమే శ్రేయస్కరమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బుధవారం కంచరకుంటలోని మహిళాభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రత్యేక దత్తత విభాగాన్ని సందర్శించిన కలెక్టర్, కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ నిబంధనల ప్రకారం ఎంపికైన శిశువును హనుమకొండ జిల్లా వడ్డేపల్లికి చెందిన దంపతులకు దత్తతగా అప్పగించారు. ఆ దంపతులు నాలుగు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేసుకున్నట్లు, సీనియారిటీ ఆధారంగా నాలుగు నెలల శిశువును దత్తతగా అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్రమ దత్తత చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడ కూడదని సూచించారు. ప్రతి దత్తత కూడా కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ నిబంధనలకు అనుగుణంగా జరగాలని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజ మాట్లాడుతూ, ప్రత్యేక దత్తత విభాగం ద్వారా 2007 సంవత్సరం నుండి ఇప్పటివరకు దేశీయ దత్తత కింద 220 మంది పిల్లలను, విదేశీ దత్తత కింద అమెరికా, మాల్టా, ఇటలీ, దుబాయి వంటి దేశాలకు 12 మంది పిల్లలను దత్తతగా ఇవ్వడం జరిగినట్లు తెలిపారు. కలెక్టర్ శిశు గృహంలో ఉన్న పిల్లలతో ముచ్చటించి, దత్తతకు అందజేయబడిన శిశువును ఎత్తుకొని ఆప్యాయంగా పలకరించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, ఇంచార్జి జిల్లా శిశు పరిరక్షణ అధికారి ఎస్. ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం. మౌనిక, శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ అనుముల మాధవి, సోషల్ వర్కర్ సంగి చైతన్య, నర్స్ పుల్ల మౌనిక మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ కి శంకుస్థాపన చేసిన డిప్యూటి మేయర్ ఎమ్మెస్సార్



మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 25 విజన్ ఆంధ్ర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ బండ మీదిపల్లిలో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్‌కి డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి బుధవారం కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు, అనంతరం చిట్టెమ్మ ఇందిరమ్మ గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. 26వ డివిజన్‌లో సాంబయ్య ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం రాజీవ్ గృహ కల్పలో నూతనంగా ఏర్పాటు చేసిన 25 KV ట్రాన్స్ఫార్మర్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా MSR మాట్లాడుతూ 11వ డివిజన్ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మహబూబ్ నగర్ పట్టణానికి రోల్ మోడల్ గా మారుస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గిరి గౌడ్,ముజీబ్, రఘు,మైత్రి యాదయ్య, భారత్, యాదవ్ సంగం అధ్యక్షుడు జంగయ్య యాదవ్, కుమార్, జగదీష్, బుచ్చయ్య, సుమో శ్రీను, తెలుగు యాదయ్య, వీ. తిరుపతయ్య గౌడ్, కాశీమ్, వడ్డే సంజీవ, జకీర్, ప్రభాకర్, అబిద్, కార్యకర్తలు, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తులు చేసుకోండి

## – జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 25 విజన్ ఆంధ్ర జిల్లాలోని షెడ్యూల్డు కులాలకు స్వయం ఉపాధి అవకాశాలు ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో షెడ్యూల్డు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26" క్రింద రూ. 1.00 లక్ష రూపాయల వరకు ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు (90% సబ్సిడీ), రూ. 3.00 లక్షల విలువ గల త్రిచక్ర ఎలక్ట్రికల్ ఆటో (ప్యాసింజర్/ గూడ్స్) వాహనాలు (70% సబ్సిడీ) మరియు రూ. 3.00 నుండి రూ. 7.00 లక్షల (రూ. 5.00 లక్షల వరకు 60% సబ్సిడీ) విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ మరియు వ్యవసాయ అనుబంధ, పశు సంవర్ధక, పట్టు పురుగుల పెంపకం/ ఉద్యానవన, చిన్న నీటి పారుదల విద్యుదీకరణ యూనిట్లకై ఆన్లైన్ పోర్టల్ లో https://tgobmmsnew.cgg.gov.in ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. 21-50 సం,,లు కల అభ్యర్థులు ఉపాధి హామీ పథకాలకు మరియు 21-60 సం,,లు కల అభ్యర్థులు భూసంబంధ, వ్యవసాయ/ సోలార్ పరికరాల, పశు సంవర్ధక, పట్టు పురుగుల పెంపకం/ఉద్యానవన, చిన్న నీటి పారుదల మరియు విద్యుదీకరణ యూనిట్లకు భూమి కలిగి ఉండవలెను. అభ్యర్థి సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1.50 లక్షలు మరియు పట్టణ/ మున్సిపాలిటీ ప్రాంతాల వారికి రూ. 2.00 లక్షలు మించి ఉండరాదు. మీ-సేవ నుండి పొందిన కులం, ఒక సంవత్సరం లోపు ఆదాయ ధృవపత్రం, ఆధార్ కార్డ్ మరియు ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ (FSC Card), డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన దారిద్ర రేఖకు దిగువన (ధ్రీూ) కల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనగలరు. అర్హత ఆసక్తికల షెడ్యూల్డు కులాల అభ్యర్థులు TGOBMMS ఆన్లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును. ఈ నమోదు ప్రక్రియ తేదీ. 26.03.2026 నుండి 02.04.2026 వరకు అందుబాటులో ఉంటుంది. ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకున్నవారు సంబంధిత పత్రాలు ఎస్.సి. కార్పొరేషన్ కార్యాలయం, మహబూబ్ నగర్ జిల్లా, రూమ్ నెం. 105, మొదటి అంతస్తు, సమీకృత జిల్లా ఆఫీసుల కార్యాలయము, కలెక్టరేటు (IDOC) నందు (2) జిరాక్స్ కాపీలు సమర్పించగలరు. ఇతర వివరములకు 9849905996 నందు సంప్రదించవలసినదిగా తెలిపారు.

# ప్రభుత్వ పథకాల లక్ష్యాలను పూర్తి చేయాలి

## నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్,

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 25జిల్లాలోని అర్హులైన రైతులందరికీ పంట రుణాలను విరివిగా అందించాల, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో ఉన్న నేపథ్యంలో బ్యాంకుల అనుసంధానంతో అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రాధాన్య పథకాలతో పాటు అన్ని పథకాల గ్రౌండింగ్ లక్ష్యాలను బ్యాంకర్లు తప్పనిసరిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్ సూచించారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన డిసెంబర్ త్రైమాసిక లక్ష్యాల సాధనపై బ్యాంకుల నియంత్రణ అధికారులు, జిల్లా అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం బ్యాంకుల సహకారంతో పలు పథకాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ప్రత్యేకించి వ్యవసాయ రుణాలు, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారవేత్తలకు ఇచ్చే రుణాలు, టర్మ్ లోన్లు, అలాగే DRDA, MEPMA, SC, ST, BC కార్పొరేషన్ల ద్వారా అందించే రుణాల గ్రౌండింగ్ విషయంలో బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. గ్రామీణ స్వయం ఉపాధి సంస్థల ద్వారా శిక్షణ పొందిన అతి పేదవారు రుణాల కోసం చేసిన దరఖాస్తులను బ్యాంకులు ఆలస్యం చేయకుండా మంజూరు చేయాలని కోరారు. అలాగే గృహ నిర్మాణం, విద్యా రుణాలు వంటి ప్రాధాన్యత రంగాలలో రుణాల మంజూరును వేగవంతం చేయాలని ఆదేశించారు. చిన్న, మధ్య తరహా ఔత్సాహిక వ్యాపారవేత్తలకు రుణాల విషయంలో బ్యాంకులు తమ లక్ష్యాలను త్వరగా సాధించాలని, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు విద్యా రుణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మెప్మా, సెర్ప్, రాజ, రా, దీజ కార్పొరేషన్ల ద్వారా అమలు చేసే పథకాల లక్ష్యాలను ఈ నెల 30లోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాల గ్రౌండింగ్, పెండింగ్ అంశాలు మరియు ఎదురవుతున్న సమస్యలను అదనపు కలెక్టర్, బ్యాంకర్ల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ 2026 27 సంవత్సరానికి సంబంధించిన నాబార్డ్ ప్రొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని ఆవిష్కరించారుఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, ఆర్బిఐ మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ ఆర్వో మనోహర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆశీస్ రంజన్, ఎస్బిఐ రాకేష్ , టి జి బి మేనేజర్ దేవుల్ల, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ గోపాల్ నాయక్, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, వివిధ శాఖల అధికారులు బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత వృత్తి విద్య

### ఉపాధి అవకాశాలకు కొత్త దారి

కొత్తగూడెం బ్యూరో మార్చి 26(విజన్ ఆంధ్ర): సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత వృత్తి విద్యా శిక్షణ అందించనున్నట్లు కొత్తగూడెం ఏరియా జీ.యం. ఎం. శాలేం రాజు తెలిపారు. జీ.యం.ఆర్. వరలక్ష్మి సెంటర్ ఫర్ ఎంపవర్‌మెంట్ & లైవ్లీహుడ్స్ సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృత్తి విద్యా కోర్సులు యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణలను విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కోర్సుల్లో పాల్గొనే అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పించడంతో పాటు, సాఫ్ట్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, బేసిక్ కంప్యూటర్ శిక్షణ అందించబడుతుంది. శిక్షణ పూర్తిచేసిన వారికి ఇండస్ట్రీ గుర్తింపు పొందిన సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగ అవకాశాల్లో సహకారం అందించనున్నారు.18 నుండి 28 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు కొత్తగూడెం ఏరియా సింగరేణి వి.టి.సి వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## బీసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీపల్లి పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 25 (విజన్ ఆంధ్ర): దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రభుత్వ పాఠశాలలో బీసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ బీసం గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను బీసం ఫౌండేషన్ అధినేత బీసం రమాదేవి బుధవారం ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యులు లయన్ అశ్విని చంద్ర శేఖర్ చేసిన అభ్యర్థన మేరకు లక్ష్మీ పల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేసిన 500 లీటర్ల సామర్థ్యం కలిగిన మినరల్ వాటర్ ప్లాంట్ ను యం ఈ ఓ బలరాం, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం కె.నాగేంద్రమ్మ, సర్పంచ్ లక్ష్మీ అంజనేయులు, ఉప సర్పంచ్ ఆత్మకూరి కవిత నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి బీసం ఫౌండేషన్ అధినేత బీసం రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు అందించాలనే సంకల్పంతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే వాటర్ ప్లాంట్ ను వినియోగించుకొని సురక్షితమైన నీటిని త్రాగాలని కోరారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. లక్ష్మీ పల్లి ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి మరింతగా తోడ్పాటు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఎం.ఈ.ఓ. బలరాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందు కు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉన్నతికి ప్రభుత్వం చేస్తున్న కృషితో పాటు దాతలు కూడా



తమ వంతు సహకారం అందించాలని కోరారు.స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం కె. నాగేంద్రమ్మ మాట్లాడుతూ బీసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఫౌండేషన్ సేవలను మరింతగా విస్తరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ పెద్దమోని లక్ష్మీ అంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి విద్యార్థుల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా చేస్తుందని అన్నారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. పాఠశాల విద్యార్థుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ఉపసర్పంచ్ కవిత నాగేశ్వర్ రెడ్డిలి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు.దాతల సేవలను విద్యార్థులు వినియోగించు కోవాలని కోరారు.బీసం ఫౌండేషన్ సేవలు భేష్- లయన్ అశ్విని చంద్ర శేఖర్ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బీసం ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పాఠశాల ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యులు లయన్ అశ్విని చంద్ర శేఖర్ అన్నారు. లక్ష్మీ పల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరును అందించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఈ మేరకు ఆయన బీసం ఫౌండేషన్ అధినేతలైన బీసం రమాదేవి, బీసం హరీష్ రెడ్డి, పూర్ణిమ, సత్యధీర్ రెడ్డి, కార్తిక్ లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వాటర్ ప్లాంట్ దాత బీసం రమాదేవిని శాలువ , పూల మాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్ యం లు కేకే శ్రీనివాస్, ఎస్. కల్పన, బీసం ఫౌండేషన్ డైరెక్టర్ నారాయణ రెడ్డి, విద్యాభిమానులు గీత,మాజీ సర్పంచ్ రాందేవ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నాగేష్, గ్రామ పెద్దలు పెద్ద మోని ఆంజనేయులు, రాం రెడ్డి, ఎ. నాగేశ్వర్ రెడ్డి,బోయ రాములు, రాజు, భాస్కర్ రెడ్డి,తపస్ మండల అధ్యక్షులు తూడి నాగేశ్వర్ రెడ్డి, పి ఆర్ టి యు టి మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్,విజయ లక్ష్మీ, సుజాత, మురళీధర్, శ్రీనివాస్, శంకర్, మదన్, నాగేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్,విద్యా వాలంటర్ కొండన్న, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మద్య మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం

### డిఫెన్స్ డ్రైవింగ్ తో ప్రమాదాలు నివారించవచ్చు..

### పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య..



సూర్యాపేట మార్చి 25 (విజన్ ఆంధ్ర): ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రక్షణ అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం దీనిలో భాగంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య అన్నారు.బుధవారం సూర్యాపేట పట్టణ పోలీసులు ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పట్టణ సిఐ వెంకటయ్య వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని, నేరమని తెలిపారు. డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చని అన్నారు. ప్రయాణ సమయంలో వాహనాలు నడిపేవారు రోడ్డుపై పరిస్థితిని అంచనా వేసి ముందుకు సాగాలని తెలిపారు. నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపిన మధ్యమధ్యలో వాహనాలు నడిపిన జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తు వల్ల ఎదుటివారి కూడా ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పోలీసు సూచనలను పాటించాలని అన్నారు. ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.

# పెట్రోల్,డీజిల్ తో పాటు గ్యాస్ కొరత లేదు

రాష్ట్రంలో సరిపడా ఇంధన నిలువలు
ఏ ఒక్కరూ గందరగోళంలో పడకండి
వదంతులతో ఆందోళన చెందకండి
రాష్ట్ర ప్రజలకు మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్బోధ
తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రాంగణం

వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 25 (విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్,ఎల్.పి.జి కొరత ఉత్పన్నమయ్యే ప్రసక్తేలేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధానంగా హైదరాబాద్ లో డీజిల్,పెట్రోల్ బంక్ ల వద్ద పెద్ద ఎత్తున ఉన్న క్యూలను చూసి పెట్రోల్,డీజిల్,ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇంధన వనరులతో పాటు ఎల్.పి.జి కొరత అంటూ వస్తున్న వదంతులతో ప్రజాలేవరు గందరగోళంలో పడొద్దని ఆయన ఉద్బోధించారు. ఈ మేరకు రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తో కలసి ఆయన మీడియాతో ముచ్చటించారు. రానున్న మూడు నెలలకు సరిపడా నిల్వలు ఉన్నాయని జరుగుతున్న వదంతులతో ఏ ఒక్కరూ అయోమయంలో పడొద్దని ఆయన ఉద్బోధించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్,భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ తో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీలు ఇంధన సరఫరాలను గణనీయంగా పెంచాయని ఆయన పేర్కొన్నారు. డిమాండ్ నీ మించి సరఫరా కొనసాగుతోందని,ఈ రోజు 17,246 కిలో లీటర్ల డిమాండ్ ఉండగా 17,898 కిలోలీటర్ల సరఫరా జరగడమే ఇందుకు నిదర్శనమన్నారు. అంటే 652 కిలో లీటర్ల అదనపు నిల్వ మిగిలిందన్నారు.దీనికి తోడు అదనంగా 16,000 కిలోలీటర్ల ఇంధనం నిల్వ ఉంచడంతో పాటు 1200 అదనపు ట్యాంకర్లను వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు.వినియోగదారులు గందరగోళంలో పడి పెద్ద ఎత్తున కొనుగోళ్లు చేయడంతొ రోజు వారి డిమాండ్ ఒక్కసారిగా 25% పెరిగినా రోజువారీ సరఫరాలో సగటున పోల్చిచూసినపుడు కుడా ఎక్కడా అంతరాయం కలుగ కుండా అదనంగా 22% అందుబాటులో ఇంధన వనరులు నిల్వలు ఉన్నాయని ఆయన తెలిపారు.అయితే కొన్ని పెట్రోలు బంక్ లకు నిర్ణిత సమయానికి ట్యంకర్లు చెరుకోక పోవడంతో ఆయా బంక్ లలో నో-స్టాక్ బోర్డులు వెలుస్తున్నాయన్నారు.వాస్తవంగా మాత్రం ఎంత మాత్రం కొరత లేదని ఆయన పునరుద్ఘాటించారు. అయితే అదే సమయంలో షికార్లు చేస్తున్న పుకార్లను నమ్మి వినియోగదారులు కంటైనర్లలో,డబ్బాలలో పెట్రోల్, డీజిల్ ని తీసుకెళ్లడం పూర్తిగా చట్టవ్యతిరేకమైన చర్య అని అంతకుమించి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. పెట్రోలియం నిలువలు రానున్న 65 రోజులకు సరిపడా ఉన్నాయని,సరఫరాలో ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకుండా ఉండేలా నిరంతరం కొనసాగేందుకు వీలుగా ఓజిసి లైన్ ను విస్తరించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర రాజధానిలో 596 పెట్రోల్ బంక్ లు నిరంతరాయంగా పని చేస్తున్నాయని,హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలో ఎక్కడ కుడా కొరత లేదని,అహ్మదాబాద్, సూరత్,బెంగుళూరు,ధారవాడ ,బెల్గాం వంటి నగరాలలో కూడ ఇదే పరిస్థితి ఉత్పన్నమయ్యాయన్నారు. ఎల్.పి.జి విషయంలో ఎటువంటి కొరత లేదని,కాకపోతే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంతమేర సమస్య ఉన్నట్లు గుర్తించమన్నారు. ఇదే సందర్భంలో అక్రమంగా వినియోగిస్తున్న 2,952 కమర్షియల్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.పెట్రోల్,డీజిల్ గృహ వినియోగదారులకు అవసరమైన ఎల్.పి.జి సమృద్ధిగా అందుబాటులో ఉందని,ప్రజలేవరు అయోమయానికి గురి కావొద్దని,వదంతులను ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మొద్దని రాష్ట్ర ప్రజలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

## సొసైటీ ఆస్తులు అప్పగించమంటే వ్యక్తిగత దూషణలా...?

### పొన్నం రవి గౌడ్ దంపతులు బాలరాజ్ కు క్షమాపణలు చెప్పాలి

### బోడుప్పల్ గౌడ సంఘం నాయకుల డిమాండ్



బోడుప్పల్, మార్చి 25 (విజన్ ఆంధ్ర):సొసైటీ అభివృద్ధి పేరుతో అక్రమాలకు పాల్పడుతూ, వాటిపై ప్రశ్నించిన వారిపై వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని బోడుప్పల్ గౌడ సంఘం నాయకులు తీవ్రంగా విమర్శించారు. గురువారం బోడుప్పల్ సర్కిల్‌లో ఎల్లగొని బాల్‌రాజ్ గౌడ్ నివాసంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూసొసైటీకి చెందిన ఆస్తులను సొసైటీ పేరుకు అప్పగించమంటే దానిని వ్యక్తిగత దూషణగా చూపించడం అనర్థకమని అన్నారు. సొసైటీ అంశాలపై మాట్లాడే ధైర్యం లేకపోవడంతోనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.బోడుప్పల్ గౌడ సంఘానికి చెందిన ఆస్తులు కొందరి వ్యక్తిగత పేర్లలో ఉండటం అనైతికమని, వెంటనే వాటిని సొసైటీ పేరుకు మార్చి ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమాలపై ప్రశ్నించడం ప్రజాస్వామ్య హక్కు అని, దానికి బదులుగా వ్యక్తిగత ఆరోపణలు చేయడం తగదన్నారు.ఎల్లగొని బాల్‌రాజు గౌడ్‌పై చేసిన ఆరోపణలను బుజువు చేయాలని, లేకపోతే వెంటనే క్షమాపణ చెప్పాలని పొన్నం రవి గౌడ్ దంపతులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలతో పాటు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రాజకీయంగా మీ తాతతోనే తలపడిన వ్యక్తి బాల్‌రాజు గౌడ్ అని పేర్కొంటూ, వ్యక్తిగతంగా దూషించడం తగదన్నారు. గౌడ సంఘానికి చెందిన నిధులు, ఆస్తుల విషయంలో స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు.సభ్యుల హక్కులను కాపాడటానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లగొని బాల్‌రాజు గౌడ్, కొత్త చక్రపాణి గౌడ్,బందారం నగేష్ గౌడ్, కూరేళ్ల అశోక్ గౌడ్,చంద్రగొని నరహరి గౌడ్, బందారపు శ్రీనివాస్ గౌడ్, బందాపు శ్రీధర్ గౌడ్, వర్కాల శివకిషోర్ గౌడ్, బజార్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ లైబ్రరీ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్




ఖమ్మం, మార్చి 25 ( విజన్ ఆంధ్ర): బుధవారం స్థానిక బస్ డిపో రోడ్ లోని జిల్లా గ్రంథాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైబ్రరీ ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు భవనం, చుట్టూ ప్రహరీగోడ, టాయిలెట్ల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నిర్మితమవుతున్న నూతన రెండు అంతస్థుల భవనంతో పాటు విద్యార్థులకు, అభ్యర్థులు, పాఠకులకు కావాల్సిన వసతుల ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనుసంధానంగా ప్రహరీ గోడ, గేట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రంథాలయంలోని రీడింగ్ రూమ్ లలో తిరుగుతూ కావాల్సిన వసతుల అవసరాలను కలెక్టర్ గుర్తించారు. అక్కడ ఉన్న పాఠకులతో, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలి, ఏమైనా అవసరాలు కావాలా వివరాలు అందిస్తే పది రోజుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, యుద్ధ ప్రాతిపదికన లైబ్రరీ అదనపు భవనం, నిర్మాణ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అన్నారు. అభ్యర్దులు, విద్యార్థులకు అనువైన అధునిక వసతులతో చేపట్టిన నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించి ప్రతి సంవత్సరం అప్ డేట్ అయిన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, ఎప్పటికప్పుడు పాతవి మార్చాలని, పాఠకులు యువకులతో చర్చించి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ప్రతి విభాగం వారీగా అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ గ్రంథాలయ నిర్వాహకులకు సూచించారు. గ్రంథాలయంలో వివిధ రకాలైన పుస్తకాలు అన్ని రంగాల్లో రాణించే విధంగా కృషి చేసేందుకు దోహదపడుతాయని అన్నారు. కొత్త రకం ఛాలెంజ్ తో ప్రాక్టికల్ లర్నింగ్ ద్వారా ఆలోచన శక్తి పెంపొందించి పోటీ పరీక్షలకు ఉపయోగపడుతాయని తెలిపారు. లైబ్రరీ లోని పలు వార్తాపత్రికలు, సాహిత్యంతో విజ్ఞానాన్ని పొందవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా విద్యార్థులు, యువత గ్రంథాలయాల సేవలను ఉపయోగించుకుని తమ భవిష్యత్తును గమ్యాలను చేరుకోవాలని తెలిపారు.

## హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు, జరిమానా



ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మార్చ్ 25,(విజన్ ఆంధ్ర): 8 ఏళ్ల క్రితం నల్లగొండలో సంచలనం సృష్టించిన తలమండెం వేరు చేసిన హత్య కేసు పై నల్లగొండ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది.పాత కక్షలతో పలకూరి లింగస్వామిని హత్య చేసి,మొండెం నుంచి తలను వేరుచేసి బొట్టుగూడ చౌరస్తా జెండా దిమ్మపై వేసిన విషయం తెలిసిందే,ఈ ఘటన అప్పట్లో సంచలనం గా మారింది. ఈ హత్య కేసును నల్లగొండ జిల్లా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఆధారాలను పరిశీలించిన ప్రత్యేక ఎస్సీ,ఎస్టీ విచారణ కోర్టు-శ్రీశ్రీ,అదనపు సెషన్స్ న్యాయమూర్తి బుధవారం కీలక తీర్పును నిచ్చింది.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వివరాలు వెల్లడించారు. మృతుని సోదరుని ఫిర్యాదు మేరకు నలగొండ టూ టౌన్ పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు.ఈ హత్య నేరంలో ఏ-1నిందితుడుగా ఉన్న మొహసిన్ ఖాన్ ఇప్పటికే మృతి చెందాడు.ఏ-2 నిందితుడు మహమ్మద్ ధర్వేష్ మోహియుద్దీన్ (అలియాస్) నాయబ్‌కు జీవిత ఖైదు ను జిల్లా కోర్టు విధించింది.దీర్ఘకాలంగా కొనసాగిన కేసులో తీర్పు వెలువడింది.బాధిత కుటుంబానికి న్యాయం జరిగింది.ఈ కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా కృషిచేసిన ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్-శ్రీ ఆర్.అఖిల,అప్పటి దర్యాప్తు అధికారులు సీఐడి.మధు,ఎన్.వెంకటేశ్వర్, మహబూబ్ బాషా,డీఎస్పీ శివరాం రెడ్డి,నలగొండ టూ టౌన్ సిఐ ఎన్,రాఘవరావు,ఎస్ ఐ వై.సైదులు,సి డి ఓ సుమన్, కోర్టు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ నరేందర్,మల్లికార్జున్ లను ఎస్పీ అభినందించారు.పాలకూరి లింగస్వామి హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడేలా సహకరించిన జిల్లా పోలీసులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ప్రతాపరుద్ర దేవుడి జయంతి వేడుకలు

హన్మకొండ జిల్లా మార్చ్ 25(విజన్ ఆంధ్రప్రతినిధి ) : హనుమకొండ జిల్లాలోని చారిత్రక కట్టడం అయిన రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయ ప్రాంగణంలో కాకతీయ సామ్రాజ్య మహారాజు ప్రతాపరుద్ర దేవుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువ నాయకుడు దేవర విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, యువతీ యువకులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, అనంతరం ప్రతాపరుద్రుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన వీరత్వం, పరాక్రమం, పరిపాలనా దక్షతను స్మరించుకుంటూ పలువురు నాయకులు ప్రసంగించారు. కాకతీయుల సువర్ణ యుగాన్ని గుర్తుచేసుకుంటూ, ప్రతాపరుద్రుడి చరిత్ర ప్రతి తెలుగు వాడికి గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణురెడ్డి , ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, ఎంతో ఘనకీర్తి పొందిన ప్రతాపరుద్రుడి చరిత్రను వెలుగులోకి తీసుకువచ్చి రానున్న తరాలకు ఆదర్శంగా నిలిచేలా ఈ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతి డివిజన్‌లో ఇటువంటి ఉత్సవాలు నిర్వహించి ప్రజలకు తమ వారసత్వ సంపదపై అవగాహన



కల్పించాలని ఆకాంక్షించారు.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, కాకతీయులు గొలుసుకట్టు చెరువులు నిర్మించి శతాబ్దాల క్రితమే రైతులకు సాగునీరు, త్రాగునీరు అందేలా అనేక జలాశయాలు నిర్మించారని తెలిపారు. ఆధ్యాత్మికత కోసం దేవాలయాలను నిర్మించి ప్రజలు ప్రశాంతంగా జీవించే విధంగా సమాజాన్ని తీర్చిదిద్దారని అన్నారు.వేయి స్తంభాల దేవాలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ మాట్లాడుతూ, క్రీ.శ. 1296 నుండి 1326 వరకు ప్రతాపరుద్రుడు కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించాడని తెలిపారు. ఆయన గొప్ప వీరుడు, పండితుడు, దయాదాక్షిణ్యాలు కలిగిన రాజుగా చరిత్రలో నిలిచాడన్నారు. ఢిల్లీ సుల్తాన్ అల్లావుద్దీన్ ఆధీనంలోని మాలికాఫూర్ సేనపై వీరోచితంగా పోరాడి విజయం సాధించినట్లు వివరించారు. కాకతీయుల కాలంలో సాహిత్యం, వాస్తు, శిల్పకళ, సంగీతం, నృత్యం వంటి రంగాలు విస్తృతంగా అభివృద్ధి చెందాయని తెలిపారు. వరంగల్ కోట, రామప్ప ఆలయం, వేయి స్తంభాల దేవాలయం వంటి అద్భుత నిర్మాణాలు ఆ కాలపు వైభవాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది యువతీ యువకులకు కాకతీయ చరిత్రపై అవగాహన కల్పించారు. అలాగే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బుద్ధి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు తోటా వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, సురేందర్, రజవలి, జక్కుల రవీందర్ యాదవ్, తాడిశెట్టి విద్యాసాగర్, తోట పవన్, కుమార్ యాదవ్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, సోమయ్య, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జి.ఓ నెం 84కు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడి

### -తెలంగాణ ఔట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్

హైదరాబాద్, మార్చి 25 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం.84, కొత్త ఔట్‌డోర్ ప్రకటన విధానానికి వ్యతిరేకంగా తెలంగాణ ఔట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్(టోమో) చేపట్టిన అసంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారు. రాష్ట్ర అసెంబ్లీ వద్ద నిరసన చేపట్టి 'అసెంబ్లీ మార్చ్' నిర్వహిస్తుండగా అరెస్టు చేశారు. ఈ నిరసనలో వందలాది ఔట్‌డోర్ మీడియా యజమానులు, కార్మికులు, పరిశ్రమకు చెందిన ఇతర భాగస్వాములు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఔట్‌డోర్ ప్రకటన రంగం మనుగడను ప్రమాదంలోకి నెట్టే 'పరిశ్రమ వ్యతిరేక' విధానంగా వారు అభివర్ణిస్తూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నిరసనకారులు నినాదాలు చేస్తూ జి.ఓ. నెం. 84 ను వెంటనే రద్దు చేయాలని, కొత్త విధానాన్ని పూర్తిగా పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టోమో ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళన మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి జి.ఓ. నెం. 84 అమలును నిలిపివేసి, పరిశ్రమ ప్రతినిధులతో చర్చలు ప్రారంభించి స్థిరమైన విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు.

## రోబోటిక్ శస్త్రచికిత్స విస్తరణకు క్వాలిటీ కేర్-ఇంట్యూటివ్ ఒప్పందం

హైదరాబాద్, మార్చి 25 (విజన్ ఆంధ్ర) : ఆధునిక వైద్య సేవలను దేశ వ్యాప్తంగా విస్తరించే దిశగా, ప్రముఖ ఆరోగ్య సేవా సంస్థ క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్, మినిమల్లీ ఇన్వాసివ్ కేర్‌లో ప్రపంచ స్థాయి టెక్నాలజీ సంస్థ ఇంట్యూటివ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంట్యూటివ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ రోహిత్ మహాజన్ తో కలసి అయన మాట్లాడుతూ ముఖ్యంగా టైర్ 2,




టైర్ 3 నగరాల్లోని రోగులకు ఈ అధునాతన చికిత్స అందుబాటులోకి తీసుకు రావడం ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా సర్జన్లు వైద్య బృందాలకు శిక్షణ ఇవ్వడంతో పాటు, నిరంతర సాంకేతిక మద్దతు అందించి వారి వైద్య సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా కేర్ హాస్పిటల్స్, కిమ్‌హెల్త్, ఎవర్‌కేర్ హాస్పిటల్స్ నెట్‌వర్క్‌లో రోబోటిక్ సహాయంతో చేసే శస్త్రచికిత్స సేవలను దశలవారీగా విస్తరించనున్నారని తెలిపారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.